manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GRAND OPENING
AT CHANDA NAGAR

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 280, పేజీలు : 10+4 వెల : 6.50

manepally®
Jewellers Pvt. Ltd.

CHANDA NAGAR
GLITTERS IN PURE GOLD & DIAMONDS
@ TAPADIA MARUTI INFINITY MALL

GRAND OPENING
OF OUR 5th SHOWROOM AT
CHANDA NAGAR

TODAY
At 11: 00 AM
By
Smt. & Sri. Manepally Rama Rao
& Ms. Mehreen Kaur (Actress)

DO JOIN US IN OUR CELEBRATIONS
RSVP - 87126 90020 / 87126 90021




GRAND INAUGURAL OFFERS

Value Addition Starts From *4% onwards (V.A OF STANDARD GOLD JEWELLERY)

Discount *25% On V.A of Gold Bridal Jewellery

Discount *25% ON DIAMONDS (Above 1 ct Diamond Jewellery)

Special Discount *10% On Solitaire Diamonds

*Conditions Apply

Free Silver Coin On Every Purchase

GENERAL BAZAR 040-2781 3209 | PUNJAGUTTA 040-2307 3209 | KUKATPALLY 040-4855 3209 | DILSUKHNAGAR 040-4858 3209 | CHANDA NAGAR 040-2931 3209

www.manepally.com • online@manepally.com
follow us on / manepallyjewellers



కొత్త సిజెఐ జస్టిస్ చంద్రచూడ్‌తో బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, మాజీ సిజెఐ లలిత్, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజూ

# సిజెఐగా చంద్రచూడ్

≫ సైన్సెస్‌లో పిహెచ్‌డి పూర్తిచేసారు. ముంబయి యూనివర్సిడీ, అమెరికాలోని ఓక్లహామా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్‌లాలో విజిటింగ్‌ప్రొఫెసర్‌గా కూడా కొన్నాళ్లుపనిచేసారు. అమెరికానుంచి వచ్చినతర్వాత మహారాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగాపేరునమోదుచేసుకుని బాంబే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లోప్రాక్టీస్ ప్రారంభించారు. 1998నుంచి అదనపు సొలిసిటర్‌జనరల్‌గాపని చేసారు. బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా 2000వ సంవత్సరం మార్చి 29న బాధ్యతలుచేపట్టిన చంద్రచూడ్ 2013 అక్టోబరు 31 అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. 2016 మే 13న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపొందారు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన 734 తీర్పుల్లో భాగస్వాములయ్యారు. అందులో 520 వరకూ ఆయన సొంతంగారాసారు. జస్టిస్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు ఇకమిటీ ఛైర్మన్‌గాఉన్న కాలంలోనే కోర్టు విచారణలను ప్రత్యక్షప్రసారంచేసే మౌలికవసతులు కల్పించారు. న్యాయవాదిగా ఉన్న కాలంనుంచే సామాజిక అంశాలపై సూక్ష్మదృష్టిసారించిన వ్యక్తిగా మంచిపేరు సంపాదించారు. హెచ్‌ఐవిసోకిన కారణంగా ఉద్యోగం కోల్పోయిన ఓ కార్మికుడి తరపున 1997లో వాదించి ఆతడికి న్యాయంజరిగేలా చూసారు.వెట్టిచాకిరీలో కూరుకుపోయినమహిళలు, మతభాషాపరమైన అల్పసంఖ్యా కులహక్కులకోసం న్యాయస్థానాల్లో బాధితులపక్షాలనిలిచి పోరాడారు.

**జస్టిస్ యుయు లలిత్ వారసుడిగా..**

జస్టిస్ యుయు లలిత్ వారసుడిగా తన భుజాలపై బృహత్తర బాధ్యతలు ఉన్నాయని, ఆయన ప్రారంభించిన మంచి పనిని కొనసాగించాలని ఆశిస్తున్నానని భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు బార్ జస్టిస్ యుయు లలిత్‌కు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, 49వ సిజెఐకి విశేషమైన నాయకత్వం ఉందన్నారు. అయితే జస్టిస్ చంద్రచూడ్ నవంబరు 10, 2024 వరకు రెండేళ్లపాటు ఈ పదవిలో ఉంటారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 65యేళ్లకే పదవీ విరమణ చేస్తారు. సిజెఐ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, పీయూష్ గోయల్, కిరణ్‌రిజిజు తదితరులు హాజరయ్యారు.

## నిందితుల కస్టడీపై ఎసిబి కోర్టులో ముగిసిన వాదనలు

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రం లో సంచలనం రేపిన టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎల కొనుగోలు వ్యహారంలో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను మరింతగా విచారించేందుకు వారంరోజులపాటు కస్టడీలోకి ఇవ్వాలని మొయినాబాద్ పోలీసులు బుధవారంనాడు ఎసిబి కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి.నాంపల్లిఎసిబి ప్రత్యేక కోర్టులో ఈ వాదనలు జరిగాయి. ఈ కేసులో పోలీసుల తరపున పిపి వాదనలు వినిపించగా నిందితుల తరపున వారి న్యాయవాది వాదనలు వినిపించారు. ఈకేసు తీవ్రత దృష్ట్యా ముగ్గురు నిందితులకు వెంటనే వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని పిపి కోరారు. అయితే ఈ వాదనలతో డిఫెన్స్ న్యాయవాది విబేధించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును వాయిదా వేసింది. గురువారం దీనిపై తీర్పు వెలువడే వీలుంది.

## తాళాలు పగలగొట్టి సోదాలు జరిపిన ఇడి

≫ విదేశీ పర్యటన ముగించుకొని కరీంనగర్‌కు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కరీంనగర్ పట్టణంలో మొత్తం 9 గ్రానైట్ కంపెనీల్లో ఈడి, ఐటి సోదాలు కొనసాగాయి. ఇందులో శ్వేత ఏజెన్సీస్, ఎఎస్ షిప్పింగ్, జెఎం, బ్యాక్‌సి అండ్ కంపెనీ, మైథాలీ ఆదిత్య ట్రాన్స్‌పోర్టు, కెవికె ఎనర్జీ, అరవింద గ్రానైట్స్, సైండియా ఏజెన్సీస్, పిఎస్‌ఆర్ ఏజెన్సీస్, శ్రీ వెంకటేశ్వర గ్రానైట్స్‌లో సోదాలు నిర్వహించారు. 2011నుండి 2013మధ్య కాలంలో గ్రానైట్ అక్రమాలపై ఫిర్యాదులు ఈడి కార్యాలయానికి అందాయి. అప్పట్లో సుమారు రూ. 750 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాలని అక్రమాలకు పాల్పడిన గ్రానైట్ క్వారీల నిర్వాహకులకు అధికారులు అదేశించారు. కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా గ్రానైట్‌ను ఎక్స్‌పోర్టు చేసినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అప్పట్లో సిబిఐ, ఈడి కేసులు నమోదు చేశారు. గతంలో గ్రానైట్ వ్యాపారులను ఈడి, సిబిఐ నోటీసులు జారీ చేసింది. గ్రానైట్ రవాణా అక్రమాలపై మళ్ళీ విచారణ ఐటి, ఈడి సంయుక్తంగా నిర్వహించడం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 469548
2nd Prize Rs.7000/- 09686
3rd Prize Rs.3500/-
06396 13360 29924 36537 39840
58363 77412 80011 83667 91087
4th Prize Rs.200/-
1010 1049 1503 3940 4548 4848 5697
6320 7102 8541
5th Prize Rs.100/-
0453 0957 4469 4603 5159 7342 7421
7804 8823 9919
6th Prize Rs.50/-
0131 1602 3183 4421 7176 8214 8912
0171 1644 3204 4563 7269 8230 8978
0233 1728 3233 4601 7445 8242 8992
0410 1804 3345 4747 7458 8258 9244
0452 1808 3715 5088 7568 8333 9458
0511 1981 3752 5171 7616 8408 9578
0540 2002 3836 5195 7637 8560 9709
0730 2232 3884 6260 7734 8579 9781
0854 2353 3960 6299 7742 8649 9782
0937 2355 3976 6729 7758 8658 9950
0960 2357 3990 6819 7865 8690
1112 2473 4089 6833 7915 8736
1143 2474 4208 6867 7958 8778
1302 2640 4324 7113 7976 8860
1521 2665 4390 7163 8047 8907

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 524126
2nd Prize Rs.7000/- 57186
3rd Prize Rs.3500/-
07878 29858 36926 42527 59270
62638 74681 80441 84512 90410
4th Prize Rs.200/-
4744 5593 5678 6795 6945 7144 7156
7166 7459 9525
5th Prize Rs.100/-
0135 0933 2575 6299 6721 6843 7388
7844 7909 8471
6th Prize Rs.50/-
0045 1427 2791 3900 5158 6139 7848
0046 1503 2838 3933 5183 6218 8256
0141 1548 2850 4091 5321 6543 8351
0144 1559 2996 4197 5389 6672 8464
0230 1760 3045 4367 5436 6865 8687
0338 1765 3101 4397 5538 6981 8773
0414 1848 3121 4416 5554 7011 9126
0445 1878 3156 4611 5624 7185 9163
0575 2054 3263 4674 5661 7192 9290
0601 2127 3414 4816 5746 7242 9875
0932 2230 3538 4899 5828 7363
1095 2321 3629 4929 5896 7544
1220 2492 3668 4933 5919 7566
1314 2554 3886 4963 6039 7591
1362 2578 3897 5063 6067 7766

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 714345
2nd Prize Rs.7000/- 74217
3rd Prize Rs.3500/-
27085 27574 31923 32312 47345
63181 69420 72384 81372 91068
4th Prize Rs.200/-
2074 3383 4092 5047 6494 6862 7789
8066 8074 8444
5th Prize Rs.100/-
0058 1658 2185 2782 2904 4768 4969
5607 5862 8559
6th Prize Rs.50/-
0607 1982 3060 4745 5785 7595 9186
0633 2007 3061 4756 5796 7988 9251
0641 2099 3123 4790 5852 8029 9527
0719 2351 3140 4819 5972 8191 9533
0784 2461 3387 4858 6007 8218 9537
0791 2581 3486 4956 6099 8433 9557
0847 2629 3490 4979 6194 8445 9562
1079 2693 3682 5164 6272 8491 9590
1107 2708 3903 5272 6630 8594 9644
1160 2807 3954 5312 6659 8850 9734
1259 2920 4022 5374 6939 8899
1318 2926 4574 5437 7006 8948
1721 2943 4577 5443 7047 8974
1853 2962 4678 5666 7236 9029
1861 2999 4690 5722 7496 9067

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 332864
2nd Prize Rs.7000/- 18977
3rd Prize Rs.3500/-
06407 08659 15165 32679 35491
42580 62253 74639 83778 98326
4th Prize Rs.200/-
1135 1645 3349 4303 5690 6106 6145
6730 6894 7463
5th Prize Rs.100/-
1419 3101 4198 4540 5332 5973 7255
7400 9025 9864
6th Prize Rs.50/-
0028 1363 2881 4149 5865 7515 9041
0032 1480 2963 4246 5911 7528 9069
0055 1597 3121 4294 5938 7638 9147
0164 1637 3293 4330 6229 7693 9345
0220 1675 3430 4339 6252 7826 9421
0390 1765 3440 4359 6462 8048 9616
0569 1850 3510 4556 6646 8049 9777
0663 1892 3589 4646 6664 8144 9891
0752 1927 3597 4759 6682 8278 9911
0831 1934 3611 5191 6814 8327 9974
0859 2358 3828 5488 6858 8508
0906 2532 3843 5580 7085 8670
0966 2697 3906 5585 7153 8888
0997 2789 3924 5815 7319 8912
1268 2829 4140 5831 7454 8948

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 689593
2nd Prize Rs.7000/- 87416
3rd Prize Rs.3500/-
00623 20905 59905 60457 67099
68083 68270 77293 85591 99011
4th Prize Rs.200/-
1784 4493 4591 4989 5188 6492 7213
7665 7851 8313
5th Prize Rs.100/-
2117 4864 5740 6714 6753 7176 7394
7661 8478 9063
6th Prize Rs.50/-
0073 1759 3567 4895 6321 7729 9079
0312 1960 3625 5039 6436 7926 9251
0429 2042 3650 5060 6488 7932 9374
0545 2062 3652 5096 6490 8247 9389
0567 2656 3784 5282 6767 8326 9452
0632 2706 3980 5379 7031 8427 9492
0649 2722 3991 5437 7089 8475 9768
0846 2774 4106 5445 7209 8547 9821
0946 3167 4255 5484 7241 8592 9951
1233 3224 4340 5488 7306 8698 9978
1316 3227 4382 5494 7412 8789
1347 3395 4521 5723 7468 8848
1383 3423 4725 5806 7624 8929
1474 3429 4777 6041 7696 8930
1757 3452 4875 6207 7712 8956

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 152639
2nd Prize Rs.7000/- 66223
3rd Prize Rs.3500/-
04909 16393 35130 39661 47882
49583 62192 65140 70216 98332
4th Prize Rs.200/-
1180 1396 1592 3560 4102 4524 4782
7196 7747 9234
5th Prize Rs.100/-
1178 1932 3124 3445 4953 5659 6016
6374 7140 8842
6th Prize Rs.50/-
0058 1184 2427 4112 6609 8071 9152
0224 1194 2616 4631 6857 8183 9161
0283 1225 2807 4693 6887 8249 9221
0309 1288 2808 4786 6997 8258 9298
0318 1442 3007 5120 7039 8267 9308
0352 1508 3087 5204 7048 8328 9376
0451 1593 3459 5394 7164 8438 9462
0517 1699 3487 5571 7177 8625 9731
0661 1793 3567 5998 7182 8631 9742
0762 1831 3617 6045 7192 8797 9749
0910 1863 3668 6055 7193 8819
1044 1980 3771 6132 7239 8861
1062 2090 3891 6227 7255 8887
1102 2204 4020 6249 7262 9002
1119 2279 4047 6557 7264 9042

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 163942
2nd Prize Rs.7000/- 53968
3rd Prize Rs.3500/-
00195 12737 14413 23481 26306
29700 35491 66902 73121 96124
4th Prize Rs.200/-
0405 3047 3969 4164 4565 5777 5926
5986 6351 7622
5th Prize Rs.100/-
0300 1778 3836 4051 4257 4367 6813
9235 9284 9725
6th Prize Rs.50/-
0140 1967 3290 3965 4950 6232 8244
0155 1997 3343 3991 5157 6380 8417
0210 2050 3375 4033 5160 6563 8507
0241 2065 3384 4035 5183 6639 8642
0440 2187 3412 4346 5325 6895 8686
0482 2234 3451 4394 5359 6987 8688
0626 2310 3493 4410 5466 7042 8736
0801 2495 3606 4582 5537 7208 8820
0864 2680 3647 4654 5572 7325 9919
1140 2847 3650 4736 5601 7328 9982
1259 2852 3719 4737 5748 7372
1525 2855 3786 4791 5911 7493
1602 2942 3789 4796 5919 7549
1769 3213 3817 4882 5974 7745
1908 3229 3902 4899 6136 8211

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 682682
2nd Prize Rs.7000/- 39180
3rd Prize Rs.3500/-
01602 15396 21834 23932 35672
38799 43391 54928 57362 83251
4th Prize Rs.200/-
0770 1034 3501 4626 6005 6402 7016
7819 7998 9286
5th Prize Rs.100/-
0520 1958 2666 5091 5143 7360 7728
8120 8450 9766
6th Prize Rs.50/-
0057 1740 2805 4101 6077 7100 8565
0060 1830 2962 4147 6095 7157 8575
0209 1863 3084 4149 6272 7334 8627
0252 1913 3144 4157 6290 7352 8748
0264 1951 3180 4199 6338 7483 8788
0624 2144 3281 4441 6435 7491 9545
0716 2288 3544 4551 6481 7560 9634
0774 2336 3603 4713 6579 7611 9676
0816 2360 3639 4838 6723 7740 9887
0899 2370 3640 4883 6777 7777 9920
1302 2496 3795 5466 6892 7925
1469 2508 3799 5722 6896 8039
1531 2661 3842 5771 6902 8106
1613 2695 3878 5903 6910 8193
1676 2732 3960 5993 7092 8282

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:09/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 748218
2nd Prize Rs.7000/- 36529
3rd Prize Rs.3500/-
03547 26241 26646 32518 46781
52264 55265 73201 88071 97887
4th Prize Rs.200/-
0185 0308 0984 2103 2483 3783 5170
6343 8723 9926
5th Prize Rs.100/-
4501 5374 5702 6259 7013 7964 8057
8097 8313 8868
6th Prize Rs.50/-
0022 1387 3530 5271 6217 7535 9237
0033 1720 3696 5292 6272 7554 9240
0175 2166 3831 5298 6279 7567 9323
0249 2239 3889 5389 6363 7629 9477
0273 2344 3923 5423 6386 7736 9497
0336 2428 4105 5498 6859 7753 9517
0452 2558 4120 5543 6968 7905 9527
0499 2604 4346 5575 7007 8035 9549
0549 2735 4352 5690 7052 8080 9897
0582 2847 4410 5788 7145 8256 9978
0907 2968 4566 5794 7216 8296
0960 3108 4639 5822 7363 8625
1283 3164 4680 5838 7473 8732
1329 3296 4900 6007 7527 8791
1360 3301 5208 6167 7529 9031

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 135172
2nd Prize Rs.7000/- 72435
3rd Prize Rs.3500/-
10347 12013 26841 56696 58735
59690 64153 76822 79467 95577
4th Prize Rs.200/-
0765 1695 2058 4333 4712 6767 7103
8392 8777 9655
5th Prize Rs.100/-
0319 0778 1185 4834 5381 7302 7364
7775 9006 9549
6th Prize Rs.50/-
0140 1404 3276 4560 5797 7308 9363
0217 1633 3342 4607 6033 7437 9383
0219 1966 3374 4645 6118 7583 9420
0442 1967 3611 4773 6255 7745 9473
0547 2000 3721 4894 6289 7976 9541
0667 2008 3791 4919 6337 8016 9582
0896 2209 3793 4978 6625 8261 9617
1152 2347 3874 5028 6729 8322 9835
1165 2384 3912 5181 6774 8366 9884
1179 2511 3962 5221 6836 8393 9902
1196 2763 3996 5239 6860 8398
1227 2773 4036 5320 6952 8448
1231 2872 4284 5575 6961 8600
1275 3062 4381 5660 7015 9263
1341 3234 4474 5686 7281 9323

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:09/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 449499
2nd Prize Rs.7000/- 16995
3rd Prize Rs.3500/-
16447 27636 38703 49927 51941
73125 73543 84332 84709 95827
4th Prize Rs.200/-
0478 1440 2533 3012 4143 5848 7098
8247 8626 9377
5th Prize Rs.100/-
0988 2697 2886 3289 4365 4453 6198
7353 7984 8435
6th Prize Rs.50/-
0166 1530 2721 4780 6372 7477 8992
0169 1565 2894 4915 6441 7693 9261
0216 1696 3101 4956 6462 7728 9319
0344 1834 3226 4973 6540 7822 9329
0655 1884 3610 5178 6633 7836 9332
0669 2003 3701 5211 6834 7959 9350
0714 2150 3720 5272 6861 7980 9390
0721 2240 3925 5356 6892 8108 9895
0966 2292 4105 5486 6974 8191 9991
0995 2351 4272 5553 7012 8224 9999
1115 2424 4376 5599 7228 8492
1227 2472 4512 5828 7272 8493
1300 2486 4539 5855 7289 8619
1336 2521 4554 6078 7416 8789
1446 2570 4741 6207 7423 8918

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 948152
2nd Prize Rs.7000/- 26896
3rd Prize Rs.3500/-
15584 26178 37327 48684 59459
61388 72560 83414 83992 94397
4th Prize Rs.200/-
0228 0728 2511 3757 3761 5471 5887
6473 9400 9592
5th Prize Rs.100/-
0582 3766 5803 6098 6127 6594 7514
7828 7902 8812
6th Prize Rs.50/-
0012 1788 3312 4848 5913 7169 9243
0176 1883 3333 4863 6159 7219 9248
0281 2285 3342 4913 6237 7309 9444
0415 2337 3362 4944 6257 7489 9596
0592 2473 3730 5171 6280 7490 9644
0732 2522 3805 5203 6382 7845 9649
1020 2634 3840 5241 6436 8278 9746
1044 2730 3962 5274 6499 8481 9844
1228 2840 4022 5336 6539 8605 9973
1289 2862 4451 5359 6540 8667 9995
1354 2949 4561 5435 6631 8935
1450 2980 4680 5536 6667 9108
1463 3032 4697 5635 6728 9116
1607 3040 4717 5664 7038 9141
1727 3249 4757 5721 7125 9148

## 12న రెండో శనివారం సెలవు రద్దు

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీ రెండో శనివారం సెలవును రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ సెలవు రద్దు కేవలం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు, మల్కాజిగిరి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలకు మాత్రమే వర్తిస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో యదావిధిగా రెండో శనివారం సెలవు ఉంటుందని తెలిపారు. ఽగా సాధారణంగా రెండో శనివారం ప్రభుత్వ కర్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ఉంటుంది. అయితే వినాయకచవితి సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చర్ల, మల్కాజ్‌గిరి జిల్లాల్లో నిర్వహించిన గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని సెప్టెంబర్ నెల 9వ తేదీన సాధారణ సెలవును ప్రకటించిన నేపథ్యంలో దానికి బదులుగా ఈ నెల 12వ తేదీ రెండో శనివారాన్ని పనిదినంగా పాటించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ట్యాప్ చేస్తున్నారేమో?

≫కలుగుతోందని ఆమె అన్నారు. ఫలితంగా తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతోందని చెప్పారు. తన ఫోన్‌ను ట్యాప్ చేయాలనుకుంటే... దొంగదారులు అవసరం లేదన్న తమిళిసై... తానే స్వయంగా తన ఫోన్‌ను అప్పగిస్తానని తెలిపారు. రాజ్‌భవన్‌పై రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాననడం ఆశ్చర్యకరం అని గవర్నర్ అన్నారు.

తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు ఎందుకని ఆమె ప్రశ్నించారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు చెల్లుబాటుపై తమకు అనేక సందేహాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులపై ఉన్న అనుమానాలను తీర్చాల్సి ఉందని, అందుకే బిల్లుల ఆమోదానికి కొంత సమయం పడోతుందన్నారు. ఈలోపే తనపై తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. కావాలనే బిల్లులను ఆపుతున్నారనేది అవాస్తవమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను సమగ్రంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. అది కూడా ప్రాధాన్యతాంశాల వారీగా పరిశీలన జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను పరిశీలించిన తర్వాతే తను వాటిపై సంతకం చేస్తానని, ఆ బిల్లులను ఎంతకాలమైనా తన వద్దే పెట్టుకునే అధికారం తనకు ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బిల్లులపై సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. చాలా అంశాల్లో తాను చేసిన సూచనల తర్వాతే ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు.ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి చెప్పానన్నారు. ఖాళీలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇచ్చానని,పోస్టులను భర్తీ చేయాలని పదే పదే డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. వీసీ పోస్టులు కూడా చాలా రోజులుగా ఖాళీగా ఉన్నాయి, నేను పదే పదే డిమాండ్ చేశాక వీసీలను నియమించారు. 8 ఏళ్లుగా వీసీలను నియామకం చేయకపోతే విద్యార్థుల జేఏసీ ఎందుకు ఆందోళన చేయలేదు. ఒక నెల నావద్ద ఆగిపోగానే ఎందుకు ఆందోళన చేస్తున్నారు. నియామకాల బిల్లుకే మొదటి ప్రాధాన్యం ఇచ్చాను బిల్లులను ఒకదాని వెంట ఒకటి పరిశీలిస్తున్నారు. బిల్లులను పంపించగానే ఆమోదించడం మాత్రే నా విధి కాదు' అని చెప్పారు.

**ప్రగతి భవన్‌లా కాదు... రాజ్‌భవన్ తలుపులు తెరిచే ఉంటాయి.**

విద్యార్థి సంఘాలతో రాజ్‌భవన్ ముందు ఆందోళనలకు రెచ్చగొడుతున్నారని తమిళిసై చెప్పారు.రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా రాజ్‌భవన్‌కు వెళ్లి నిరసన తెలపాలని చెబుతున్నారని తమిళిసై మండిపడ్డారు. రాజ్‌భవన్ ఎప్పుడూ అందరికీ అందుబాటులోనే ఉంటుందన్నారు. రాజ్‌భవన్‌కు వచ్చేవారిని ఎవరూ అడ్డుకోవడం లేదని, ప్రగతిభవన్‌లా కాదని, రాజ్‌భవన్ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెప్పారు. ఎవరైనా రాజ్‌భవన్‌కు రావొచ్చు.... విజ్ఞప్తులు ఇవ్వొచ్చన్నారు. తాను ఎలాంటి సమస్యలైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.' యూనివర్సిటీల ఉమ్మడి నియామక బోర్డుపై ప్రక్రియ కొనసాగుతోంది. నేను ఎలాంటి బిల్లులు ఆపలేదు. బిల్లులను తొక్కిపెట్టాననడం సబబు కాదు. కొత్త విధానంపై సందేహాలు ఉన్నాయి. కొత్త విధానం అవసరమా? కాదా? అని పరిశీలిస్తున్నాం. బోధనా పోస్టులను భర్తీ చేయాలని మొదటి నుంచి చెబుతూనే ఉన్నాను. కొత్త నియామక బోర్డు అవసరం ఏమొచ్చింది? వీసీ పోస్టులు కూడా చాలా రోజులుగా ఖాళీగా ఉన్నాయి. నేను పదేపే డిమాండ్ చేశాక వీసీలను నియమించారు' అని చెప్పారు, ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరానని చెప్పారు. ఖాళీగా ఉన్న పోస్టులపై ఇప్పటికే సమగ్ర నివేదిక ఇచ్చానని అన్నారు.

**వారిపై చర్యలు ఎందుకు తీసుకోరు?**

కొంత మంది ప్రోటోకాల్ గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారని, నా పర్యటనకు సంబంధించి పూర్తి వివరాలు ముందుగానే సంబంధిత అధికారులకు పంపిస్తానని చెప్పారు. తాను జిల్లాల పర్యటనలో ఉన్నప్పుడు అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించలేదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మాట్లాడదని ప్రశ్నించారు. తన పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను ముందుగానే సంబంధిత అధికారులకు పంపిస్తామని చెప్పారు. ప్రోటోకాల్ పాటించేవారైతే తనకు స్వాగతం పలికేందుకు రాని అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. ఖైదీల విడుదలలో హోం శాఖ విధానాలను పాటించలేదు. జీవిత ఖైదు పడిన వారిని విడుదల చేయరాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక విధానం అమలవుతోందనే అనుమానం ఉందన్నారు. రాజ్‌భవన్ ముందు ఆందోళన చేస్తామని ప్రకటించిన వారి వెనుక ఎవరున్నారు. ఎవరు వచ్చినా ఎంత మంది వచ్చినా చర్చకు సిద్ధంగా ఉన్నా' అని గవర్నర్ అన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో హర్యాన గవర్నర్ దత్తాత్రేయను శాలువతో సత్కరిస్తున్న గవర్నర్ తమిళిసై

# రాజాసింగ్‌కు బెయిలు

≫ రాజాసింగ్ సతీమణి ఉషాభాయి దాఖలు చేసిన పిటిషన్‌పై వారం రోజులుగా సాగుతున్న విచారణకు హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం ముగింపు పలుకుతూ రాజాసింగ్‌కు షరతులతో కూడిన బెయిలును మంజూరు చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు రాత్రి ఏడు గంటల ప్రాంతంలో రాజాసింగ్ చర్లపల్లి జైలు నుంచి విడుదలయ్యారు.

నగరంలోని గోషామహల్ నియోజకవర్గం బిజెపి ఎంఎల్‌ఎ రాజాసింగ్‌కు నెలన్నర తరువాత హైకోర్టులో ఊరట లభించింది. శిల్పారామంలో మునవర్ ఫారుఖీ అనే కామెడీ నటుడి కార్యక్రమాన్ని రద్దు చేయాలని కోరడం, ఆ తరువాత మహమ్మద్ ప్రవక్తను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం వంటి అంశాల నేపథ్యంలో వరుసగా వివాదాలకు తావిచ్చిన రాజాసింగ్‌ను పోలీసులు మొదట అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరచగా ఆయనకు వెంటనే బెయిలు లభించడంతో మజ్లిస్ సహా పలు పార్టీలు ఆందోళనకు దిగడం తెలిసిందే. దీంతో ఒక దశలో పాతబస్తీతో పాటు పలు ప్రాంతాలలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసు శాఖ రాజాసింగ్‌పై అప్పటికే వున్న కేసుల నేపథ్యంలో పోలీసు శాఖ గత ఆగస్టు 25వ తేదీన పిడి అమలు చేసి నేరుగా చర్లపల్లి జైలుకు తరలించింది. అప్పటి నుంచి రాజాసింగ్ అక్కడే వు న్నారు. ఉగ్రవాదుల ముప్పు నేపథ్యంలో రాజాసింగ్‌కు ప్రత్యేక గదిని కేటాయించారు. మరోవైపు రాజాసింగ్ పై పిడి నమోదు చేయడాన్ని ఆయన సతీమణి ఉషాభాయి హైకోర్టులో సవాల్ చేయగా దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం పోలీసు శాఖను కోరింది. అయితే ఈ విషయంలో పోలీసు శాఖ ఆలస్యంగా స్పందించి హైకోర్టుకు కౌంటర్ దాఖలు చేసి రాజాసింగ్‌పై పిడి నమోదు చేయడం సబబేనని వెల్లడించింది. అంతకు ముందు రాజాసింగ్‌పై పిడి నమోదు చట్టబద్ధంగానే జరిగిందని జిఎడి ఆధ్వర్యంలోని బోర్డు నిర్ధారించిన విషయాన్ని కూడా పోలీసు శాఖ హైకోర్టుకు తెలిపింది. అయితే వీటిని రాజాసింగ్ తరపున వాదించిన న్యాయవాది ఖండించా రు. రాజాసింగ్‌పై వాడిన పిటి చట్టం చెల్లుబాటు కాదని, సర్కారు కావాలనే దీనిని అమలు చేసిందని ఆయన వాదించారు. ఇదే సమయంలో సర్కారు తరపున అడ్వకేట్ జనరల్ కూడా తన వాదనలను వినిపిస్తూ రాజాసింగ్‌పై వందకు పైగా కేసులున్నాయని, ఇందులో మత ఉ ద్రిక్తతలను రేకెత్తించేందుకు సంబంధించినవే ఎక్కువగా వు న్నాయని తెలిపారు. ఇరువర్గాల వాదనలు వారం రోజుల పాటు సాగాయి. దీనిపై హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం మధ్యాహ్నాం తీర్పును వెలువరిస్తూ రాజాసింగ్‌కు షరతులతో కూడిన బెయిలును మంజూరు చేసింది. చర్లపల్లి జైల్లో వున్న రాజాసింగ్ బెయిలుపై విడుదలైన స మయంలో ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులను నిర్వహిం చరాదని, మీడియాతో మాట్లాడరాదని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది. మూడు నెలల పాటు సోషల్ మీడి యాలో ఎలాంటి పో స్టింగులు పెట్టరాదని, పోలీసుల విచారణకు సహకరించాలని డివిజన్ బెంచ్ పేర్కొంది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాల కాపీలు రాజాసింగ్ తరపు న్యాయవాది నేరుగా చర్లపల్లి జైలు అధికారులకు అందించగా, దీనికి సంబంధించిన పనులను పూర్తి చేసిన తరువాత రాత్రి ఏడు గంటల ప్రాంతంలో రాజాసింగ్‌ను చర్లపల్లి జైలు నుంచి వి డుదల చేశారు. ఈ సందర్భంగా చర్లపల్లి జైలు వద్ద రాజాసింగ్ అనుచరులు కొందరు వచ్చినా హైకోర్టు ఆదేశాల మేరకు ఎలాంటి హంగామా చేయలేదు. జైలు నుంచి వి డుదల అయిన తరువాత రాజాసింగ్ తన అనుచరులతో కలిసి నేరుగా మంగల్‌హాట్‌లోని తన ఇంటికి వెళ్లారు.

## వారం - వర్జ్యం

**10-11-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
విదియ సా.04-27; రోహిణి తె.3-55
వర్జ్యం రా.07-22 ల 09-04
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు పోటీ పరీక్షలకు విజయం. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**మిథునం:** రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కర్కాటకం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**సింహం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు శుభ యోగం. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**తుల:** ప్రయాణం లాభిస్తుంది. వివాదాలకు దూరంగా ఉండండి.నూతన వాహన యోగం.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.ఉద్యోగులకు పదోన్నతి.

**ధనుస్సు:** వ్యవసాయదారులకు బాగుంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**మకరం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. భూ వివాదాలు తీరుతాయి.

**కుంభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు. గృహ ప్రాప్తి.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గవర్నర్ సమయమిస్తే అన్నీ నివృత్తి చేస్తా

### సిఎం కెసిఆర్ ఆదేశాలతో సిద్ధమైన మంత్రి సబిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్9:** విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు విషయమై గవర్నర్ సందేహాల నివృత్తికి విద్యాశాఖ సిద్ధమైంది. వివరణ ఇచ్చేందుకు గవర్నర్ సమయం ఇవ్వాలని రాజ్‌భవన్‌ను విద్యాశాఖ కోరింది. గవర్నర్ సమయం ఇస్తే రాజ్‌భవన్‌కు వెళ్లి సందేహాలు నివృత్తి చేసేందుకు విద్యాశాఖ మంత్రి, అధికారులు సిద్ధమయ్యారు. విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు విషయమై కొన్ని సందేహాలను లేవనెత్తిన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్... ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాశారు.

విద్యాశాఖ మంత్రి,అధికారులను పంపి నివృత్తి చేయించాలని అందులో సూచించారు. సిఎంఓ కార్యాలయం నుంచి విద్యాశాఖకు సంబంధిత లేఖ చేరింది. సందేహాలు నివృత్తి చేసేందుకు సిద్ధమైన విద్యాశాఖ... సమయం ఇవ్వాలని రాజ్‌భవన్‌ను కోరింది. రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మీడియా సమావేశం నిర్వహించడంపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు.

బుధవారం ఉదయం 11 గంటల నుంచి గవర్నర్ తమిళిసై అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించామని అయితే, రాజ్‌భవన్ నుంచి తమకు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం రాలేదని మంత్రి సబిత పేర్కొన్నారు.

తమకు సమయం ఇస్తే గవర్నర్ అనుమానాలను నివృత్తి చేస్తామని చెప్పారు. గవర్నర్ తమకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వకుండానే మీడియా సమావేశం ఏర్పాటు చేశారని చెప్పారు. తనకు అవగాహన లేదని గవర్నర్ అన్నట్లు తెలిసిందని, గవర్నర్ అంత స్థాయి తనది కాదని మంత్రి అన్నారు. తనకు అవగాహన లేకపోతే గవర్నర్‌ను అడిగి తెలుసుకుంటానని చెప్పారు.

త్వరలో పూర్తి సమాచారంతో మీడియా ముందుకు వచ్చి అన్ని విషయాలపై మాట్లాడుతానని చెప్పారు. నిజాం కాలేజీ వసతి గృహం వివాదంపై వీసీ, ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్నామని, విద్యార్థులను పిలిచి మాట్లాడి,న్యాయం చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 280, పేజీలు : 10+4 వెల : 6.50


నేపాల్‌లో భారీ భూకంపం.. ఆరుగురు మృతి 5లో

న్యూజిలాండ్‌పై విజయం.. ఫైనల్స్‌కు పాక్ 7లో



## ఫాంహౌస్ కేసు విచారణకు సిట్

### సిపి ఆనంద్ నాయకత్వంలో ఏర్పాటు

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన మొయినాబాద్ ఫాంహౌస్ వ్యవహారం, టిఆర్ఎస్ ఎంఎల్ఎలకు ఎర కేసు విచారణకు సర్కారు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఈ బృందానికి సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ నాయకత్వం వహిస్తారు. ఇందులో నల్లగొండ జిల్లా ఎస్పి రెమా రాజేశ్వరి, సైబరాబాద్ క్రైం డిసిపి కల్మేశ్వర్ సింగన్వార్, శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, నారాయణపేట ఎస్‌పి వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్, మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ రెడ్డిలు సభ్యులుగా వుంటారు. ఈ మేరకు హోం శాఖ ఇంఛార్జి ముఖ్య కార్యదర్శి రవి గుప్తా బుధవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసును ప్రస్తుతం మొయినాబాద్ పోలీసులు విచారిస్తుండగా ఇక ముందు సిట్ విచారిస్తుంది. ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మ, సింహయాజులు ఊరఫ్ సింహయాజి, నందకుమార్‌లు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుండడం తెలిసిందే. ఈ కేసు విచారణపై మొదట స్టే విధించిన హైకోర్టు దీనిని మంగళవారం తొలగించి విచారణను కొనసాగించవచ్చని చెప్పడం విదితమే. కేసు విచారణకు పోలీసులు రెడీ అవుతున్న తరుణంలో సీనియర్ ఐపిఎస్ అధికారి ఆనంద్ నేతృత్వంలో సర్కారు సిట్‌ను ఏర్పాటు చేసింది.

# నా ఫోన్ కూడా ట్యాప్ చేస్తున్నారేమో?



### కెసిఆర్ సర్కార్‌పై గవర్నర్ తమిళిసై అనుమానం

- ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రాజ్‌భవన్‌ను లాగే యత్నం చేశారు..
- **వర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు ఎందుకు?**
- బిల్లులను తొక్కిపెట్టాననడం సబబు కాదు.. సమగ్రంగా పరిశీలిస్తా..
- గవర్నర్ సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్9:** గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఫోన్‌ను కూడా తెలంగాణ ప్రభుత్వం ట్యాప్ చేస్తోందేమోనన్న అనుమానం కలుగుతోందని పేర్కొన్నారు. మొయినాబాద్ ఫాంహౌస్ కేసులో కూడా రాజ్‌భవన్ లాగాలని చూశారని గవర్నర్ తమిళిసై ఆరోపించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు యత్నించారన్న కేసులో రాజ్‌భవన్‌ను ఇరికించేందుకు యత్నించారని తమిళిసై అన్నారు. బుధవారం రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిఆర్ఎస్ ప్రభుత్వంపై గవర్నర్ సంచలన ఆరోపణలు చేశారు. ఫాంహౌస్ ఆడియో టేప్ విషయంలో రాజ్‌భవన్ పేరును ప్రస్తావనకు తెచ్చారని, తన మాజీ ఏడీసీ తుషార్ పేరును ఉద్దేశపూర్వకంగా తీసుకొచ్చారని చెప్పారు. తుషార్ గతంలో తనకు ఏడీసీగా పనిచేశారని తెలిపారు.ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో రాజ్‌భవన్ పాత్ర ఉందని చెప్పే విధంగా అధికారిక ట్విట్టర్ ఖాతాల్లో పోస్టులు పెట్టారని ఆమె ఆరోపించారు. ఈ పరిస్థితులన్నీ చూస్తుంటే తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తున్నారేమోనన్న అనుమానం ≫2



## గవర్నర్ సమయమిస్తే అన్నీ నివృత్తి చేస్తా

### సిఎం కెసిఆర్ ఆదేశాలతో సిద్ధమైన మంత్రి సబిత 2లో



సుప్రీం కోర్టు సిజెగా జస్టిస్ చంద్రచూడ్ చేత బుధవారం న్యూఢిల్లీలో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## 50వ సిజెఐగా చంద్రచూడ్

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

### రెండేళ్లు పదవిలో కొనసాగనున్న కొత్త సిజె

**న్యూఢిల్లీ, నవంబరు 9:** భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ బుధవారం ప్రమాణస్వీకారంచేసారు. రాష్ట్రపతి భవన్‌లోజరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో పదవీప్రమాణంచేయించారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్, ప్రధానిమోడీతోపాటు కేంద్ర మంత్రులు పలువురు హాజరుకాగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుసైతం హాజరయ్యారు. దేశ సర్వోన్నత న్యాయపీఠానికి తండ్రీ కొడుకులు పనిచేయడం ఇదే మొదటిసారి. 44 ఏళ్లకిందట జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణుచంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తిగాపనిచేసారు. 22 ఫిబ్రవరి 1978 నుంచి 1985 జులై 11 వరకూ ఏడేళ్ల ఐదునెలలపాటు చీఫ్‌జస్టిస్‌గా కొనసాగారు. సుదీర్ఘకాలం సిజెఐగా కొనసాగిన వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఇపుడు ఆయన తనయుడు అత్యున్నతపీఠాన్ని అధిరోహిస్తున్నారు. జస్టిస్ చంద్రచూడ్ రెండేళ్లపాటు ఆపదవిలో కొనసాగుతారు. 1959 నవంబరు 11న ముంబయిలో జన్మించిన చంద్రచూడ్ ఢిల్లీసెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో ఎకనమిక్స్‌లో బిఎ, ఢిల్లీ వర్సిటీ క్యాంపస్ లాసెంటర్‌లో ఎల్లెల్బీ పూర్తిచేసారు. 1983లో అమెరికాలోని హార్వర్డ్ లా స్కూల్‌లో స్కాలర్‌షిప్‌మీద ఎల్ఎల్ఎం డిగ్రీలోచేరి ఆ బ్యాచ్‌లో టాపర్‌గా నిలిచి జోసెఫ్ హెచ్‌బిలే బహుమతి అందుకున్నారు. అదే యూనివర్సిటీనుంచి జ్యుడిషియల్ ≫2

### మంత్రి గంగుల ఇంటి తాళాలు పగులగొట్టి

# సోదాలు జరిపిన ఇడి



- గ్రానైట్ అక్రమాలపై ఐటి, ఇడి ఉమ్మడి దాడులు
- కరీంనగర్‌లోని మరో 9 ప్రాంతాల్లోనూ తనిఖీలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** గతంలో జరిగిన గ్రానైట్ క్వారీల అక్రమాలపై ఇన్‌కాంట్యాక్స్ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా దాడులు నిర్వహించడం కరీంనగర్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. బుధవారం ఉదయం నుండి కరీంనగర్‌లోని 9 ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటి, ఈడి అధికారులు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. కరీంనగర్ పట్టణంలోని రాష్ట్ర బీసిసంక్షేమ, పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్ నివాసంతో పాటు ఆయన సోదరుల ఇండ్లలోను ఐటి,ఈడి అధికారులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. కుటుంబసభ్యుతో మంత్రి గంగుల విదేశీ పర్యటనలో ఉన్నారు. మంత్రి ఇంటికి తాళం వేసి ఉండడంతో అధికారులు తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్ళి సోదాలు నిర్వహించారు. గతంలోను గ్రానైట్ క్వారీలలో, గ్రానైట్ రవాణాలో జరిగిన అక్ర మార్కులపై ఈడి కొరడా ఝుళిపించింది. అందులో భాగంగానే మంత్రి గంగుల కమలాకర్, సన్నిహితులు, కుటుంబసభ్యుల ఇండ్లలో సోదాలు చేపట్టారు. అదేవిధంగా జిల్లాలో గ్రానైట్ క్వారీల యాజమానుల ఇండ్లు, కార్యాలయాలపై ఏకకాలంలో ఐటి, ఈడి సోదాలు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. గతంలో కేవలం నోటీస్‌లతో సరిపెట్టిన ఈడి అధికారులు బుధవారం దాడులు నిర్వహించడం వ్యాపారవేత్తలను, ప్రజాప్రతినిధులను ఆందోళనకు గురి చేసింది. ఐటి, ఈడి సోదాల విషయం తెలుసుకున్న మంత్రి ≫2



## రాజాసింగ్‌కు బెయిలు

### రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, ర్యాలీలు నిర్వహించవద్దని హైకోర్టు ఆదేశం

### చర్లపల్లి జైలు నుండి విడుదల

**హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త:** పిడి చట్టం కింద అరెస్టయి నెలన్నర పాటు జైల్లో వున్న గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్‌కు ఎట్టకేలకు బెయిలు మంజూరు అయ్యింది. తన భర్తపై నమోదైన పిడి చట్టాన్ని ఎత్తివేయడంతో పాటు బెయిలు మంజూరు చేయాలని ≫2

## 11, 12న దక్షిణాదిలో ప్రధాని మోడీ పర్యటన



- బెంగళూరులో కనకదాస, వాల్మీకి విగ్రహావిష్కరణలు
- విశాఖలో పలు ప్రాజెక్టులు
- రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్9:** ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 11,12వ తేదీల్లో దక్షిణాది రాష్ట్రాల పర్యటన చేయనున్నారు. ఈమేరకు షెడ్యూల్ విడుదలైంది. కర్ణాటక,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల పర్యటన చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు పలు శంఖుస్థాపనలు చేయనున్నారు. ఆయన ఈనెల 11న(శుక్రవారం) బెంగుళూరులో ప్రాచీన కవులు కనకదాస, మహర్షి వాల్మీకి విగ్రహాలను ఆవిష్కరించనున్నారు.

తర్వాత వందే భారత్ ఎక్స్‌ప్రెస్, భారత్ గౌరవ్ కాశీ దర్శన్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. కంపెగౌడ ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టులో టర్మినల్ 2ను ఆయన ప్రారంభించనున్నారు. తర్వాత బెంగుళూరులోనే కంపెగౌడ 108 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. తర్వాత అక్కడే జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అదే రోజు మధ్యాహ్నం తర్వాత తమిళనాడుకు చేరుకుని డిండిగుల్‌లో గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ కన్వెన్షన్ సెర్మనీలో పాల్గొంటారు. రాత్రితమిళనాడులోనే బసచేస్తారు.శనివారంనేరుగా ఏపీలోని విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడ పలు బహుళార్థక ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అదే రోజు తెలంగాణకు చేరుకుంటారు. రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభిస్తారు. పలు ఇతర ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.




వార్త

కత్తిపోటు కన్నా మాటల పోటు బలంగా గుచ్చుకుంటుంది.

-రాబర్ట్ బర్టన్

# ఆర్థిక అసమానతలను తొలగించేదెలా?

**ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మరొక భయంకరమైనటువంటి సమస్య ఆర్థిక అసమానతల మూలంగా 80 శాతం సంపద కేవలం 20 శాతం మంది ప్రజలలోనే కేంద్రీకృతమైంది. కేవలం 20 శాతం సంపద 80 శాతం మంది చేతులలో ఉంది. ఇలాంటి అసమానతలను రూపుమాపకుండా పెద్దపెద్ద కంపెనీలకు కాంట్రాక్టులు ఇస్తున్న తీరు ప్రభుత్వాలు అసమానతలను పెంచి పోషించే విధంగా ఉన్నాయి తప్ప రూపుమాపడానికి ఎలాంటి కృషి అనేది జరగడం లేదు. పైన పేర్కొన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఎంత ఘనంగా వజ్రోత్సవాలు జరిపినా సామాన్య ప్రజానీకానికి ఒరిగేదేమీ లేదు. 2047 సంవత్సరంలో జరగబోయే శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాల సమయానికైనా సమస్యలన్నింటిని పరిష్క రించి భారతదేశం ఒక నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి.**

రాగిపని బ్రహ్మాచారి

క్రీస్తు శకం 1600 సంవత్సరాల ప్రారంభంలో భారత దేశాన్ని బ్రిటిష్‌వారు తమ వలస రాజ్యాంగ ఏర్పర్చుకొని వ్యాపారం ప్రారంభించారు. ఇలా వ్యాపారాన్ని ప్రారంభించిన ఆంగ్లేయులు క్రమక్రమంగా భారతదేశ రాజుల అనైక్యతను ఆసరాగా చేసుకొని పరిపాలన వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం జరిగింది. భారతదేశంలో ఆంగ్లేయులు 1757 సంవత్సరంలో జరిగిన ప్లాసీ యుద్ధం ద్వారా భారతదేశ పరిపాలన వ్యవహారాలు ఆంగ్లేయుల చేతిలోకి వెళ్లడం జరిగింది. పాలన అధికారాలను హస్తగతం చేసుకున్న బ్రిటిష్‌వారు భారతీయ ప్రజల మీద అనేక రకాలైన పన్నులు విధించి వివక్షపూరితమైన ధోరణి ప్రదర్శించడం వల్ల భారతీయ ప్రజలు అభద్రత భావానికి గురయ్యారు. ఇలాంటి తరుణంలో భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సత్యాగ్రహాల ద్వారా బ్రిటిష్ పాలకుల నుండి 1947 ఆగస్టు 15న దేశాన్ని విడిపించుకుని స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను భారతీయ ప్రజలు పొందారు. 1947 నుండి 2022 వరకు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలనుఎన్డీయే ప్రభుత్వం జరుపుకుంటున్నది. కానీ ఇలాంటి తరుణంలో నిజమైన స్వాతంత్ర్య ఫలాలు ఎవరికి అందాయి? అభివృద్ధి, నిరుద్యోగం పేదరికం ఆర్థిక అసమానతలు మొదలైనటువంటి అనేక అంశాలు భారత సమాజాన్ని పట్టిపీడిస్తున్న చీడపురుగుల వలె తయారయ్యాయి. వీటన్నింటికి కారణం ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తున్న తీరు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న భారతదేశానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నది. మొదటిది ప్రపంచ ప్రారంభ నాగరికతలో ఒకటైన సింధు నాగరికత ఆనాడు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నాగరికతలలో ఒకటి. ఇలాంటి గొప్ప నాగరికత మనదేశానికి చెందినది కావడం మనదేశ ప్రజల గర్వకారణం. ఈ నాగరికతను మెడిటరేనియన్ (ద్రవిడ) జాతికి చెందిన ప్రజలు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో సమానత్వంతో, శాస్త్ర సాంకేతిక రంగాలలో గొప్ప అభివృద్ధిని ప్రదర్శిస్తూ తమ నాగరికతను నిర్మించుకున్నారు. మన పూర్వీకుల నుండి అందిపుచ్చుకున్న వారసత్వం ఇప్పుడు భారతదేశంలో కనుమరగైందా లేక వారి వారసత్వాన్ని అంటరానితనంగా ఆమడదూరంలో ఉంచామా అనే ప్రశ్న ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత సమాజంలో సాంఘిక రుగ్మతలను రూపుమాపుకొని అభివృద్ధి వైపు ప్రయాణించడానికి నెహ్రూ ప్రభుత్వం 1929-30 మధ్య కాలంలో ప్రపంచాన్ని గడగడలాడించిన ఆర్థిక మాంద్యాన్ని ఎదురొడ్డి నిలిచి రష్యా ప్రభుత్వం అనుసరించిన పంచవర్ష ప్రణాళికలను అరువుకు తెచ్చుకోవడం మన దూరదృష్టికి ముందు




చూపుగా పేర్కొనవచ్చు. ఇలా 1950 మార్చ్ 12న ప్రణాళిక సంఘాన్ని ఏర్పర్చుకొని 1951నుండి 2017 వరకు 12 పంచవర్ష ప్రణాళికలను రూపొందించుకొని వాటిని అమలు పరుచుకోవడం జరిగింది. ఈ 12 పంచవర్ష ప్రణాళికలు అమలు విధానంలోనూ, రాజకీయ నాయకుల స్వార్థ బుద్ధితోను ప్రణాళికలు ఆశించినంత అభివృద్ధిని సాధించలేకపోయాయి. అయినా కూడా భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఉద్యోగాలను కల్పించలేక నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చింది. ప్రపంచంలో డెమోగ్రఫీ డివిడెండ్ ఎక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం ముందు వరుసలో ఉన్నది. ఇలా అత్యధికంగా డెమోగ్రఫీ డివిడెండ్ ఉన్నా కూడా సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించలేక నిరుద్యోగ సమస్యలు ప్రభుత్వాలనే అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయి. విపరీతంగా పెరుగుతున్న నిరుద్యోగ సమస్య వల్ల పేదరికం పెరగడానికి పరోక్షంగా దోహదపడుతుంది. భారత ప్రభుత్వాలు ఎన్నో నిరుద్యోగ నిర్మూలన పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ఉదాహరణకు ప్రధాన మంత్రి ముద్ర యోజన , రెండు ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, స్కిల్ ఇండియా మిషన్, గంగా కళ్యాణ్ యోజన మొదలైనటువంటి నిరుద్యోగ నిర్మూలన పథకాలు నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపలేకపోయాయి. అవి కేవలం పేపర్ ప్రకటనల్లాగే మిగిలిపోయాయి. ఇదే కాకుండా పేదరిక నిర్మూలన కోసం ఎఫ్‌డబ్ల్యుపి, ఎన్‌ఆర్‌ఇజిపి, భారత్ నిర్మాణ్, ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిపి మొదలైన పథకాలు ఆశించిన స్థాయిలో భారతదేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించలేకపోయాయి అనడానికి నిదర్శనం. 2004లో 2009 ఏర్పడిన రమేష్ టెండూల్కర్ కమిటీ (37.2), రంగరాజన్ కమిటీ (29.4) పేదలు ఉన్నారని అంచనా వేసింది. ఈ గణాంకాలే భారతదేశంలో ఉన్న పేదవారి శాతాన్ని తెలియచేస్తాయి. ఇవేగాక ఇప్పటికీ భారతదేశంలో అనేకమైనటువంటి సమస్యలు ఉన్నాయి. వాటిలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో బతుకుతున్న ఈ నాగరికత సమాజంలో ఆదివాసీలు అనాగరికులుగానే మిగిలిపోతున్నారు. ఇప్పటికీ అనేక వందల గ్రామాల ఆదివాసి గూడాలకు అవస్థాపన సౌకర్యాలు లేక అభివృద్ధికి ఆమడదూరంలో నివసిస్తున్నారు. ఈ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మరొక భయంకరమైనటువంటి సమస్య ఆర్థిక అసమానతల మూలంగా 80 శాతం సంపద కేవలం 20 శాతం మంది ప్రజలలోనే కేంద్రీకృతమైంది. కేవలం 20 శాతం సంపద 80 శాతం మంది చేతులలో ఉంది. ఇలాంటి అసమానతలను రూపుమాపకుండా పెద్దపెద్ద కంపెనీలకు కాంట్రాక్టులు ఇస్తున్న తీరు ప్రభుత్వాలు అసమానతలను పెంచి పోషించే విధంగా ఉన్నాయి తప్ప రూపుమాపడానికి ఎలాంటి కృషి అనేది జరగడం లేదు. పైన పేర్కొన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఎంత ఘనంగా వజ్రోత్సవాలు జరిపినా సామాన్య ప్రజానీకానికి ఒరిగేదేమీ లేదు. 2047 సంవత్సరంలో జరగబోయే శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాల సమయానికైనా సమస్యలన్నింటిని పరిష్కరించి భారతదేశం ఒక నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి. ●

# హిమాచలంలో ఎన్నికల వేడి

హిమాచల్‌ప్రదేశ్‌ను ఎన్నికల ప్రచార వేడి సెగలు చుట్టుముట్టాయి. శీతల వాతావరణానికి కేంద్రం అయిన ఆ రాష్ట్రంలో ఈసారి ప్రచారాల హోరు హోటెత్తుతున్నది. ఇప్పటివరకు ద్విముఖ పోటీగా ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి త్రిముఖ పోటీ జరుగుతున్నది. అక్కడ అనాదిగా కాంగ్రెస్, బిజెపిల మధ్యనే హోరాహోరీ పోటీ జరిగేది. ఒకసారి కాంగ్రెస్ గెలిస్తే మరొకసారి బిజెపి దక్కించుకుంటూ వస్తున్నది. కానీ మొట్టమొదటిసారిగా అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీపార్టీ రంగంలోకి దిగడంతో త్రిముఖపోటీ అనివార్యమైంది. ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మూడు రాజకీయ పార్టీలు పావులు కదుపుతుండడంతో హిమసీమ రాజకీయం రసవత్తరంగా మారిపోయింది. 1971 జనవరి 25న హిమాచల్‌ప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటి నుంచి అధికారాన్ని కాంగ్రెస్, బిజెపి పార్టీలే దక్కించుకున్నాయి. ఒకరి తర్వాత ఒకరు అన్నట్లుగా విజయపరంపర కొనసాగుతున్నది. ఆ ఆనవాయితీ ప్రకారం అయితే ఈసారి కాంగ్రెస్‌కు అధికార పీఠం కైవసం కావాల్సి ఉంది. కానీ దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీన్ని ఉపయోగించుకునే బిజెపి అధికారపీఠాన్ని ఈసారి నిలబెట్టుకునేందుకు గట్టిప్రయత్నమే చేస్తున్నది. జాతీయ స్థాయి నేతలు నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఆ పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా లాంటి పెద్దలు విస్తృతంగానే ప్రచారం చేస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వస్తే ఉమ్మడిపౌరస్మృతిని అమలు చేస్తామని, మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, 33శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తామని లాంటి హామీలతోపాటు ఆపిల్ రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు గట్టి కృషిచేస్తామని, పన్నెండు శాతం కంటే జిఎస్టీ మించకుండా చర్యలు చేపడతామని, మూడు ఉచిత సిలిండర్లు, దశలవారీగా ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు హామీలు గుప్పిస్తున్నారు. ఆరు నుండి పన్నెండో తరగతి చదివే బాలికలకు ఉచిత సైకిళ్లు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత మోపెడ్ వాహనాలను అందిస్తామని మేనిఫెస్టోలోనే బిజెపి ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఏమాత్రం తగ్గకుండా లక్షన్నర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, రూ.680 కోట్లు అంకురనిధి, ఒక్కొక్క నియోజకవర్గంలో ఉపాధికల్పన పథకాలకు పదికోట్ల రూపాయలు, ఆంగ్లంలో బోధించే పాఠశాలల ఏర్పాటు, ఆపిల్‌కు గిట్టుబాటు ధర కల్పించడం లాంటి వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆకర్షించేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం అరవైఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో గత ఎన్నికల్లో ఎన్డీయే 44 స్థానాలు దక్కించుకోగా, కాంగ్రెస్ 21కే పరిమితమైంది. అయితేఓట్లపరంగా చూస్తే బిజెపి కంటే కాంగ్రెస్ కేవలం ఏడుశాతంమాత్రమే తక్కువగా ఉంది. బిజెపికి గత ఎన్నికల్లో 49 శాతం ఓట్లు దక్కగా కాంగ్రెస్‌కు 42 శాతం వచ్చాయి. అరణ్యాలతో నిండిన హిమసీమ పర్వతప్రాంతాల్లో దాదాపు ఇరవై వేలకు పైగా గ్రామాలు విస్తరించి ఉన్నాయి. పరిస్థితిని అంచనా వేసుకొని అక్కడి సమస్యలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించుకొని వ్యూహాత్మకంగా ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి రంగంలోకి దిగింది. గ్రిప్ కోసం పంజాబ్‌లో మాదిరిగా అక్కడ కూడా కేజ్రీవాల్ భారీఎత్తునే ప్రచారానికి తెరలేపారు. పంజాబ్‌లో ఆయన వ్యూహాలు, ఎత్తులు, ఫలించి ఆప్ మొట్టమొదటిసారిగా ఘనవిజయం సాధించింది. ఇక్కడకూడా తాను ఢిల్లీలోచేపట్టిన కార్యక్రమాలుపంజాబ్ ప్రజలకు ఇచ్చిన తీర్పును ఉదహరిస్తూ ఆప్ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ మరొక కీలకమైన అంశంఉంది. చిన్నరాష్ట్రం కావడంతో హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఉద్యోగులే ఓటర్లుగా ఉండడంతో వారి అవసరాలను బట్టి పార్టీలు ఎన్నికల వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. ఇక ఇతర రాష్ట్రాల్లోలాగానే వర్గపోరు, అసంతృప్తుల సెగలు ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాయని విశ్లేషణలు జరుగుతున్నాయి. బిజెపిలో వర్గపోరు సగానికిపైగా స్థానాల్లోఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక కాంగ్రెస్‌పార్టీలో ముఖ్యమంత్రి స్థానానికి పోటీపడే అభ్యర్థులు ఎక్కువగా ఉండడంతో కొంత గందరగోళంగా ఉన్నట్టే చెప్పొచ్చు. అంతర్గత పోరులో కాంగ్రెస్‌కు నష్టం జరిగే అవకాశం ఉందని చెప్తున్నారు. ఏదిఏమైనా హిమాచల్‌ప్రదేశ్‌లో కులప్రాధాన్యత అంతగా ప్రభావంచూపదని అంచనా. ఇంకొకపక్క రాచరికం పోయినా ఆ రాష్ట్రంలో రాజకీయాల్లో రాజకుటుంబాల ప్రభావం చూపుతూనే ఉంది. రాంపుర్, బుష్‌హార్ రాజకుటుంబానికి చెందిన వీరభద్రసింగ్ ముఖ్యమంత్రిగా, ఎంపిగా దాదాపు ఐదు దశాబ్దాల బాటు హిమాచల్ ప్రదేశ్ రాజకీయాలను శాసించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు విక్రమాదిత్య సిమ్లా గ్రామీణ సీటు నుంచి పోటీపడుతున్నారు. చంబ రాజకుటుంబానికి చెందిన ఆశ కుమారి డల్హౌసీ సీటు నుంచి కాంగ్రెస్ టిక్కెట్‌పై ఆరోసారి పోటీలో ఉన్నారు. ఇప్పటికీ ఆమె ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇలా ఎందరినో రాజకుటుంబీకులకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వగా బిజెపి వ్యూహాత్మకంగా సామాన్యలను పోటీకి దించి, రాచరికంపోయినా రాజకుటుంబాల పెత్తనానికి చరమగీతంపాడి ప్రజాస్వామ్యంలో రాచరికానికి స్థానం లేదని ఓట్ల ద్వారా రుజువు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం విస్తృతంగానే చేస్తున్నారు. మొత్తం మీద హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి త్రిముఖపోటీతో ఉత్కంఠగా మారింది.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధుర భాష వల్లనే మర్యాద వస్తుంది.




కరుణశ్రీ

# తెలుగు భాషాభానుడు బ్రౌన్‌దొర

డా.దేవులపల్లి పద్మజ

తెలుగు సూరీడు, భాషోద్యమ వీరుడు, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు ప్రజల గుండెల్లో నిలచిపోయిన అతి కొద్ది మంది తెల్లదొరలలో తెలుగు జాతికి సేవచేసిన నలుగురు ఆంగ్లేయులుగా గుర్తింపబడ్డారు. వారుసర్ ఆర్థర్‌కాటన్, కాలన్ మెకంజీ, థామస్ మన్రో, ప్రిన్స్ చార్లెస్ బ్రౌన్. అందులో ఒకరు తొలి తెలుగు శబ్దకోశమును ప్రచురించిన బ్రౌన్‌దొరవారు. ఆంధ్ర భాషోద్ధారకుడు. వేమన పద్యాలను సేకరించడమనే మహాయజ్ఞం తలపెట్టి వ్యయ ప్రయాసలకోర్చి సేకరించి, ప్రచురించి, ఆంగ్లంలోకి అనువదించి ఖండాంతరాలకు మన మాతృభాషను పరిచయం చేసి వ్యాప్తి చేసిన మహనీయుడు బ్రౌన్. కలకత్తా నగరంలో 10 నవంబరు 1778న జన్మించారు. తండ్రి ఆల్డిన్ బ్రౌన్, తల్లి కౌలి ఇచ్చిన స్ఫూర్తితో సి.పి.బ్రౌన్ బహుభాషలు నేర్చారు. గ్రీక్, లాటిన్, పార్సీ, సంస్కృత భాషలలో పట్టును సాధించాడు. తండ్రి మరణించడంతో భారతదేశం వదలి బ్రౌన్ కుటుంబాన్ని ఇంగ్లండుకు మార్చారు. ఇంగ్లాండులోనే హిందూస్తానీ భాష నేర్చుకున్నారు. 1814లో హైయిలేబరీ కళాశాలలో రెండు సంవత్సరాలు చదువు కొనసాగించారు. 1816లో భారత ప్రభుత్వ రైటర్ పదవి ఇచ్చి, మద్రాసు సివిల్ సర్వీసుకు కేటాయించడం జరిగింది. 1817లో ఫోర్టుసెంటు జార్జి కళాశాలలో ప్రవేశించి తెలుగు, మరాఠీ చదవడం నేర్చుకుని, 1820లో ఉత్తీర్ణతతో కళాశాల నుండి వచ్చారు. స్నాతకోత్సవంలో థామస్ మన్రో ఉపన్యాసంతో బాగాప్రభావితం కావడం జరిగింది. ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మద్రాసులోని కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించారు. నన్నయ, తిక్కన, శ్రీనాథుడు, పోతన, పెద్దన, రామరాజభూషణుల కృతుల సేకరణ ముద్రణ వంటి మహత్తర కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేశారు. 1820వ సంవత్సరంలో కడపలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో డిప్యూటీ కలెక్టరుగా ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాలలో పనిచేసినప్పుడు తెలుగుభాషలో మాట్లాడడం రాక నేర్చుకునే ప్రయత్నంలో సులభమైన, శాస్త్రీయమైన పద్ధతి లేకపోవడం వలన పండితులు తమ తమ సొంతరీతిలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు భాష నేర్చుకోవడం ఇబ్బందిగాఉండేది.



నేడు సి.పి.బ్రౌన్ జయంతి

భాష నేర్చుకోవటంలోని ఇబ్బందులను సవరించడానికి బ్రౌనును తెలుగుభాష పరిశోధనకై పురికొల్పింది. ఫలితంగా మన భాషపై విశేషమైన పరిశోధనలు చేసి ప్రాచీన కావ్యాలను వెలికి తీసి ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా పరిష్కరించి ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, నిఘంటువు రూపొందించడానికి దారి తీసింది. 1824లో వేమనను కనుగొనటం, వేమన పద్యాల తాళపత్ర ప్రతుల సేకరణ, అధ్యయనం, అనువాదం, శుద్ధ ప్రతుల నిర్మాణంలో వచ్చే సమస్యల పరిష్కారం కోసం ఆలోచించడం తెలుగు ఛందస్సును స్వయంగా అధ్యయనం చేయడం ప్రారంభించారు. 19వ శతాబ్ది తొలిపాదం చివరలో అంటే 1825 నాటికి తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలు పెట్టేనాటికి నెలకొని ఉన్న స్థితిగతులను బ్రౌన్ ప్రమిదలో దీపం కొడిగట్టే విధంగా ఉందని తెలియచేశారు. అది వాస్తవం. తాను 30 సంవత్సరాలు కృషి చేసి పునఃప్రతిష్ఠ చేసానన్నాడు. ఇది అతిశయోక్తి కాదు. 1827 నాటికే బ్రౌన్ 'ఆంధ్రగీర్వాణ ఛందము' పుస్తకం రాసినప్పటికీ ఎక్కువ కీర్తితెచ్చినది 1829లో వెలికి తీసినవేమన శతకం. ఐదు సంవత్సరాల విశేషకృషిచేసి 693పద్యాలకు ఆంగ్లానువాదంతోపాటు విస్తారమైన పదకోశం కూడా సమకూర్చారు. 1827లో కడపలో కాలేజీతెలుగుశాఖను ప్రధానంగా సంప్రదించి గ్రంథాలయాన్ని నెలకొల్పాడు. మరొక దశాబ్దం తర్వాత1839లో 1164 పద్యాలవరకు విస్తరింపచేసి తిరిగి వేమనశతకం ముద్రించాడు. 1841లో నలచరిత్రను, ఆంధ్రమహాభారతము, శ్రీమద్భాగవతము ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రచించాడు. 1844లో వసుచరిత్ర, 1851లో మనుచరిత్ర ప్రచురించాడు. 1852లో పలనాటి వీరచరిత్ర ప్రచురించాడు. బ్రౌన్ ఉత్తమ మానవత్వం కలిగిన వ్యక్తి. కడపలోను, మచిలీపట్నంలోనూ పాఠశాలలుఏర్పాటు చేసి ఉచితంగా చదువు నేర్పించాడు. విద్యతోపాటు భోజనవసతి కల్పించాడు. 1853లో అతనికి మెదడువాపు వ్యాధి సోకటం విచారకరమైన విషయం. 1 మే, 1854న పదవీ విరమణ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. 1866లో బ్రౌన్ తనఆత్మకథను ప్రైవేట్ సర్క్యు లేషన్‌కొరకు ముద్రించి అందుబాటులోకితెచ్చాడు. 1884 డిసెంబరు12న బ్రౌన్ మనకి భాషా సంపదను కానుకగా ఇచ్చిభౌతికంగా దూరమైనా భాషాభిమానుల హృదయంలో శాశ్వత ఫలకమైనిలిచాడు. అనేక భాషలు నేర్చి పాండిత్యం సంపాదించుకున్నబ్రౌన్ అధికశాతం తెలుగుభాషకు తనజీవితకాలం అంకితంచేసి బ్రహ్మచారిగా మిగిలిపోయాడు.●

# ప్రపంచ శాంతి కోసం సైన్స్ వినియోగపడాలి



సుంకవల్లి సత్తిరాజు

ఒకవైపు రష్యా, ఉక్రెయిన్ల మధ్య కొనసాగుతున్న యుద్ధోన్మాదం, మరోవైపు అణ్వస్త్రాల పేరిట కొనసాగుతున్న భయోత్పాతం, ఇంకోవైపు ఉగ్రవాదుల తెంపరితనం, సామ్రాజ్యవాద శక్తుల రాజ్యవిస్తరణ కాంక్ష, ఇలాంటి విపరీత, వినాశకరమైన పోకడల మధ్య బిక్కుబిక్కుమని బతుకీడ్చడం ఆధునిక విజ్ఞానానికి అవమానం. ప్రపంచ శాంతి కోసమే సైన్స్ వినియోగపడాలి. ఈఉద్దేశ్యంతోనే ప్రపంచ సైన్స్ దినోత్సవం జరుగుతున్నది. సైన్స్ అంటే ఒక సత్యం. సైన్స్ అంటే ఒక ప్రత్యక్ష సాక్ష్యం. సైన్స్ అంటే ఒక అనుభవం, సైన్స్ అంటే వాస్తవాలను వెలికి తీసే ఒక పరిశోధన, మానవాళికి ఉపయోగపడే ఒక మహత్తరమైన పరిశీలనా దృక్పథం. ఎన్నో ఆవిష్కరణలు సైన్స్ ఫలితంగా మాత్రమే సుసాధ్యమైనాయి. ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి. శాస్త్రీయత లేని ఆలోచనలు సమాజానికి హానికరం. ప్రతీ విషయాన్ని తార్కికంగా ఆలోచించడం తమను తామే ప్రశ్నించుకుని తమ ఆలోచనలను పదునుపెట్టి, పరిశోధనలు సాగించి, పలు ఆవిష్కరణలకు తెరతీసి, ప్రజల జీవన విధానాన్ని సమూలంగా మార్చేసిన శాస్త్రవేత్తలను గుర్తుచేసుకోవడం మన కనీస బాధ్యత. సోక్రటీస్, అరిస్టాటిల్, ప్లేటో వంటి తత్వవేత్తలు తత్వశాస్త్రం నుండి విజ్ఞానాన్ని వెలికితీశారు. ఎంతోమంది తమ జీవిత సర్వస్వం ధారవోసి, శాస్త్రీయ ఫలాలతో ప్రజలకు ఎనలేని సేవ చేశారు. ఒకప్పుడు దైవధిక్కరణగా భావించిన సైన్స్ నేడు ప్రజలకు పూజ్యనీయంగా మారింది. ప్రజల్లో శాస్త్రీయదృక్పథం గతంలో కంటే వర్తమానంలో మెరుగైనది. విజ్ఞాన శాస్త్రం అందించిన ఫలాలను అనుభవిస్తున్న ప్రజలకు వాస్తవాలపై అవగాహన కలగాలి. మానవాళికి చేటు తెచ్చే మూఢనమ్మకాలను ప్రోత్సహించడం ముమ్మాటికీ తప్పే. అవి ప్రపంచానికి ముప్పే. మానవాళిని అపసవ్యమైన దిశలో పయనింపచేసే మూఢభావాలను త్యజించి సమాజాన్ని సక్రమంగా నడిపించే నైతిక విలువలతో కూడిన ఆధ్యాత్మిక భావాన్ని అలవరుచుకుంటూనే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. శాస్త్రీయ కోణంలో ఆలోచించి ప్రజలకు శాస్త్ర పరిశోధనల వలన చేకూరుతున్న ప్రయోజనాలను వివరించాలి. కోతి నుంచి పరివర్తన చెందిన మానువులు ఇతర ప్రాణుల కంటే భిన్నమైనవి. మానవునికి, ఇతరజీవరాశులకు ప్రధాన వ్యత్యాసం ఆలోచనా శక్తి, విచక్షణ, అపారమైన మేథస్సు. ఈ లక్షణాలు ఇతర జీవరాశుల్లో లేకపోవడం వలన అవి క్రూర మృగాలుగానో, మూగ జీవాలుగానో మిగిలిపోయాయి. అడవుల్లో దొరికే జంతువులను వేటాడి, పచ్చిమాంసంతినే ఆది మానవుడు నిప్పును కనిపెట్టి వంటచేయడమే మానవ విజ్ఞానానికి తొలి మెట్టుగా భావించవచ్చు. ప్రకృతి విపత్తులనుండి క్రూరమృగాల నుండి తనను తాను కాపాడుకోవడానికి అడవుల్లో దొరికే వస్తువులతో నివాసాలను ఏర్పరుచుకోవడం, నగ్నత్వం విడిచిపెట్టి నాగరికతవైపు పయనించడం విజ్ఞాన వికాసానికి మలిమెట్టుగా భావించవచ్చు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా మానవ మస్తిష్కం





లో ఆలోచనలు పెరగసాగాయి. తన మేథస్సులో పెరిగిన ఆలోచనాపరంపరలను ఆచరణలో పెట్టి అనేక పరిణామాల అనంతరం ఆధునిక మానవునిగా అవతరించాడు. కొత్త ప్రదేశాలకు సముద్ర మార్గాలను కనిపెట్టడం, రహదారులను నిర్మించడం, నగరాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండాశాస్త్ర సాంకేతిక రంగాలలో అనన్య సామాన్యమైన ప్రతిభను కనబరచి, భూమండలాన్నే కాకుండా నింగిలోసైతం ఆధిపత్యాన్ని ప్రదర్శించడం మానవుని మేథాసంపత్తికి నిలువెత్తు నిదర్శనం. అనేక రకాలైన అంటువ్యాధులతో పిట్టల్లా రాలిపోయే జనానికి వైద్యశాస్త్రంలో అనేక ఆవిష్కరణలు చేసి నివారణోపాయాలను కనిపెట్టి మానవ ఆయుష్షును పెంచడం జరిగింది. వైద్యశాస్త్రంలో చోటు చేసుకుంటున్న ఆవిష్కరణలు ఆశ్చర్యాన్ని కలిగించక మానవు. వైద్యశాస్త్రంలోనే కాకుండా ఖగోళ శాస్త్రంలోను, సాంకేతిక రంగంలోను నూతన విప్లవం మొదలైంది. పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడం, అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం వైజ్ఞానికరంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులే కారణం. న్యూటన్, ఐన్‌స్టీన్, థామస్ అల్వా ఎడిసన్, సి.వి.రామన్ లాంటి శాస్త్రవేత్తల కృషి ఫలాలనే నేడు మనం అనుభవిస్తున్నామన్న సంగతి మరువరాదు. నేటి ఆధునిక సమాజంలో కూడా ఇంకా మూఢవిశ్వాసాలు ప్రబలంగా ఉండడం, వాటిని వ్యాపింపచేయడం పరమ జుగుప్సాకరం. ప్రాచీన కాలం నాటి అంధవిశ్వాసాలు ఆధునిక యుగంలో కూడా కొనసాగడం, యుగాలు మారినా, తరాలు మారినా మారని తలరాతలకు మచ్చుతునకలు. అజ్ఞానాంధకారంలో అలమటించడం ఆధునిక ప్రపంచ నాగరికతకు గొడ్డలిపెట్టు. గతానికి, వర్తమానానికి అజ్ఞానంలో సారూప్యత గోచరించడం, అంధవిశ్వాసాల వెంట పరుగు పెట్టడం సిగ్గుచేటు. ఎన్నో పరిశోధనలు సైన్స్ పట్ల నమ్మకాన్ని కలిగించినా, వాస్తవ ప్రపంచాన్ని ఆవిష్కరించినా ఇంకా మూఢ విశ్వాసాల వెంటబడడం అవివేకం. నిజం తెలిసి కూడా అంధవిశ్వాసాల వైపు పయనించడం, అంధ విశ్వాసాల వలన జరుగుతున్న అవాంఛనీయ పరిణామాలను నడుస్తున్న చరిత్ర నిరూపిస్తున్నా మనలో ఇసుమంత చైతన్యం కలగకపోవడం, ఇంకా ఇలాంటి విశ్వాసాల వెంట పరుగెత్తడం హాస్యాస్పదం. మనలోని విజ్ఞానం మానసిక దౌర్బల్యానికి కాకుండా మానసిక పరివర్తనకు దోహదం చేయాలి. ఆనాడే సమాజంలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలకు చరమగీతం పాడవచ్చు. విజ్ఞానశాస్త్ర పురోగమనం మానవాళి శ్రేయస్సుకు కాకుండా విధ్వంసానికి వినియోగించడం క్షంతవ్యం కాదు. విజ్ఞాన శాస్త్రఫలాలు మానవాళి మనుగడకు ముప్పుగా మారకుండా చూడవలసిన తరుణం ఆసన్నమైంది. అన్ని దేశాలు అంతర్జాతీయ సంస్థలు విజ్ఞాన శాస్త్ర విప్లవం కారణంగా పుట్టుకొస్తున్న సమస్యలను రూపుమాపి, ప్రకృతి పరిరక్షణకు నడుంబిగించాలి. శాస్త్రీయత, ఆధ్యాత్మికత అనేవి మానవ ప్రపంచ మనుగడకు రెండుకళ్లుగా మారిన నేపథ్యంలో విమర్శనాత్మక దృక్పథంతో విశ్లేషించుకుని ముందుకుసాగాలి. ఏదివాస్తవమో, ఏది అవాస్తవమో తెలియని సందిగ్ధతంలో నలిగిపోవడం కంటే మానవ జీవితాన్ని సక్రమంగా నిలబెట్టగలిగి, జనజీవితాలను శాసించే మూఢనమ్మకాలకు తావులేని ఆధ్యాత్మికవాదాన్ని పాటించడంలో తప్పులేదు. మానసిక ప్రశాంతత, పాపభీతి, సద్వర్తనానికి, మానవీయ విలువలకు చోటుంటే ఆధ్యాత్మిక భావాన్ని అనుసరిస్తూనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవడం అత్యుత్తమం. మానవ నాగరికతా వికాసంలో సైన్స్‌పోషించినపాత్ర ప్రశంసనీయం. భారతదేశం ఆధ్యాత్మికంగాను, శాస్త్రీయంగాను అత్యంత బలమైన దేశం. ప్రాచీనకాలంలోనే ప్రపంచానికి సైన్స్‌ను పరిచయం చేసిన భారతదేశంలో అనేకమంది శాస్త్రవేత్తలు తమ పరిశోధనా ఫలితాల ద్వారా ప్రజలకు విశేష కృషి చేశారు. అలాంటి శాస్త్రవేత్తలను స్మరించుకుని ప్రపంచ శాంతి కోసం సైన్స్‌ను వినియోగించడమే ప్రపంచ సైన్స్ దినోత్సవ ఉద్దేశ్యం. ●

# ప్రజావాక్కు

## మీ బలం సరిపోదు!

**గూండా** రాజ్యం కూల్చేద్దాం అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు. అయితే కూల్చివేయడానికి జనసేన పార్టీ అంతపటిష్టంగా లేని విషయం పవన్‌కళ్యాణ్ గుర్తించాలి. అలాగే ఆయనమిత్రపక్షంగా ఉన్న బిజెపిబలంకూడా అంతంతమాత్రమే. ఇంకో విషయం అసలుమిత్రపక్షంగా బిజెపిని విశ్వసించవచ్చా? ఇప్పటికీ ఆ పార్టీ అధికారపక్షంతో లాలూచి రాజకీయం చేస్తున్న వైనం పవన్‌కళ్యాణ్ తెలుసుకోవాలి. రాజకీయాల్లో ఆవేశం కన్నా వ్యూహం ముఖ్యం. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రజాస్వామ్య లౌకిక పార్టీలన్నీ ఐక్యంగా పోరాడితేనే లక్ష్యం సాధించగలరు. ఈ దిశగా పవన్ కళ్యాణ్ తన పార్టీ వ్యూహాన్ని ఖరారు చేసుకోవాలి. వారు ఇప్పటికీ పార్ట్‌టైం రాజకీయ నాయకుడిగానే సమయాన్ని కేటాయిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనా వచ్చే అవకాశంఉంది. గెలుపు సాధించాలంటే రాజకీయ నిర్ణయాలు సరైన సమయంలో సరైన విధంగా ఉండాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చిత్రపరిశ్రమ దారి మళ్లుతోందా?

**ఇప్పుడు** సమాజంలో అభద్రత కల్పించేందుకు సినిమా రంగం కూడాసిద్ధమైంది. సమాజం బలహీనతలను కథావస్తువుగాతీసుకొని డబ్బులు పోగు చేసుకోవడానికి ఉపక్రమించింది. కేవలం ధనార్జనే ధ్యేయంగా చేసుకొని తనని పెంచిపోషిస్తున్న ఆదరిస్తున్న సమాజంపట్ల కనీసబాధ్యతను విస్మరించి చిత్ర నిర్మాణంలో కొత్తమార్గాలను అనుసరిస్తోంది. గతంలో పౌరాణికాలు, జానపదాలు, సాంఘికాలు అంటూ వర్గీకరించి చక్కని సందేశాలనుఅందించే ఆహ్లాదపరిచే కథావస్తువుల్ని ఎంచుకొని చిత్రాలు నిర్మిస్తూ వాటి ద్వారాలాభపడుతూ సమాజాన్ని మేల్కొలిపేందుకు ఇష్టపడేది. ఇప్పుడు చిత్ర పరిశ్రమ ఆ స్ఫృహను కోల్పోయి లాభాపేక్షే లక్ష్యంగా చేసుకొని చిత్రాల నిర్మాణం సాగిస్తోంది. సమాజంపై దానిప్రభావం చాలా అధికంగా ఉంటుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## బస్సులను ఆపాలి

**కొన్ని** ప్రాంతాలలో కొందరు డ్రైవర్లు సిటీ బస్సులను ఆపకుండా వెళ్లిపోతున్నారు. మరికొందరు బస్టాప్స్‌లలో కాకుండా కాస్త దూరంగా ఆపుతున్నారు. దీనివల్ల కొందరు వృద్ధులు, వికలాంగులు ఆడవాళ్లు చాలా అవస్థలు పడుతున్నారు. అంతేకాదు కొంతమంది ఆటోలను, ప్రైవేట్ వాహనాలను బస్టాపులలో నిలిపి ఉంచుతున్నారు. దీనివల్ల ఎందరో ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు వీటిపైన మరింత దృష్టి సారించాల్సి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి

**ప్రతిపక్ష** పార్టీలకు మద్దతిచ్చే వారిపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగడం చాలాబాధాకరం. మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామంలో జనసేన ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చారని, ఆ గ్రామంలోఇళ్లను రోడ్డువెడల్పు పేరుతో కూల్చివేయడంచాలా దారుణం. వారిని పరామర్శించడానికి వెళ్తున్న పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించడం మంచి పద్ధతికాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఏ పార్టీలకైనా మద్దతు తెలిపే హక్కు ఉంటుంది. అధికార పార్టీ వారు ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రతిపక్ష పార్టీలపై దాడులు, కక్షసాధింపు చర్యలు ఆపాలి. భవిష్యత్తులో అన్ని పార్టీలు ఇదే నిర్ణయాన్ని అవలంబిస్తే అప్పుడు మొత్తం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.

-భావన నరేష్‌చంద్ర, అంబేద్కర్ కోనసీమజిల్లా

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

**అగ్రవర్ణాల్లో** ఆర్థికంగా వెనుకబడిన పేదలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. వీరికి 10 శాతంకోటానుకల్పించడం రాజ్యాంగ మూల స్వరూపాన్ని ఉల్లంఘించినట్టు కాదని సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తెలిపింది. ఇందులో ఎలాంటి వివక్ష లేదనిచెప్పింది. చీఫ్‌జస్టిస్ యూయూ లలిత్ నేతృత్వంలోని ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించింది. ఈ రిజర్వేషన్లను నలుగురు జడ్జిలు సమర్థించగా జస్టిస్ రవీంద్రభట్ మాత్రం వ్యతిరేకించారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు చారిత్రాత్మకం. 2019ఎన్నికలకుముందు ఈరిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేదలకు కల్పించిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు సమర్థించడం అగ్రవర్ణ పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## వంతెనలకు అమాయకులు బలికారాదు

**సాంకేతిక,** నిర్మాణలోపాలు, నిర్వహణ సమస్యలే గుజరాత్‌లోని తీగలవంతెన ప్రమాదానికి కారణం. బ్రిడ్జికి కేవలం నూట పాతికమందికే సామర్థ్యంఉండగా నియంత్రిత సిబ్బందిలేని కారణంగా ఐదువందల మంది పైబడి ప్రయాణించడం, వంతెన మధ్య భాగంలో సెల్ఫీలు తీసుకోవడం, అటుఇటుఊపడం వంటిసవాలక్ష కారణాలతో నూటయాభై మంది అసువులు బాయడం అందరిని కలచివేసింది. భవిష్యత్తులో ఇటువంటి విపత్తులురాకుండా చర్యలు చేపట్టాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార డెమొక్రాట్లకు షాక్!

## వెల్లడిస్తున్న సర్వేలు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార డెమొక్రాట్లకు షాక్ తగిలే అవకాశం ఉంది. ప్రతినిధుల సభపై రిపబ్లికన్లకు నియంత్రణ లభించే అవకాశం ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికలు జరిగిన చాలా చోట్ల రిపబ్లికన్ల జోరు కనిపిస్తోంది. డెమొక్రాట్ల ఆధీనంలో ఉన్న చాలా సీట్లు రిపబ్లికన్లకు దక్కే అవకాశం ఉంది. ఇదే జరిగితే ప్రతినిధుల సభ ఆధిపత్యం రిపబ్లికన్లకు దక్కి బైడెన్ కార్యవర్గ అజెండా అమల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. కాకపోతే ద్రవ్యోల్బణం కారణంగా ఎన్నికలకు ముందు డెమొక్రాట్లు భావించినంత ఘోరమైన ఫలితాలు మాత్రం రావని సర్వేలు చెప్పడం అధికారిక పార్టీకి కాస్త ఊరటనిస్తోంది. ఇక పెన్సిల్వేనియా, జార్జియా, నెవాడ, అరిజోనాల్లో సెనెట్ ఎన్నికల ఫలితాలు మాత్రం ఉత్కంఠను రేకెత్తించే అవకాశాలున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల తరపున అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న ఫ్లోరిడా గవర్నర్ రోన్ డిసాంటిస్ ఈసారి విజయం దక్కించుకుంటారని ఓ వార్తాసంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈసారి అమెరికా మధ్యంతర ఎన్నికల్లో దాదాపు 46 మిలియన్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభలో మొత్తం 435 స్థానాలకు, సెనేట్‌లో మూడోవంతు అంటే 35 స్థానాలకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ల ఎన్నికకు ఓటింగ్ జరిగింది. సాధారణంగా అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికారిక పార్టీ ఎప్పుడూ అధిక సీట్లు సాధించదు. కానీ అమెరికాలో అబార్షన్లపై సుప్రీంకోర్టు తీర్పు కారణంగా ఈ సారి గండం గట్టెక్కుతామని డెమొక్రాట్లు ఆశించారు. కానీ అధిక ద్రవ్యోల్బణం వారి ఆశలను దెబ్బతీసింది.

# అభివృద్ధికి శత్రువుగా మారిన కాంగ్రెస్

## హిమాచల్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**సిమ్లా, నవంబరు 9:** దేశంలో అభివృద్ధికి ప్రధాన శత్రువుగా కాంగ్రెస్ పార్టీ మారిందని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని పలుచోట్ల ర్యాలీలు నిర్వహించిన ప్రధాని మట్లాడుతూ బిజెపి అభి వృద్ధి సూత్రంతోనే ముందుకువెళుతుందని, తన పార్టీని మరోసారి ఎన్నికచేసుకున్న పక్షంలో హిమాచల్‌ప్రజలకు రెండు ప్రయోజనాలు కలుగు తాయని పేర్కొన్నారు. చివరి నాలుగు ఎన్నికల సభల్లో మాట్లాడిన మోడీ చివరిగా హమీర్‌పూర్ జిల్లాలోని సుజన్‌పూర్‌లో మాట్లాడారు. హిమాచల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్రోహంచేసిందన్నారు. 2017వరకూ ఇక్కడ ప్రభుత్వం నడిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రజలకు ద్రోహంచేసిందని ధ్వజ మెత్తారు. 2014లో ప్రధానిగా బాద్యతలు స్వీకరించినప్పటి నుంచి రాష్ట్రాలప్రగతికి దోహ దంచేసే ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీకి అధికారం ఇస్తే కేంద్రంలో తమ ప్రభుత్వాని రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టకుండా అడ్డుతగులుతుందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రజలు తనకు సహకరిస్తే మరింతగా ప్రజలకోసం పాటుపడతామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ వచ్చిన ప్రత్యామ్నాయ ప్రభుత్వాల సాంప్ర దాయానికి రాష్ట్రప్రజలు బ్రేక్ వేయాలని ఆయన కోరారు. సహజంగానే కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి శత్రువని ఆయన చెప్పారు. బిజెపి ఒక్కటే హిమాచల్‌ను అభివృద్ధిలో మరింత ఉన్నతస్థాయికి తీసుకెళుతుందని అందువల్లనే బిజెపి మరోసారి రాష్ట్రంలో పాలన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హిమాచల్‌లో బిజెపి వస్తే కేంద్రంనుంచి కూడా మేలుజరుగుతుందని, అందువల్ల డబుల్ ప్రయోజనాలుంటాయని సుజన్‌పూర్ ర్యాలీలో పేర్కొన్నారు. 2017లో జైరామ్‌ఠాకూర్ ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత తమ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పథకాలు చేపట్టామన్నారు. ప్రతిపక్షం ప్రస్తుతం అస్థిరత్వం, అవినీతి, కుంభకోణాల్లో చిక్కుకుందని అన్నారు. కాంగ్రాలోని చంబిలోయలో జరిగిన మొదటి సమావేశం నుంచి మోడీ కాంగ్రెస్‌పై విరుచుకు పడ్డారు. కాంగ్రా జిల్లాలోనే రాష్ట్ర అసెంబ్లీకి సంబంధించి ఎక్కువస్థానాలున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌కు సుస్థిర, శక్తివంతమైన ప్రభుత్వం కావాలని అందులోను డబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర నాయకులు ఎప్పుడూ రాష్ట్రానికి వచ్చిన సందర్భాలు లేనేలేవని ప్రజాసమస్యలపై దృష్టిపెట్టిన పాపానపోలేదని దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని, లోక్‌సభలో కూడా ఎప్పుడూ రాష్ట్ర సమస్యలు ప్రస్తావించ లేదన్నారు. ప్రతిపక్షంలోనే తన బాధ్యతను విస్మరించిన కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఇంకేం చేస్తుందని ఆయనప్రశ్నించారు. అందువల్లనే హిమాచల్‌ప్రజలు కాంగ్రెస్‌ను ప్యాక్‌చేసి పంపించేందుకు సిద్ధం అయ్యారని పేర్కొన్నారు. మెరుపుదాడులను విమర్శించిందని, ఆర్మీచీఫ్‌ను విమర్శించిందని, వన్‌ర్యాంక్ వన్‌పెన్షన్‌కు తన అభిప్రాయమే వెల్లడించలేదని వీటన్నింటినీ దశాబ్దాలుగా కాంగ్రెస్ పెండింగ్‌లో ఉంచిందన్నారు. ఇటీవలి ఉప ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ ఒక్కస్థానం కూడా సాధించలేక పోయిందన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి గ్యారంటీ ఇస్తుందని, అస్థిరత్వం, అభివృద్ధికి అడ్డంకులు కల్పిస్తుందన్నారు. కుటుంబపాలనలో ఇవన్నీ వేళ్లూనుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు. అవినీతితో ఊగుతూ హిమాచల్ అభివృద్ధిని విస్మరించారని నిర్లక్ష్యంచేసారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు 2014నుంచి 2017 వరకూ కేవలం పదిఇళ్లు మాత్రమే కట్టారని, అదే 2017 తర్వాత పదివేల ఇళ్లను బిజెపి నిర్మించి పేదలకు అందించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో హిమాచల్‌కు రాష్ట్రవాటా నిధులు 40శాతంగా ఉండేవని, బిజెఇప అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 10శాతానికి తగ్గించామని అన్నారు. హిమాచల్‌వంటిచిన్న రాష్ట్రాలకు ఇలాంట ఇభారీ సాయం అవసరమన్నారు.

# మూడునెలల తర్వాత సంజయ్‌రౌత్‌కు బెయిల్

**ముంబయి, నవంబరు 9:** మనీలాండరింగ్‌కేసులో మూడునెలల కిందట అరెస్టు అయిన శివసేన నేత ఎంపి సంజయ్‌రౌత్‌కు న్యాయస్థానం బెయిల్ మంజూరుచేసింది. రౌత్ పిటిషన్లను పలుసార్లు కొట్టివేసిన కోర్టు ఆయనకు తాజాగా ప్రత్యేకకోర్టు బెయిల్‌మంజూరుచేసింది. మహారాష్ట్రలో ఎన్‌డిఎనుంచి శివసేనబయటకు వచ్చి కాంగ్రెస్, ఎన్‌సిపిలతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయడంలో రౌత్ కీలకభూమిక పోషించారు. ఉద్ధవ్‌కు కుడిభుజంగా వ్యవహరిస్తున్నారు. రౌత్ బెయిల్ పిటిషన్‌పై గతనెల 21న విచారణముగించిన ప్రత్యేక న్యాయస్థానం తీర్పును రిజర్వులో ఉంచుంది. తాజాగా బుధవారం ఉత్తర్వులు జారీచేసిన ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరుచేస్తున్నట్లుప్రకటించింది. పత్రాచాల్ కుంభకోణంలో సంజయ్‌రౌత్‌కు ప్రమేయం ఉందని ఆరోపిస్తూ ఆగస్టు ఒకటవ తేదీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయన్ను కస్టడీలోకి తీసుకుంది.



అంతకుముందు రౌత్‌కు ఈకేసులో ఇడిరెండుసార్లు సమన్లుజారీచేయగా ఆయన మాత్రం విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కక్షసాధింపుల్లోభాగంగానే తనపై తప్పుడు కేసు బనాయించారని రౌత్ ఆరోపించారు. శివసేనపై పట్టుకోసం ఉద్ధవ్‌ఠాక్రే ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గాలమధ్య తీవ్రపోరు కొనసాగుతున్న తరుణంలో రౌత్‌ను ఇడి అరెస్టుచేసింది. ఠాక్రేశిబిరానికి వాణిగా నిలిచిన సంజయ్‌రౌత్ ఎంవిఎ సంకీర్ణ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత షిండేవర్గం బిజెపితో జతకట్టడాన్ని వ్యతిరేకించారు. సంజయ్‌రౌత్ అరెస్టుపై సిఎం ఏక్‌నాథ్‌షిండే మాట్లాడుతూ ఒకవేళ ఆయన నిర్దోషి అయితే ఇడికి ఎందుకు భయపడుతున్నట్లు అని ప్రశ్నించారు. అర్ధరాత్రివేళ సంజయ్‌రౌత్‌ఖు ఆయన నివాసంలో అరెస్టుచేయడంతో మద్దతుదారులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. సంజయ్‌రౌత్‌నుచూసి గర్వపడుతున్నామని, ఇది మనందరినీ నాశనంచేసే కుట్ర అని మనకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తొక్కేయాలి ఇలాంటి ఆలోచనలతోనే ప్రతీకార రాజకీయాలుసాగుతున్నాయని బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపులకోసం కేంద్రంలోని బిజెపి సర్కారు దర్యాప్తుసంస్థలను దుర్వినియోగంచేస్తోందని కాంగ్రెస్‌సహా ఇతర విపక్షాలన్నీ మండిపడుతున్నాయి.

# మేరీలాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఆంధ్ర మహిళ

**మేరీల్యాండ్(యుఎస్‌ఎ), నవంబరు 9:** అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రం లెఫ్టినెంట్ గవర్నర్‌గా తొలిసారి భారత సంతతికి చెందిన మహిళ ఎన్నికై చరిత్ర సృష్టించారు. కాట్రగడ్డ అరుణ మిల్లర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఘనవిజయం సాధించారు. అరుణ స్వస్థలం కృష్ణాజిల్లాలోని వెంట్రప్రగడ. అరుణ కృష్ణాజిల్లాలోనేజన్మించారు. 1972లో వారికుటుంబం అమెరికాకు వెళ్లి స్థిర పడింది. అరుణ తండ్రి కాట్రగడ్డ వెంకట రామా రావు ఐబిఎంలో పని చేసారు. అరుణ మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసారు. 1990లో తన స్నేహి తుడు మిల్లర్‌ను వివాహం చేసుకున్నారు.



రిపబ్లికన్లకు గట్టిపోటీ ఉన్న మేరీల్యాండ్‌లో డెమొక్రాట్లు పాగావేసారు. వెస్‌మూర్, అరుణ మిల్లర్ డెమొక్రాట్ అభ్యర్థులుగా బరిలోకి దిగారు. మేరీల్యాండ్‌నుంచి అత్యున్నతపదవికి ఎన్నికైన మొదటి నల్లజాతీయుడు వెస్‌మూర్. రిపబ్లికన్ అభ్యర్థి డాన్‌కాక్స్‌పై 2:1 తేడాతో గెలిచారు. వీరిద్దరి ఎన్నికల్లో అమెరికా అద్యక్షుడు జోబైడెన్, కమలా హ్యారిస్‌లు కూడా ప్రచారంచేసారు. మేరీల్యాండ్‌లోని భారతీయ అమెరికన్‌లు పార్టీలకు అతీతంగా అరుణకు మద్దతుగా నిలిచారు. జస్దీప్‌సింగ్ జస్సీ వంటిప్రముఖులు సహా రిపబ్లికన్ మద్దతుదారులు కొందరు ఆమెకు మద్దతుగా వచ్చినిధులుకూడా సేకరించారు. ప్రస్తుతం అమెరికాలో మధ్యంతర ఎన్నికల కోలాహలం నడుతోసంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి అమెరికన్ కాంగ్రెస్‌కు ఎన్నికలు నిర్వహిస్తారు. అమెరికా అద్యక్షుడి నాలుగేళ్లపదవీకాలం మధ్యలో అంటే ఎన్నికైన తేదీనుంచి రెండేళ్లలో ఈ ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ అద్య క్షుడిగా ఎన్నిక రెండేళ్ల కావడంతో ఈ ఎన్నికలు అనివార్యం అయ్యాయి.

# నేపాల్‌ని వణికించిన భూకంపం - ఆరుగురు మృతి

**కట్మాండు, నవంబరు 9:** నేపాల్‌లో భారీ భూకంపం సంభవించింది. పశ్చిమ నేపాల్‌లో బుధవారం తెల్లవారుజామున 6.6 తీవ్రతతో సంభవించిన భూకంపం ఆ దేశాన్ని కుదిపేసింది. ఈ భూకంపం వల్ల ఇళ్లు కూలిపోవడంతో దాదాపు ఆరుగురు మృతిచెందినట్లుగా తెలిసింది. ప్రమాదంలో మరో ఐదుగురు గాయపడ్డారు. భూకంప తీవ్రత కారణంగా సుమారు 8 ఇళ్లు కూలిపోయాయి. భూకంప కేంద్రం దోటి జిల్లాలోని ఖప్తాడ్ నేషనల్ పార్క్‌లో కేంద్రీకృతమై ఉంది. అంతకుముందు పశ్చిమ నేపాల్ మంగళవారం రాత్రి 9.07 గంటలకు 5.7 తీవ్రతతో ప్రకంపనలు, రాత్రి 9.56 గంటలకు మరో 4.1 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి. వరుస భూకంపనల నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. చాలా మంది ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వచ్చి, రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఆరు బయటే గడిపారు. భూకంపం ధాటికి ఆరుగురు మృతి చెందినట్లు నేపాల్ హోం మంత్రిత్వ శాఖ అధికారి ప్రతినిధి ఫణీంద్ర పోఖరెల్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురిని దోటిలోని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పోఖరెల్ వివరించారు. భూకంపం ధాటికి ఒక పోలీసు పోస్టు, ఎనిమిది ఇళ్లు కూలిపోయాయి. భూకంపం సమయంలో దెబ్బతిన్న ఇళ్ల శిధిలాల కింద చిక్కుకుని బాధితులందరూ మరణించారని దోటిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో తాత్కాలిక చీఫ్, డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ భోలా భట్టా తెలిపారు.



ఇక భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు నేపాల్ ఆర్మీ, నేపాల్ పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారు. నేపాలీ ఆర్మీ అధికార ప్రతినిధి నారాయణ్ సిల్వాల్ మాట్లాడుతూ, గ్రౌండ్ రెస్క్యూ టీం సంఘటనా స్థలానికి చేరుకుందని, సమీపంలోని సుర్ఖేత్, నేపాల్ గంజ్ పట్టణాల్లో రెండు హెలికాప్టర్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నేపాల్‌లోని భూకంప కేంద్రం భూకంప తీవ్రత 6.6గా నమోదైంది. యూరో పియన్- మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ భూకంపం తీవ్రత 5.6గా ఉందని అంచనా వేసింది. రాజధాని ఢిల్లీలో భూమి కంపించింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక పలు చోట్ల 20 సెకన్లపాటు ప్రకంపనలు వచ్చాయి. ఆ ప్రభావంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టరు స్కేలుపై 1.6 తీవ్రత నమోదైంది.

# 63.85 కోట్లకు చేరిన ప్రపంచ వైరస్ బాధితులు

## 66.08 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 63.85 కోట్ల మందికిపైగా కరోనా సోకి వారిలో 66.08 లక్షలమంది చనిపోయారు. మరో 35,699 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.47 లక్షలమంది చనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 22.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.37 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.82 కోట్లమందికికరోనాసోకి 15.56 లక్షలమందిచనిపోయారు. మరో 7806మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.91 లక్షలమంది చనిపోయారు. మరో 9170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.70 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.33 లక్షలమందిచనిపోయారు.

# క్రికెటర్ రవీంద్ర జడేజా భార్యకు బిజెపి టికెట్!

**న్యూఢిల్లీ, నవంబరు9:** ప్రధాని మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో కొద్దిరోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు దేశ రాజకీయాలను ఆకర్షిస్తున్నాయి. అధికార బిజెపిని ఢీకొట్టేందుకు ఆప్ విస్తృత ప్రచారం చేస్తోంది. ఈ క్రమంలో బుధవారం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లను బిజెపి ఖరారు చేయనుంది. ఆ నిమిత్తం పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. కాగా, ఈ అభ్యర్థుల తుది జాబితాలో టీమిండియా క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రీవాబా జడేజా పేరు వినిపిస్తోంది. ఆమెకు టికెట్ దక్కే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రీవాబా జడేజా మెకానికల్ ఇంజనీర్. ఆమె 2016లో రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన కర్ణిసేన నాయకురాలైన రీవాబా మూడు సంవత్సరాల క్రితం బిజెపిలో చేరారు. ప్రముఖ రాజకీయ నేత హరిసింగ్ సోలంకికి రీవాబా దగ్గరి బంధువు. ఇదిలా ఉంటే గుజరాత్‌లో రెండు దశాబ్దాలకు పైగా బిజెపి అధికారంలో ఉంది. ఈ సారి కూడా దానిని నిలబెట్టుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే కొందరు సీనియర్లు, సిట్టింగ్ అభ్యర్థులు, 75 యేళ్లు దాటినవారిని పక్కనబెట్టనుందని ఆ వర్గాలు తెలిపాయి. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, మాజీ ఉప ముఖ్యమంత్రి నితిన్ పటేల్‌కు కూడా టికెట్ దక్కే అవకాశాలు లేవని తెలుస్తోంది.



అలాగే కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిన హార్దిక్ పటేల్, అల్పేశ్ ఠకోర్ టికెట్లు దక్కించుకోనున్నట్లు సమాచారం. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఈ కమిటీ సమావేశమవుతుంది. ఇక డిసెంబర్ ఒకటి, ఐదు తేదీల్లో రెండు దశల్లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల ఎనిమిదిన ఫలితాలు వెల్లడికానున్నాయి.

# తమిళనాడులో నకిలీ బ్యాంకు దాడులు చేసి మూసేసిన పోలీసులు

## చెన్నైతో పాటు తొమ్మిది చోట్ల బ్రాంచీలు

**చెన్నై, నవంబరు 9:** నకిలీ నోట్లను తయారు చేయడం పాత ట్రెండ్. ఇప్పుడు లేటెస్ట్‌గా తమిళనాడులో ఓ కేటుగాడు ఏకంగా నకిలీ బ్యాంకునే తెరిచాడు. ఉద్యోగులను నియమించుకుని బ్యాంకును ఏమాత్రం తీసిపోకుండా కార్యకలాపాలు చేపట్టాడు. ఖాతాలు తెరిచి, డిపాజిట్లు తీసుకున్నాడు. మరో తొమ్మిది బ్రాంచీలను తెరిచి విజయవంతంగా దందా కొనసాగించాడు. దాదాపు యేడాదిపాటు నిరాటంకంగా నడిచిన బ్యాంకులు ఆర్‌బిఐ ఫిర్యాదుతో మూతపడ్డాయి. వివరాల్లోకి వెళితే..తమిళనాడుకు చెందని చంద్రబోస్ అనే యువకుడు చెన్నైలో ఓ బ్యాంకును తెరిచాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు 'గ్రామీణ రైతుల సహకార బ్యాంకు' అని పేరు పెట్టాడు. లండన్లఓ చేసిన ఎంబియే డిగ్రీ, గత ఉద్యోగ అనుభవంతో పకడ్బందీగా బ్యాంకును ఏర్పాటు చేశాడు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి తమ బ్యాంకును గర్తింపు ఉందని చూపించుకునేందుకు ఓ నకిలీ సర్టిఫికెట్‌ను తయారు చేశాడు. మిగతా బ్యాంకుల తరహాలోనే డిపాజిట్, విత్‌డ్రా స్లిప్పులు, స్టాంపులతో పాటు సిబ్బందిని నియమించుకుని బ్యాంకును నడిపించాడు. ఉద్యోగం ఇవ్వడానికి కూడా రూ.2లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిసింది. చెన్నైలో తన ప్రయోగం సక్సెస్ కావడంతో రాష్ట్రంలోని మరో ఎనిమిది జిల్లాల్లో బ్రాంచీలు తెలిచాడు. మొత్తంగా 46 మందిని మేనేజర్లు, క్యాషియర్లు, క్లర్కుల పేరుతో నియమించుకున్నాడు. కొత్త ఖాతాలను తెరవడంతో పాటు, డిపాజిట్ల పేరుతో రూ.2 కోట్ల వరకు ప్రజల నుంచి వసూలు చేశాడు. తమిళనాడులో నడుస్తున్న ఈ బ్యాంకు వ్యవహారం రిజర్వ్ బ్యాంకు దృష్టికి వెళ్లింది. దీంతో ఈ బ్యాంకుకు గుర్తింపు లేదని, ఫోర్జరీ సర్టిఫికెట్‌తో బ్యాంకును తెరిచారని పోలీసులకు ఆర్‌బిఐ తెలిపింది. ఆర్‌బిఐ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన చెన్నై, మధురై, సాలెం, ఈరోడ్, నమక్కల్, కల్లాకురిచి, పెరంమలూర్, వృద్ధాచలం, తిరువన్నామలైలలోని బ్యాంకు బ్రాంచీలపై దాడులు చేశారు. ఉద్యోగులతో పాటు బ్యాంకును ఏర్పాటు చేసిన చంద్రబోస్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిపాజిటర్ల నుంచి సేకరించిన నగదును ఐసిఐసిఐ బ్యాంకులో జమ చేసినట్లు వెల్లడించడంతో ఆ ఖాతాను సీజ్ చేశారు. ప్రస్తుతం అందులో రూ.56 లక్షలు ఉందని పోలీసులు చెప్పారు. బ్యాంకు బ్రాంచీలను అన్నింటినీ మూసేసినట్లు చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ శంకర్ జివాల్ వివరించారు.



# మన్మోహన్ సంస్కరణలే

## భారత్‌కు దిక్సూచి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, నవంబరు9:** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్‌కు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మన్మోహన్ ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను ఉద్దేశిస్తూ గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో పేద వర్గాలకు లబ్ధి చేకూర్చే ఉదారవాద ఆర్థిక విధానాల్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

1991లో ఆర్థిక మంత్రి హోదాలో మన్మోహన్ చేపట్టిన సంస్కరణలు భారత్‌కు కొత్త మార్గాన్ని చూపెట్టాయని గడ్కరీ కొనియాడారు.

ఆ సమయంలో తాను మహారాష్ట్రలో మంత్రిగా ఉన్నానని సంస్కరణల వల్లే రోడ్ల నిర్మాణానికి భారీ ఎత్తున నిధుల్ని సమీకరించగలిగానని గుర్తుచేసుకున్నారు.

# బ్రిటన్ విద్యాశాఖ మంత్రి గవిన్ విలియమ్సన్ రాజీనామా

## ప్రధాని రిషి సునాక్‌కు తప్పని రాజీనామాల పర్వం!

**వాషింగ్టన్, నవంబరు9:** బ్రిటన్ రాజకీయాల్లో ఇప్పుడు మంత్రుల రాజీనామాలు పరిపాటిగా మారాయి. బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ కేబినెట్ నుంచి మొదలైన మంత్రుల రాజీనామాలు మొన్నటి లిజ్ ట్రస్ కేబినెట్‌లోనూ కొనసాగాయి. ఆ తరహా ముప్పేమీ తనకు ఉండబోదన్న భావన కలిగించిన రిషి సునాక్ కేబినెట్‌లోనూ రాజీనామాల పర్వం మొదలైపోయింది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ పదవీ బాధ్యతలు చేపట్టిన 2 వారాల్లోనే ఆయన కేబినెట్‌లోని ఓ మంత్రి తన పదవికి రాజీనామా చేశారు. సాటి ఎంపిని బెదిరించారన్న ఆరోపణలతో రిషి సునాక్ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న గవిన్ విలియమ్సన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అంతేకాకుండా తనపై వచ్చిన ఆరోపణలు నిజమేనని కూడా ఆయన ఒప్పుకున్నారు. ఇక తనపై జరిగే విచారణకు కూడా సహకరిస్తానని గవిన్ వెల్లడించారు. సాటి ఎంపిని బెదిరిస్తూ టెక్ట్స్ మెసేజ్ పంపారంటూ ఓ మీడియా సంస్థ గవిన్‌పై ఇటీవల ఓ కథనాన్ని రాసింది. ఈ కథనంపై చర్చ జరుగుతుండగానే ఓ సివిల్ సర్వెంట్ కూడా గవిన్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తన కార్యాలయ సిబ్బందిపైనా గవిన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తన సిబ్బందిపై గవిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసేవారని, కిటికీల్లో నుంచి దూకి చావండి అంటూ బెదిరించేవారని ఆ సివిల్ సర్వెంట్ చెప్పుకొచ్చారు. ఇక తనపై వరుసగా ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో గవిన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు 2

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,509కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది

# ఈ గవర్నర్ మాకొద్దు.. తొలగించండి: డిఎంకె

**చెన్నై, నవంబరు 9:** తమిళనాడు గవర్నర్, అధికార డిఎంకె మధ్య కొన్నాళ్లుగా ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోంది. వారి మధ్య ఘర్షణ వాతావరణం ముదిరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చెంతకు చేరింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి శాంతి భద్రతలకు ముప్పంటూ రాష్ట్రపతికి రాసిన లేఖలో డిఎంకో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ప్రజలకు సేవ చేయనీ కుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేసింది. ఆయన ప్రకటనలు ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెంచే విధంగా ఉన్నాయని,

కొన్ని ప్రసంగాలు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయిన అందులో పేర్కొంది. ఆయన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండేందుకు అనర్హులని, వెంటనే తొలగించాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
"ఇ"ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
"ఇ"నిట్ నెం.17/ENC(R)/MDK/EE(R)/DEE6/AEE/2022, తేది: 05.11.2022
(1) సిద్ధిపేట జిల్లాలో ప్లాన్ (MDR) 2014-15 క్రింద"ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. (i) ప్లాన్ (MDR) క్రింద ఒక (1) రోడ్డు పని. (2) టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్‌ప్లేస్ "tender.telangana.gov.in" నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 25.11.2022న సా.3.30గం.లు.
సం/-.ఇంజనీర్ ఇన్ చీఫ్ (R&B), రాష్ట్ర రహదారులు &CRN
DIPR.No.2196–DP/CL/Advt/1/2022-23 తేది: 09.11.2022

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II
AT HYDERABAD
O.A.NO. 119 OF 2022
BETWEEN :
IDBI Bank Ltd L.B.Nagar Branch,
Hyderabad Rep by its Asst. General Manager ... APPLICANT
AND
M/s.Sahasra Home Appliances & others ... DEFENDANTS
To
D3. Mr.Mudiganti Narsing Goud, S/o.Sri. M.Yadaiah Goud, age 55 yrs, H.No.2-2-1125/18, Narsimha Basti, New Nallakunta, Hyderabad-500044
Please take notice that the above O.A. is filed for recovery of money of Rs.29,58,819.24 against you and the same is posted to 18.11.2022 at 10.30 a.m. for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date, failing which, the matter will be decided ex-parte.
(BY DRT ORDER)
(SRINIVAS CHITTURU), ADVOCATE
# 3-4-533, Barkatpura, Hyderabad-500027.
Date: 26.10.2022 Counsel For Applicant

# మునుగోడులో బరితెగించిన బిజెపి

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: దేశానికి నాయకుడు అవుతానన్ని కెసిఆర్ సొంత కాళ్లపై నిలబడలేకపోయారని,కమ్యూనిస్టుల సహకారంతో గెలిచిన టిఆర్ఎస్ గెలుపు ఒక గెలుపేనా అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జుబ్లిహిల్స్‌లోని తన నివాసంలో సీనియర్ నేతలు అంజన్‌కుమార్‌యాదవ్, బలరాం నాయక్, షబ్బీర్ అలీ, మల్లు రవి,హర్కర వేణుగోపాల్, ఓటెదుల్లా కొత్వాల్, అనిల్‌యాదవ్, రాంమోహన్‌రెడ్డి, దయాసాగర్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో భారత్ జోడో యాత్రలో రాహుల్‌ను ప్రజలు అక్కున చేర్చుకున్నారన్నారు. చారిత్రక కట్టడం చార్మినార్ మీదుగా యాత్ర అద్భుతంగా సాగిందన్నారు. రాచరిక విధానాలపై పోరాటం చేయడానికి రాహుల్ కార్మోనుఖలై కదిలారన్నారు. దేశంలో సమస్యలపై కొట్లాడాలని ఆలోచనతో రాహుల్ ముందుకు కదిలారన్నారు. కాగడాల ప్రదర్శనతో కాంతి రేఖలు నింపుతూ మహారాష్ట్ర గడ్డపై జోడో యాత్ర అడుగు పెట్టిందన్నారు. పాదయాత్రలో అందరికి భరోసానిస్తూ రాహుల్‌గాంధీ ముందుకు కదిలారు. ప్రపంచంలో ఇంత అద్భుతమైన సన్నివేశం ఎక్కడా కనిపించదన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ ఒక నూతన శకానికి తెరలేపారు. దేశ ప్రమాదకరం పరిస్థితిలోకి నెట్టివేయబడుతున్న సమయంలో రాహుల్ ఒక భరోసాగా కనిపించారన్నారు. చరిత్రంలో సువర్ణాక్షరాలతో లిఃంచదగ్గ సందర్భం అన్నారు. పిసిసి అధ్యక్షుడిగా నా బాద్యతలను నేను సరిగ్గా నిర్వర్తించానన్నారు. ప్రజల్లో భరోసాను నింపేదుకు, జోడో స్ఫూర్తితో మళ్లీ ప్రజల ముందుకు వస్తామన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ విస్పష్టమైన కార్యాచరణ ప్రజల్లోకి వెళ్తుందన్నారు. టిఆర్ఎస్, బిజెపి వైఖరిని ప్రజలకు వివరించేందుకు ఒక కార్యాచరణ ముందుకొస్తామన్నారు. మునుగోడులో టిఆర్ఎస్‌ది సాంకేతిక విజయం మాత్రమమే అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ గెలవదని కెసిఆర్ స్వయంగా ఒప్పుకుని కమ్యునిస్టుల సహకారం తీసుకున్నారన్నారు.

టిఆర్ఎస్ పార్టీ పరాన్న జీవిగా మారిందన్నారు. పరాయి వ్యక్తులపై, శక్తులపై ఆదారపడి టిఆర్ఎస్ గెలిచిందన్నారు. కమ్యునిస్టుల సహకారంతో టిఆర్ఎస్ గెలిచిందిదన్నారు. మునుగోడులోన బిజెపి బరితెగిచిందన్నారు. వందల కోట్లు

> **కమ్యూనిస్టుల సహకారంతో గెలిచిన టిఆర్ఎస్‌ది ఓ గెలుపేనా?: పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

పంచిపెట్టి దేశంలోనే మునుగోడును తాగుబోతులుగా మార్చాయంటే అక్కడి పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. చుక్కమందు పోయకుండా కాంగ్రెస్ 24వేల ఓట్లు పొందిందని గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్‌ను మూడో స్థానానికి నెట్టడానికి చాలా మంది బిజెపి నాయకులు తిష్టవేశారు. ఇంతకంటే సిగ్గుచేటు దేశంలో ఉందా అన్నారు. దేశానికి నాయకడవుతానన్న కెసిఆర్ సొంత కాళ్లపై నిలబడలేకపోయారన్నారు. కమ్యునిస్టుల సహకారంతో గెలిచిన టిఆర్ఎస్ గెలుపు ఒక గెలుపేనాఅన్నారు. వేల కోట్ల కాంట్రాక్టుల ఇచ్చి అభ్యర్థిని కొనుక్కున్న మోడికి సామాజిక స్పృహ లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఖతం అయిందని మోడి ప్రకటించిన దిగజారుడుకు పరాకాష్ట అన్నారు. ఓటమిని సమీక్షించుకోకుండా కాంగ్రెస్ సఫా అయిందని మోడి సంబరపడుతున్నారన్నారు. టిఆర్ఎస్, బిజెపి మిత్రులేనని మోడి ప్రకటనతో అర్థమయిందన్నారు.

డబ్బు, మద్యం కలిసి ఎన్నికల్లో తెలంగాణ సమాజాన్ని ఓడించాయన్నారు. దేశానికి ఎన్నికల సంఘం అవసరం లేదని మునుగోడు ఎన్నికతో నిరూపితమైందన్నారు. ఎన్నికల సంగం ఉన్నా ఉపయోగం లేదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో వచ్చిన ఓట్లతో కాంగ్రెస్ ప్రజల్లో మమకారం తగ్గలేదని అర్థమైందన్నారు. పాండవుల ఓటమితో కౌరవుల పతనం ప్రారంభమైనట్లే అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ ఓటమని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపి పతకానికి పునాది అన్నారు. మునుగోడు ఫలితాలపై తాను అసంతృప్తితో ఉన్నానని, మా కార్యకర్తల పోరాట పటిమను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహారం రాష్ట్రపరిధిలోని కాదన్నారు. ఏఐసిసి ఆదేశాల ప్రకారం టిపిసిసి ముందుకు వెళుతుందన్నారు. సమస్యను పక్కదారి పట్టించేందుకు గవర్నర్, టిఆర్ఎస్ పంచాయతీ అన్నారు. సాధారణ ఎన్నికల్లో ఈరెండు పార్టీలకు ఖచ్చితంగా బుద్ధిచెప్తామన్నారు. విచారణ అధికారుల వద్ద ఉండాల్సిన వీడియోలు ప్రగతి భవన్‌లో ఉన్నాయంటే అర్థం ఏమిటన్నారు. చీకటి ఒప్పందంలో భాగమే కెసిఆర్ ఆ వీడియోలు విడుదల చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు విషయం కేవలం ప్రజలను మభ్యపెట్టే రాజకీయం కోణం మాత్రమే జాతీయ స్థాయిలో కమ్యునిస్టుల మా సహజ మిత్రులు అన్నారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నాక కాంగ్రెస్‌తో కలిసి సమస్యలపై పోరాటం ఆశిస్తున్నారు.



## కోహెడ మార్కెట్ నిర్మాణానికి త్వరలో ప్రణాళిక

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: కోహెడ మార్కెట్ నిర్మాణానికి తొమ్మిది నెలల్లో ప్రణాళిక రూపొందించనున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. 199.13 ఎకరాల్లో కోహెడ గ్లోబల్ గ్రీన్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందులో 6 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణాలు చేపడతామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులకు అనుగుణంగా సదుపాయాలు ఉంటాయన్నారు. మామిడి ఎగుమతుల కోసం వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వంటి వాటిని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, మార్కెటింగ్ డైరక్టర్ లక్ష్మీబాయి, ఎడి లక్ష్మణుడు, డిడి పద్మహర్ష తదితరులు పాల్గొన్నారు.

## 19న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీన బ్యాంకు ఉద్యోగులు దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు దీనికి సంబంధించి అచల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఏఐబీఈఏ) దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)కు అచల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటాచలం ఈ మేరకు నోటీసు ఇచ్చారు. తమ సభ్యులు ఈ నెల 19వ తేదీన సమ్మెలోకి వెళ్లాలని ప్రతిపాదించినట్లు ఆ నోటీసులో పేర్కొన్నారు.

## ఆర్టీసిలో స్మార్ట్ టికెట్లు, పాస్‌లు

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో (టిఎస్ ఆర్టీసీ) బస్ టికెట్లు, పాస్‌ల జారీలో స్మార్ట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. టికెట్ల జారీకి ఐటిమ్స్ యంత్రాలు, బస్ పాస్‌లకు మొబైల్ యాప్‌ను వినియోగించాలని సంస్థ అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం బస్‌లో టిమ్స్ యంత్రాల ద్వారా ప్రయాణీకులకు టికెట్లు జారీ చేస్తుండగా, వీటికి బదులుగా ఇంటెలిజెంట్ టికెట్ జారీ యంత్రాలను (ఐటిమ్స్) వినియోగించనున్నారు. ఐటిమ్స్ యంత్రాలు, స్మార్ట్ కార్డులు, మొబైల్ యాప్ నిమిత్తం ఆర్టీసీ అధికారులు తాజాగా టెండర్లను కూడా అహ్వానించారు. ఈ స్మార్ట్ కార్డులను తొలి దశలో హైదరాబాద్ జోన్ పరిధిలో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. హైదరాబాద్ జోన్ పరిధిలోని 3,087 బస్ సర్వీసుల్లో 3,500 ఐటిమ్స్ యంత్రాలను సమకూర్చాలని నిర్ణయించారు. మెట్రో రైళ్లలో ఇస్తున్న తరహాలో స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకు రానున్నారు.

## సుడి తిరిగిన సన్నాలు

### మద్దతు కంటే మించిన ధరకు కొనుగోళ్లు

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: సన్నాలకు సుడి తిరిగింది. సన్న రకం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు పోటీ పడుతున్నారు. దీంతో సన్నాలకు మంచి డిమాండ్ ఏర్పడి గిట్టుబాటు ధర వస్తోంది. సన్నరకం వరి ధాన్యానికి తాజాగా రికార్డు స్థాయిలో ధర పలికింది. క్వింటాలుకు గరిష్టంగా 2,150 రూపాయల మేర ధర లభించడం విశేషం. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఈ విధంగా సన్న రకం ధాన్యానికి వ్యాపారులు క్వింటాలుకు మద్దతు ధర కంటే 100 రూపాయలు అదనంగా ఇచ్చి మరీ కొనుగోలు చేశారు. ఈ ఏడాది కేంద్రం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు 2,060 రూపాయలు, సాధారణ రకానికి 2,040 రూపాయలుగా ధర నిర్ణయించింది. ప్రస్తుతం మద్దతు ఝధర కంటే దాదాపు 100 రూపాయల ఎక్కువ లభిస్తుండడంతో సన్న రకం వరి పండించిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా వానాకాలంలో సాగు చేసే సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర లోపులోనే కొనుగోలు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది వానాకాలం మార్కెటింగ్ సీజన్ ఆరంభంలోనే ఈ స్థాయిలో ధరలు లభించడం అరుదని పలువురు రైతులు చెబుతున్నారు.

## మోడీ ఏం చేశారని తెలంగాణ పర్యటనకు వస్తున్నారు?

### ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఎలాంటి సంక్షేమపథకాలకు అమలు చేయకుండా రిజర్వేషన్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తునందని ఏమొఖం పెట్టుకుని తెలంగాణలో పర్యటించేందుకు మోదీ వస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గజ్జెల కాంతం అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి బిసి జనసభ అధ్యక్షులు రాజారాంయాదవ్, బిసిజాక్ అధ్యక్షులు ఓరుగంటి వెంకటేష్‌గౌడ్, పిడమర్తి రవి, రాజేష్‌నాయక్ తదితరులు హాజరై ప్రసం గించారు. ఈసందర్భంగా కాంతం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విభ జన హామీలు అమలు చేస్తామని, 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి గత ఎనిమిదేళ్లలో ఏదీ చేయలేదన్నారు. పైగా నల్లచట్టాలను తెచ్చి రైతులను అణిచివేశారన్నారు. రాజారాం యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా దొడ్డిదారిన తెలంగాణ ఇచ్చారని అవమానిస్తూ తెలంగాణపై ఆధిపత్యం కోసం చూస్తున్నారన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి

## కెసిఆర్‌కు ఆహ్వానం పంపాం: కేంద్రం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 9: రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఆహ్వానించలేదన్న టిఆర్ఎస్ పార్టీ వాదనను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. స్వయంగా ఈ కార్యక్రమానికి రావాలని సిఎం కెసిఆర్‌కు రాసిన లేఖను కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవీయ విడుదల చేశారు. కార్యక్రమ ఆహ్వాన లేఖను సిఎం ముఖ్యకార్యదర్శికి రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ సీఈవో స్వయంగా వెళ్లి ఇచ్చారని ఆయన తెలిపారు. దీనిపై అనవసర రాద్దాంతం చేయడం సరికాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 12న రామగుండం పట్టణానికి రానున్నారు. ఆ రోజున నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం ఎన్టీపీసీ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు హాజరై ప్రసంగించనున్నారు. సత్తుపల్లి కొత్తగూడెం రైల్వే లైనును అధికారికంగా ప్రారంభిస్తారు. ఇక తెలంగాణ రాష్ట్రానికి మంజూరైన 3 నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడామోడీ రామగుండం వేదికగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది.

# మొక్కజొన్న కొనుగోళ్ల మాయ

- చేతులెత్తేసిన మార్క్‌ఫెడ్
- వ్యాపారులదే ఇష్టారాజ్యం
- భారీగా నష్టపోతున్న రైతులు

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: మొక్కజొన్న కొనుగోళ్లలో మాయ జరుగుతోంది. మొక్కజొన్నను కొనుగోలు చేయాల్సిన మార్క్‌ఫెడ్ చేతులెత్తేసింది. కొందరు మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయకుండా చోద్యం చూస్తున్నట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. వానాకలం సీజనుకు సంబంధించి మొక్కజొన్న మార్కెట్లలోకి వస్తున్నా ఇంత వరకూ మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. దీంతో వ్యాపారులదే ఇష్టారాజ్యమైంది. తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ దోపిడీ చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 8,18,183 ఎకరాల సాధారణ విస్తీర్ణానికిగాను, 76 శాతం మేర 6,21,165 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారు. తద్వారా దాదాపు 11 లక్షల టన్నుల వరకూ దిగుబడి వస్తుందని అంచనా. రాష్ట్రంలోనే అత్యధికంగా కామారెడ్డి జిల్లాలో 90,540 ఎకరాల్లో సాగైంది. అలాగే రంగారెడ్డి జిల్లాలో 73,182 ఎకరాలు, కొత్తగూడెంలో 68,162 ఎకరాలు, మహబూబాబాద్‌లో 54 వేల ఎకరాలు, జగిత్యాలలో 45,390 ఎకరాలు, సిద్దిపేట్‌లో 32,270 ఎకరాలు, నిజామాబాద్‌లో 32,544 ఎకరాలు, నిర్మల్‌లో 21,681 ఎకరాలు, వికారాబాద్‌లో 57,561 ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో 36,789 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 33,266 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. మిగిలిన జిల్లాల్లో అంతంత మాత్రంగా సాగైంది. అగస్టులో కంకి పట్టిన సమయం నుండి సెప్టెంబరు, అక్టోబరు నెల వరకూ భారీ వర్షాలు కురియడంతో వాటి ప్రభావం దిగుబడిపై తీవ్రంగా చూపింది. ఎకరానికి 28 క్వింటాళ్ల నుండి 31 క్వింటాళ్ల వరకూ దిగుబడి రావాల్సి ఉండగా, కేవలం 12 క్వింటాళ్ల నుండి 15 క్వింటాళ్ల వరకూ మాత్రమే మొక్కజొన్న చేతికి వస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ విధంగా అంతంత మాత్రంగా దిగుబడి అవుతున్న మొక్కజొన్నను అమ్ముకునేందుకు మార్కెట్లకు తీసుకొస్తున్నారు. అక్టోబరు రెండో వారం నుండి రైతులు మొక్కజొన్న పంటను ఆరబెట్టుకుని మార్కెట్లకు తరలిస్తున్నారు. అయితే మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు కేంద్రాలను ఇంత వరకూ ఏర్పాటు చేయలేదని పలువురు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని అవకాశంగా చేసుకుని వ్యాపారులు మద్దతు ధరల్లో కోత పెడుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధరకు మించి మొక్కజొన్నకు ధర పలుకుతుండగా, వ్యాపారులు మాత్రం సాగుకులు చూపి మద్దతు ధర కన్నా తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. మొక్కజొన్నకు కేంద్రం క్వింటాలు 1,870 రూపాయల మేర మద్దతు ధరను నిర్ణయించగా, బహిరంగ మార్కెట్‌లో క్వింటాలు 2,400 వరకూ రేటు పలికేది. అయితే మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఒక్కో రోజు ఒక్కో విధంగా ధరలను నిర్ణయిస్తూ రైతులను యదేచ్ఛగా దోపిడీకి పాల్పడతున్నట్లు చెబుతున్నారు. కన్నీటి పర్యాంతమవుతున్నారు. మొదల్లో క్వింటాలుకు 2,200 రూపాయల నుండి 2,400 రూపాయల వరకూ చెల్లించిన వ్యాపారులు తదుపరి మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో వారు రూటు మార్చారు. తేమ శాతం ఎక్కువ ఉందని తదితర సాకులు చూపి ఈ నెల ప్రారంభం నుండి మద్దతు ధరల్లో కోత పెడుతున్నారు. క్వింటాలుకు 1,500 రూపాయల నుండి 1,650 రూపాయల వరకూ చెల్లిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేమని అడిగితే ఇష్టమైతే అమ్మాలని లేకుండా తీసుకుపోండని రైతులను దబాయిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు వ్యాపారులు అయితే అసలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడం లేదని అంటున్నారు.

### ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో

## అభిషేక్‌రావు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:దేశవ్యాప్తంగా కలకలం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన హైదరాబాదీ అభిషేక్‌రావు బెయిల్ టిషన్‌పై ఢిల్లీలోని సిబిఐ కోర్టులో బుధవారం జరిగిన విచారణ మరోసారి వాయిదా పడింది. అభిషేక్‌రావుకు బెయిలు ఇవ్వవద్దని సిబిఐ కౌంటర్ దాఖలు చేయగా దీనిపై అభిషేక్‌రావు తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. లిక్కర్ స్కాం విచారణ కీలక దశలో వుందని, ఈ తరుణంలో అభిషేక్ రావుకు బెయిలు ఇస్తే సాక్షాలు, ఆధారాలు తారుమారు అవుతాయని, ఇదే సమయంలో అతను సాక్షులను ప్రభావితం చేస్తాడని, దేశం విడిచి పారిపోయే అవకాశం కూడా వుందని సిబిఐ దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్‌లో వుంది. ఈ క్రమంలో అతని బెయిలు పిటిషన్‌ను కొట్టివేయాలని సిబిఐ అధికారులు సిబిఐ కోర్టును కోరారు. అయితే సిబిఐ పిటిషన్‌ను అభిషేక్‌రావు తరపు న్యాయవాది ఖండించారు. లిక్కర్ స్కాంలో అభిషేక్‌రావు పాత్రపై సిబిఐకి ఎలాంటి ఆధారాలు లభించలేదని ఆయన సిబిఐ కోర్టుకు తెలిపారు. నెల రోజులుగా అభిషేక్‌రావు జైల్లో వున్నాడని, కేవలం నగదు లావాదేవీలకు సంబంధించిన అభియోగాలు మాత్రమే వున్నాయని, ఇదేమంత పెద్ద నేరం కాదని ఆయన వాదించారు. ఒక దినపత్రికలో అభిషేక్‌రావుకు వాటా వున్నట్లు సిబిఐ చెబుతున్న దాంట్లో ఎలాంటి వాస్తవాలు లేవని, ఇదే సమయంలో సమీర్ మహేంద్రుతోనూ ఎలాంటి సంబంధాలు లేవని న్యాయవాది వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సిబిఐ కోర్టు అభిషేక్‌రావు బెయిలు పిటిషన్‌పై విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది. దీనిపై అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఉత్తర్వులు ఇస్తామని సిబిఐ కోర్టు వెల్లడించింది.

## పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షలో ఇడబ్ల్యుఎస్ కోటా వారికి అన్యాయం

### సిఎం కెసిఆర్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: తెలంగాణలో గడిచిన ఎనిమిది సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు తీవ్ర నిరాశ మిగిలిందని, ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని విశ్వసించిన యువతకు మీ పాలనలో మొండి చేయి చూపించారంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు.



మీ పాలనలో మొండి చేయి చూపించారని, ఇదిగో నోటిఫికేషన్లు, అదిగో నోటిఫికేషన్లు అని ఊరించడం తప్ప ఉద్యోగాలు భర్తీ చేసింది లేదన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు 2022లో నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షతో నిరుద్యోగులు కొంత ఊరట చెందారని, ఎంతో ఆశతో దరఖాస్తు చేసుకుని ప్రిలిమినరీ పరీక్ష రాశారన్నారు. నోటిఫికేషన్ జారీ సమయంలో ప్రాథమిక పరీక్షలో అందరికి 60 మార్కులు కనీస అర్హతగా నిర్వహించారు. పరీక్ష ముగిసిన తరువాత ఎస్సీ, ఎస్టీ అభ్యర్తులకు 20శాతం, బిసి అభ్యర్థులకు 25శాతం కటాఫ్ మార్కులుగా నిర్ణయించారు. ఈడబ్ల్యుఎస్ అభ్యర్థుల కటాఫ్ మార్కులను మాత్రం నిర్ణయించలేదన్నారు. అంటే అసలు ఈడబ్ల్యుఎస్ కోటానే పరిగణలోకి తీసుకోలేదన్నారు. సుప్రింకోర్టు తాజా తీర్పు ప్రకారం చూసినా ఇది అన్యాయం అన్నారు. ఈ రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల సుమారు 15వేల మంది అభ్యర్థులు నష్టపోతున్నారన్నారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల తమ సర్టిఫికెట్లతో ఫిజికల్ టెస్టు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నవంబరు 10 చివరి తేది కావడంతో అభ్యర్థులు నష్టపోతున్నారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో ఫిజికల్ టెస్టు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రిలిమినరీ పరీక్ష ఫలితాల్లో ఈడబ్ల్యుఎస్ కోటాను నిర్ణయించి తక్షణం ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నష్టపోతున్న అభ్యర్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ చేస్తుందని లేఖలో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు, దళారుల సిండికేట్

### పురుగుమందులతో రైతుల నిరసన

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు చేసే విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు సిండికేట్ అయి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద పురుగు మందులతో రైతులు ఆందోళనలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద పురుగుల మందుతో నిరసన చేపట్టారు. రైతులకు న్యాయం చేయాలని లేకుంటే పురుగుల మందు తాగుతామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు, దళారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పతూ తమ నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. బస్తా ధాన్యానికి అదనంగా ఖాళీ బస్తా బరువుతో సహా 41 కేజీలు లెక్కకడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లెక్కన క్వింటాల్ ధాన్యానికి బస్తా బరువుపోను 1.6 కేజీ నష్టానికి ప్రతీ రైతు 10 వేల రూపాయల నుండి 20 వేల రూపాయల వరకూ నష్టపోతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తేమ, తాలు, పొట్టు లేకుండా తీసుకొస్తున్నా కోత పెడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్ కృష్ణయ్య

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 9, ప్రభాతవార్త: బిసి జనాభా ప్రతిపాదికన బీసీలకు 56 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ



బిసి విద్యార్థి గర్జనసభలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన బిసి విద్యార్థి గర్జనసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక విధా నాలను విడనాడి బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రిజర్వేషన్లపై ఉన్న పరిమితి, అగ్రవర్ణాలలోని పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించడంతో తొలిగిపోయిందని ఆయన గుర్తుచేశారు. దేశం జనాభాలో 80 శాతం ఉన్న బిసిలకు కేంద్రంలో బిసి సంక్షేమం కొరకు ప్రత్యేకంగా మంతిత్వశాఖ కేటాయించపోవడం విడ్డూరమని అన్నారు. ఏ పార్టీలో ఉన్న బిసి నాయకులైన బిసి రిజర్వేషన్ల కొరకు పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశ వ్యాప్తంగా బిసిలు నిరాధరణకు గురౌతున్నారని, ఇంకేన్నాళ్లు ఓటుబ్యాంక్‌గా వాడు కొంటారని ప్రశ్నించారు. బిసిల హక్కుల సాధనకు విస్తృతంగా ఉద్యమించాల్సిన అవసరం అసన్నమైందని ఆయన అన్నారు. జనాభా గణనతోపాటు బిసి జనాభా గణన చేపట్టాని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బీరయ్య యాదవ్, పట్నం మాణిక్యం, డాక్టర్ డి వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో తుపాకితో మాజీ సైనికుడి వీరంగం



మద్యం మత్తులో వీరంగం చేయడంతోపాటు తమపై కాల్పులకు యత్నించిన మాజీ సైనికుడిని ధైర్యంగా పట్టుకున్న కానిస్టేబుల్, హోంగార్డును సత్కరి స్తున్న కొత్వాల్ ఆనంద్, చిత్రంలో పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి ఉన్నారు

- ట్రాన్స్‌జెండర్లతో గొడవ, అడ్డుకున్న కానిస్టేబుల్, హోంగార్డుపై కాల్పులకు యత్నం
- ధైర్యంతో పట్టుకున్న ఆ ఇద్దరికి కొత్వాల్ సత్కారం

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: పోలీసుల ఉద్యోగం ఎంత కష్టంగా వుంటుం దనేది మరోసారి రూఢీ అయ్యింది. ఏ మాత్రం అప్రమత్తంగా లేకున్నా, ధైర్యంగా వుండకున్నా ప్రాణాలు కోల్పోవలసిందేనని అమీర్‌పేట్‌లో బుధవారం తెల్లవారు జామున జరిగిన ఘటన తేటతెల్లం చేసింది. తప్పతాగిన స్థితిలో లైసెన్స్‌డ్ తుపాకితో ఓ మాజీ సైనికుడు ట్రాన్స్ జెండర్లతో గొడవకు దిగి, అడ్డుకోపోయిన కానిస్టేబుల్, హోంగార్డుపై కాల్పులకు తెగబడిన వైనం ఇది. అయితే తమపై కాల్పులకు తెగించిన మా జీ సైనికుడిని పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సాయికుమార్, హోంగార్డు రవీంద్ర బాబు ధైర్యంతో వ్యవహరించి లొంగదీసుకుని అతని వద్ద వున్న తుపాకిని, అందులోని ఆరు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని అమీర్‌పేట్ వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన సంచలనం రేపింది. వి వరాలు ఇలావున్నాయి. జీడిమెట్లకు చెందిన నాగేంద్ర రెడ్డి (40) ఓ మాజీ సైనికుడు. ఇతనికి లైసెన్స్‌డ్ తుపాకి వుంది. ఇతను తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో తప్పతాగిన స్థితిలో అమీర్‌పేట్ సెంటర్‌కు వచ్చి అక్కడ వున్న ట్రాన్స్ జెండర్లతో గొడవ పడుతున్నాడు. ఆ సమయంలో దూర ప్రాంతాల నుంచి వచ్చే టూ రిస్టు బస్సులు, ఆర్టీసీ బస్సులు అక్కడ రాకపోకలు సాగిస్తుండడంతో అదే సమయంలో రాత్రి వేళలో గస్తీలో వున్న పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సాయికుమార్, హోంగార్డు రవీంద్ర బాబు అక్కడికి వెళ్లి గొడవ గురించి వాకబు చేశారు. అయితే అప్పటికే మద్యం మత్తులో వీరంగం చేస్తున్న నాగేంద్ర రెడ్డి ఎవరి మా ట వినకుండా అందరిని తిట్టసాగాడు. అతన్ని వారించేందుకు కానిస్టేబుల్, హోంగార్డు ఎంతగా ప్రయత్నించినా వినకుండా తన వద్ద వున్న తుపాకితో వారిపై కాల్పులకు యత్నించాడు. అయితే తుపాకి కాక్ వేసి వుండడంతో బుల్లెట్లు బయటకు రాలేదు. దీంతో సదరు మాజీ సైనికుడు తన వద్ద తుపాకి కాక్‌ను ఓపెన్ చేసి మరోసారి కా ల్పులకు యత్నిస్తున్న తరుణంలో కానిస్టేబుల్ సాయికుమార్, హోంగార్డు రవీంద్ర బాబులు రెప్పపాటులో అతనిపై దాడిచేసి, ధైర్యంగా లొంగదీసుకుని, అతని వద్ద వు న్న తుపాకిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సదరు మాజీ సైనికుడు నాగేంద్ర రెడ్డి వ్యవహారం గురించి ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేశారు. దీని తరువాత నాగేంద్ర రెడ్డిపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అతని వద్ద వున్న తుపాకిని, అందులోని ఆరు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

### కానిస్టేబుల్, హోంగార్డులకు కొత్వాల్ సత్కారం

ఇదిలా వుండగా మద్యం మత్తులో వీరంగం చేయడంతో పాటు తమపై కాల్పులకు దిగిన మాజీ సైనికుడు నాగేంద్ర రెడ్డిని ప్రాణాలకు తెగించి ధైర్యంగా లొంగదీసుకుని, అతని వద్ద వున్న తుపాకిని, తూటాలను స్వాధీనం చేసుకున్న పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సాయికుమార్, హోంగార్డు రవీంద్ర బాబును కొత్వాల్ ఆనంద్ సత్కరిం చారు. బుధవారం మధ్యాహ్నం కమాండ్ కంట్రోల్‌లోని తన కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన వారికి తలా రెండున్నరవేల రూపా యల నగదు రివార్డును అందించి సత్కరించారు. దీంతో పాటు వారి ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ సందర్భంగా పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హారిశ్చంద్రా రెడ్డి కూడా వున్నారు.

## నీరవ్‌మోడీని రప్పించేందుకు లైన్‌క్లియర్



**న్యూఢిల్లీ, నవంబరు 9:** పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసి లండన్‌కు పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీని త్వరలో భారత్‌కు రప్పించేం దుకు మార్గం సుగమమమయింది. భారత్‌లో బ్యాంకుల్ని ముంచి ఐదేళ్లక్రితం లండన్ పారిపోయిన మోడీ అప్పటి నుంచి అక్కడే ఉంటున్నాడు. దీనితో ఆయన్ను భారత్‌కు రప్పించేందుకు కేంద్రం నిరంతరం ప్రయత్నిస్తోంది. నీరవ్‌మోడీపై భారత్‌లో మోసం, మనీలాండరింగ్ ఆరోపణలున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకును 14 వేల కోట్ల రూపాయల మేరకు మోసంచేసిన కుంభకోణంలో 51 ఏళ్ల నీరవ్‌మోడీ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. పిఎన్బీ కుంభకోణం బయటపడ్డాక మోడీ లండన్‌కు పరారయ్యారు. తర్వాత జరిగిన పరిణామాల్లో బ్రిటన్‌ను నీరవ్‌మోడీని అప్పగించాలని కోరడం, లుకవుట్ నోటీసులు జారీకావడంతో బ్రిటన్ పోలీసులు ఆతడిని అరెస్టుచేసి అండన్‌లోని వాండ్స్ వర్త్‌జైలులో ఉంచారు.

మానసిక ఆరోగ్య కారణాలు చూపించి తనను భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ నీరవ్ మోడీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. నీరవ్‌మోడీని అప్పగించడం అన్యాయం లేదా అణచివేత కానేకాదని రాయల్‌కోర్ట్ ఆఫ్ జస్టిస్ వెల్లడించింది. నీరవ్‌మోడీ అప్పీలుపై గతనెల 12వ తేదీనే విచారణ పూర్తిచేసిన కోర్టు తీర్పును రిజర్వులో ఉం చింది. బుధవారం ఆ తీర్పును వెలువరించింది. దీనితో భారత్ నీరవ్‌మోడీని వెనక్కిరప్పించేందుకు మార్గం సులువయింది.

## ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిటీ సమీక్షకు సొలిసిటర్‌జనరల్ నేతృత్వంలో ప్రత్యేక బృందం



**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత్ అత్యు న్నత న్యాయ అధికారి సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా యుపిఆర్ వర్కింగ్‌గ్రూప్‌లో పాల్గొనే భారత బృందానికి నాయకత్వం వహిస్తు న్నారు. ఈ అత్యున్నతస్థాయి ప్రతి నిధి బృందంలో విదేశాంగశాఖ కార్యదర్శి సంజయ్‌వర్మ, ఐక్యరాజ్య సమితిలో శాశ్వత రాయబారి ఇంద్రా మణి పాండే, అదనపు సొలిసిటర్ జనరల్ కెమె నటరాజ్ ఇతర విదేశాంగశాఖ సీనియర్ అధికారులు, హోంమంత్రిత్వశాఖ, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ, సామాజిక న్యాయసాధికారత మంత్రిత్వశాఖ, మైనార్టీ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, నీతి అయోగ్ మంత్రిత్వ శాఖల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఐక్య రాజ్యసమితి మానవహక్కుల కమిటీ నిర్వహించ్చుప యూనివర్సల్ పీరియాడిక్ రివ్యూ వర్కింగ్‌గ్రూప్ 41వ సమావేశానికి వీరంతా హాజరవుతారు. మానవ హక్కుల పరిరక్షణకు ప్రపంచ వ్యాప్త దేశాల్లో భారత్ కీలకపాత్రపోషిస్తోంది. భారత్‌కు సంబంధించిన నివేదికను ఈ ఏడాది ఆగస్టు ఐదోతేదీనే సమితి మానవహక్కుల కమిటీకి అందచేసారు. మూడో యుపిఆర్‌సైకిల్ 2017లో చేసిన సిఫారసులు, సూచనలను అమలుచేసిన ప్రగతినివేదికను కూడా భారత్ అందించింది. ఢిల్లీలోని జాతీయ న్యాయవర్సిటీ సాయంతో భారత్ ఈ నివేదికను రూపొందించింది. న్యాయవ్యవస్థలోని విభిన్నరంగాల నిపుణుల సలహాలను కూడా తీసుకుంది. జాతీయ మానవహక్కుల పరిరక్షణ సంస్థలు, విద్యారంగం, పౌరసమాజం, సాధారణ పౌరులు, న్యాయవ్యవస్థలనుంచి పలువురునిపుణుల సూచనలు సలహాలుకూడా స్వీకరించారు.

## వర్సిటీలకు చాన్సలర్‌గా గవర్నర్‌ను తొలగించే ఆర్డినెన్స్ జారీ చేయండి

### తీర్మానం చేసిన కేరళ మంత్రిమండలి



**తిరువనంతపురం, న వంబరు 9:** కేరళ రాష్ట్రంలోని యూనివర్సి టీలన్నిం టికి గవర్నర్ ఒక్కరే చాన్సలర్‌గా ఉండటాన్ని తొలగిస్తూ ఓ ఆర్డినెన్స్‌ను జారీ చేయాల్సిం ది గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను కోరుతూ రాష్ట్ర మంత్రివర్గం బుధవారం ఒక తీర్మానం చేసింది. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు చాన్సలర్లుగా గవర్నర్‌కు ప్రత్యామ్నాయంగా ప్రముఖ విద్యానిపుణులు, విద్యావేత్తలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తున్నది. రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాలకు ఒక్కో దానికి విడివిడిగా చాన్సలర్‌ను నియమించే విషయమై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. యూనివర్సిటీల పాలన విషయంలో గవర్నర్‌తో ఎల్‌డిఎఫ్‌కు ఘర్షణ వాతావరణ నెలకొన్న నేపథ్యంలో ఎల్‌డిఎఫ్‌లో కొత్తగా రాజకీయ, చట్టపరమైన ఓ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నది. యూనివర్సిటీలోని అధికార యంత్రాంగానికి సంబంధించిన అన్ని అంశాల నుంచి చాన్సలర్‌గా ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు ఉండే విస్తృత అధికారాలకు కత్తెర వేయడమే ఈ ప్రతిపాదిత ఆర్డినెన్స్ ఉద్దేశమని అవగవమవుతున్నది. కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై అధ్యయనానికి 2007లో ఏర్పాటు చేసిన ఎంఎం పంఛ్చీ కమిషన్ గవర్నర్లకు దఖలుపడిన చాన్సలర్ అధికారాలను వ్యతిరేకించినట్లు మంత్రివర్గం పేర్కొన్నది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలను స్థాపించడానికి ఓ శాసనాన్ని ఏర్పాటు చేశారని, ఆ సందర్భంగానే అసెంబ్లీ ఓ చాన్సలర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు మంత్రివర్గం వాదించింది. ఆ దృష్ట్యా, గవర్నర్‌కు ఉన్న చాన్సలర్ అధికారాలను ఉపసంహరించే అధి కారం అసెంబ్లీకి ఉంటుంది. గవర్నర్లకు యూనివర్సిటీల చాన్సలర్ హోదా, అధికారం అనేది వారికి భారంగా మారకుండా ఉండేందుకు ఆ అధికారా లను రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించవచ్చని పుంఛ్చి కమిషన్ నొక్కి చెప్పిందని రాష్ట్ర మంత్రివర్గం గుర్తు చేసింది. తద్వారా గవర్నర్లపై భారం తగ్గించి వారు రాజ్యాంగ విధులు బాధ్యతలను విర్వర్తించేలా చూడవచ్చి రాష్ట్ర క్యాబినెట్ గుర్తు చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తమకేమి ఆశ్చర్యం కలిగించలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ అన్నారు. గవర్నర్ అధికార పరిధి దాటి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయాలనే చూస్తే దాన్ని అడ్డుకునేందుకు ఎంతవరకైనా వెళుతుందని ఆయన అన్నారు.

## 23న టీచర్ కోటా ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ టీచర్ శాసనమండలి ముసాయిదా ఓటరు జాబితాను ఈనెల 23న విడుదల చేయనున్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్న పక్షంలో గానీ, ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోనివారు నవంబరు 23న తేది నుంచి డిసెంబరు 9వ తేది వరకు నమోదు చేసుకోవడానికి భారత ఎన్నికల సంఘం అవకాశం కల్పించినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఓటరు నమోదు చేసుకునే సందర్భంలో సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారితో సంబంధిత జిల్లా ఇంటర్మీడిట్ విద్యాధికారితో, డిగ్రీ, పిజి కళాశాలలో పనిచేస్తు లెక్చరర్లలు కూడా సంబంధిత జిల్లా ఇంటర్మీడియట్ విధ్యాధికారితో డిగ్రీ, పిజీ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లు సంబంధిత యూనివర్సిటీ ద్వారా నియమించిన నోడల్ అధికారి జారి చేసిన ధృవీకరణ పత్రంతో జత చేస్తూ ఓటరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# న్యూజిలాండ్‌పై గెలిచి ఫైనల్స్‌కు చేరిన పాక్

### హిస్టరీ రిపీట్..
### ఏడు వికెట్ల తేడాతో కివీస్ జట్టు ఓటమి




**సిడ్నీ, నవంబరు 9:** టి20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ ఫైనల్‌కు చేరింది. బుధవారం సిడ్నీ వేదికగా జరిగిన తొలి సెమిఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఏడు వికెట్ల తేడాతో పాక్ ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్‌ను పాకిస్థాన్ బౌలర్లు 152/4కే పరిమితం చేసారు. ఒకమాదిరి లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ ఓపెనర్లు బాబర్ ఆజమ్, మహ్మద్‌రిజ్వాన్ దూకుడుగా ఆడటంతో విజయం సులువయింది. టి20 ప్రపంచకప్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బాబర్ అజమ్ మహ్మద్ రిజ్వాన్‌లు కీలక సెమిఫైనల్‌లో సత్తాచాటారు. ఇద్దరూ అర్ధశతకాలతో చెలరేగారు. 38 బంతుల్లో అర్ధశతకం పూర్తిచేసుకున్న బాబర్ ఆజమ్ 42 బంతుల్లో 53 పరుగులుచేసాడు. అయితే భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. 12.4 ఓవర్లలో 105 పరుగులవద్ద పాక్ తొలివికెట్ నష్టపోయింది. 36 బంతుల్లో అర్థసెంచరీ బాదిన రిజ్వాన్ పాక్ విజయానికి 19 బంతుల్లో 21 పరుగులు అవసరం అయిన దశలో ఔట్ అయ్యాడు. వెంటనే మహ్మద్ హ్యారిస్ వరుసగా ఓఫోర్, సిక్స్ బాదడంతో మ్యాచ్‌పాక్‌వైపు మొగ్గింది. పాక్ విజయానికి ఏడు బంతుల్లో రెండు పరుగులు అవసరమైన స్థితిలో హ్యారిస్ ఔట్ కాగా 20వ ఓవర్ తొలిబంతికి సౌథీ వైడ్ వేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. మరుటి బంతికే సింగిల్‌తో మసూద్ పాక్‌కు విక్టరీ తెచ్చిపెట్టాడు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్‌ను పాక్ బౌలర్లు 152పరుగులకు కట్టడిచేసారు. తొలి ఓవర్‌లోనే ఫిన్ అలెన్‌ను ఆఫ్రిదీ పెవిలియన్‌కు పంపించాడు. తర్వాత కాన్వేను అద్భుతమైన త్రోద్వారా షాదాబ్‌ఖాన్ రనౌట్‌చేసాడు. గ్లెన్ ఫిలిప్స్ కూడా త్వరగానే ఔట్ అవడంతో కివీస్ 49 పరుగులకే మూడు వికెట్లుకోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలో కేన్ విలియమ్సన్ 42 బంతుల్లో 46 పరుగులుచేసాడు. డారెల్‌మిచెల్ 35 బంతుల్లో 53 నాటౌట్‌గా నిలిచా న్యూజిలాండ్‌ను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 68 పరుగులుజోడించారు. కీలకసమయంలో విలియమ్సన్ ఔట్ కావడంతో న్యూజిలాండ్ 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 152పరుగులుమాత్రమేచేసింది. ప్రపంచకప్ సెమిఫైనల్స్‌లో గతంలో పాకిస్థాన్ న్యూజిలాండ్‌మూడుసార్లు పోటీపడ్డాయి. కివీస్ ఒక్కసారి కూడా విజయం సాధించలేదు. ఇదేరికార్డును కొనసాగిస్తూ పాక్ మరోసారి సెమిఫైనల్‌లో కివీస్‌ను చిత్తుగా ఓడించింది. 1992 వరల్డ్‌కప్‌సెమిఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి పాక్ ఫైనల్‌కు చేరింది. 199లో కూడా ప్రపంచకప్‌లోనూ కివీస్‌పై గెలిచింది. 2007 టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై ఆరువికెట్ల తేడాతోగెలిచిన పాకిస్థాన్ ఫైనల్‌లో భారత్‌చేతిలో ఓడింది. ముందు సెమీస్‌ఛాన్స్ క్లిష్టంచేసుకున్న పాక్ తర్వాత మూడు మ్యాచ్‌లు గెలిచి సెమీస్‌కు వచ్చింది. చివరి లీగ్‌మ్యాచ్‌లో నెదర్లాండ్స్ చేతిలో దక్షిణాఫ్రికా ఓటమి పాకిస్థాన్‌కు కలిసొచ్చింది. ఇపుడు న్యూజిలాండ్‌పై గెలిచి ఏకంగా ఫైనల్స్‌కు చేరింది.

## కేరళలోని కోచిలో ఐపిఎల్ వేలం

### స్వదేశంలోనే వేలం నిర్వహణకు బిసిసిఐ ఆమోదం

**ముంబయి, నవంబరు 9:** ప్రతిష్టాత్మక టి20 ప్రపంచకప్ టోర్నీ చివరిదశకు చేరింది. సిడ్నీలోప్రస్తుతం తొలిసెమీఫైనల్ నడుస్తోంది. రెండో సెమీఫైనల్‌లో భారత్ ఇంగ్లండ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ ఉత్కంఠ మధ్యలోనే ఐపిఎల్ 2023కోసం వేలం సమాచారం బిసిసిఐ ప్రకటించింది. తేదీలు కూడా నిర్ణయించింది. స్వదేశంలోనే ఈ వేలం నిర్వహిస్తామని, ప్రకటించిన బిసిసిఐ బెంగళూరు, టర్కీలోని





ఇస్తాంబుల్, కేరళలోని కోచి నగరాన్ని కూడా లిస్టింగ్‌చేసింది. చివరిలో తాజాగా కేరళలోని కోచి నగరంలో బిసిసిఐ ఐపిఎల్ వేలం నిర్వహిం చేందుకు నిర్ణయించింది. వచ్చేనెల 23న కేరళలోని కోచిలో ఐపిఎల్ మినీవేలం పాటను నిర్వహించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. ప్రస్తుతం ఐపిఎల్‌లో ఆడుతున్న పది ఫ్రాంచైజీల వద్ద రూ.90నుంచి రూ.95 కోట్ల పర్సు వ్యాల్యూ మిగిలి ఉంది. ఈ మొత్తంలో కొంత ప్లేయర్లను కొనుగోలు చేస్తాయి. ఫ్రాంచైజీల వారీగాచూస్తే పంజాబ్‌కింగ్స్ రూ.3.45 కోట్లు, చెన్నై సూపర్‌కింగ్స్ 2.95 కోట్లు, ఆర్సీబీ రూ.1.55కోట్లు, రాజస్థాన్ రాయల్స్ రూ.95 లక్షలు, గుజరాత్ టైటాన్స్ రూ.15 లక్షలు,ముంబై ఇండియన్స్ రూ.10 లక్షలు, సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.10 లక్షలు, ఢిల్లీకేపిటల్స్ రూ.10 లక్షల పర్స్ నిల్వలున్నాయి. ఒక్క లక్నో సూపర్‌జెయింట్స్ పర్స్‌లోనే జీరోబ్యాలెన్స్ ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కొందరు ప్లేయర్లను వదిలేసేందుకు సిద్ధమయింది. రాణింపులేని వారిని వదిలించుకుంటామని చెపుతోంది. రోమారియో షెపర్డ్, జగదీశ్‌సుచిత్; కార్తీక్ త్యాగి, సీన్ అబ్బట్, శశాంక్‌సింగ్, ఫజహక్ ఫారూఖీ, శ్రేయాస్ గోపాల్‌ను మినీవేలంకోసం విడుదలచేస్తుందని చెపుతున్నారు. అదేసమయంలో కెప్టెన్ కేన్ విలియమ్సన్, అబ్దుల్ సమద్, ఎయిడెన్ మార్క్‌రమ్, ప్రియంగార్గ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, నికొలస్‌పూర్, అభిషేక్‌శర్మ, మార్కో జెన్‌సెన్, వాషింగ్టన్‌సుందర్, భువనేశ్వర్‌కుమార్, ఉమ్రాన్ మాల్లిక్‌లను కొనసాగిస్తోంది.

## ఐపిఎల్‌లో ఆర్సీబి తరపున ఎబిడివిలియర్స్

**బెంగళూరు, నవంబరు 9:** ఆర్సీబీ జట్టు ఫాన్స్‌కు మళ్లీ గుడ్‌న్యూస్ అందించింది ఫ్రాంచైజీ. ఐపిఎల్ 2023లో ఎబిడివిలియర్స్ ఆర్సీబి తరపున మరోసారి బరిలోకి దిగుతున్నాడు. ఆతడితో పాటు క్రిస్‌గేల్‌కూడా ఆర్సీబి తరపున ఆడుతున్నాడు. గత ఏడాదిక్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన డివిలియర్స్ ఐపిఎల్‌లోనూ ఆడలేదు. కానీ ఆర్సీబి తరపున ఏదో ఒకరూపంలో సేవలం దిస్తానని చెపుతున్న ఎబిడి తాజాగా ఆర్సీబి తరపున చివరిసారి ఆడుతున్నట్లుప్రకటించాడు. ఐపిఎల్ 2023లో చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబి ఆడే తొలిమ్యాచ్‌లో తాను మైదానంలోకి వస్తానని తనతోపాటు క్రిస్‌గేల్‌సైతం ఆడతాడని డివిలియర్స్ చెప్పాడు. ప్రస్తుతంముంబయిలో ఉన్న ఎబిడి తన యూట ట్యూఛానెల్‌లో ఈ విషయాలు ప్రస్తా వించాడు. ఆర్సీబీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. చిన్నస్వామి స్టేడి యంలో ఐపిఎల్ బరిలోకి దిగేందుకు ఆసక్తితో ఉన్నాన న్నాడు. మార్చి 2023లో ప్రత్యేక గుర్తులను అభిమానులతో పంచుకుంటానన్నాడు. కోహ్లీ డివిలియర్స్ కలిసి ఆడటాన్ని ఆర్సీబిఫాన్స్ ఎంతో ఎంజాయ్‌చేస్తారు. ఆమ్యాచ్‌తోనే డివిలియర్స్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడా అన్నది వేచి చూడాల్సిందే.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 9:** దేశీయ స్టాక్ మార్కె ట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారు కున్నాయి. అమెరికా, యుకే స్టాక్స్ ఫ్యూచర్స్ నష్టాల్లోకి జారుకోవడం మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసిం ది. యుఎస్‌లో మధ్యంతర ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి ప్రతికూలంగా



ఉండడమే దీనికి కారణంగా తెలుస్తోంది. విదేశీ ఇన్వెస్టర్ల బలమైన కొనుగోళ్లు, రూపాయి పెరగడం వంటి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ, అంతర్జాతీయ పరిణామాలు మార్కెట్లను కలవరపెట్టాయి. ఉదయం సెన్సెక్స్ 61,304.29 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 151.60 పాయింట్లు నష్ట పోయి 61,033.55 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు క్షీణించి 18,157.00 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్ కంపెనీ, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో మారకం లో రూపాయి విలువ రూ.81.42 వద్ద స్థిరపడింది. సియాట్ రెండవ త్రైమాసికంలో అను కున్న ఫలితాలు సాధించడంతో ఈ షేరు 5.46 శాతం పుంజుకొని రూ.1,705 వద్ద నిలిచింది. నైకా షేరు మాత్రం 8.13 శాతం పతనమై 1,040.10 రూపా యల వద్ద నిలిచింది.

## వాణిజ్యం

## అమెరికా భారతీయులకు 'డ్రీమ్ 11' రెడ్ కార్పెట్

**న్యూఢిల్లీ, నవంబరు 9:** వరుసగా అమెరికా లో టెక్ ఆధారిత కంపెనీ లు ఉద్యోగులను తొలగించడం చూస్తున్నాం. దీనివల్ల భారతీయులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి భారత గేమింగ్ యూనికార్న్ రెడ్ కార్పెట్ ఆఫర్ ప్రకటించింది. అమెరికా లోని ప్రముఖ కంపెనీలో పనిచూస్తూ ఉద్యో గాలు కోల్పోయిన భారతీయులు మన దేశానికి తిరిగి రావాలని డ్రీమ్ 11 సిఇఒ, సహ వ్యవస్థాపకుడు హర్ష్ జైన్ పిలుపునిచ్చారు. రానున్న దశాబ్దకాలంలో భారత్ హైటెక్ వృద్ధిని సాధించడంలో సహాయపడడంలో భాగ స్వాములు కావాలని అన్నారు. క్రంచ్‌బేస్ అంచనా ప్రకారం 2022లో ఇప్పటి వరకు అమెరికన్ కంపెనీల వల్ల దాదాపు 52వేల మంది కంటే ఎక్కువ టెక్కీలు ఉద్యోగాలకు దూరమవుతారని పేర్కొంది. ఇందుకు తీవ్రమైన ఆర్థిక మాంద్యమే కారణమని తెలిపింది. ప్రధా నంగా ట్విట్టర్, స్ట్రైప్, సేల్స్ ఫోర్స్, లిఫ్ట్, స్పాటిపై, పెలోటన్, నెట్‌ప్లిక్స్, రాబిన్ హుడ్, ఇన్‌స్టాగ్రామ్, ఉడాసిటీ, బుకింగ్‌డాట్‌కామ్, జిల్లో, లూమ్, బియాండ్‌మీట్ వంటి టెక్ కంపెనీల్లో ఈ తొలగింపులు ఎక్కువగా ఉంటా యని తెలుస్తోంది. కరోనా మహమ్మారి కారణం గా విజృంభించిన స్టార్టప్‌లు మళ్లీ కోలుకోవడం ప్రారంభించాయి. అయితే మళ్లీ మాంద్యం ప్రభావంతో ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో వ్యాపారాలను ముందుకు తీసు కెళ్లేం దుకు నిధుల సేకరణ




వాటికి కష్టతరంగా మారింది. ఇది టెక్ స్టార్టప్ స్టాక్స్‌పై కూడా కనిపిస్తోంది. ముంబై కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న డ్రీమ్ స్పోర్ట్స్ గ్రూప్ ప్రస్తుతం 8 బిలియన్ డాలర్ల కంపెనీల్లో ఒకటి. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 1.50 కోట్ల మంది వినియోగ దారులు ఉన్నాయి.

రియల్ మనీ గేమింగ్ యాప్‌లో అధికారిక జాబితాలోకి వచ్చిన తర్వాత డ్రీమ్ 11 గత అక్టోబరు 9న గూగుల్ పే స్టోర్‌లో ప్రారంభించబడింది. నవంబర్ 2 నాటికి కంపెనీ గేమింగ్ చార్టులలో అగ్రస్థానంలోకి వచ్చింది.

## ఎస్టీల రిజర్వేషన్ల మేరకు సబార్డినేట్ రూల్స్ సవరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 9:** తెలంగాణ సర్కార్ బుధవారం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డ్ ట్రైబ్(ఎస్టీ) కేటగిరీ కింద గిరిజనులకు కేటాయించిన రిజర్వేషన్ల శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతం తెలంగాణలో ఎస్టీలకు 6శాతం రిజర్వేషన్లు అమలు అవుతుండగా, తాజాగా దానిని రాష్ట్ర ప్రభుత్వం 10 శాతానికి పెంచింది. ఫలితంగా తెలంగాణలో భర్తీ అయ్యే ప్రతి పదో ఉద్యోగం ఎస్టీలకు దక్కనుంది. ఎస్టీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్లను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం... అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో సబార్డినేట్ సర్వీస్ రూల్స్ ఉన సవరించింది. అంతేకాకుండా ఉద్యోగాల భర్తీకి సంబంధించి రోస్టర్ పాయింట్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. తెలంగాణ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో మరింత మేర గిరిజనులకు లబ్ధి చేకూరనుంది.

## ఎరువుల ఫ్యాక్టరీని తెరవడాన్ని సిఎం కెసిఆర్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** గత ప్రభుత్వాల నిర్వాహకం వల్ల మూతపడిన ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించి జాతీకి అంకితమిచ్చే నిమిత్తం నవంబరు 12న వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి రామగుండం పర్యటనకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, తనకొత్త మిత్రులు సిపిఐ, సిపిఎంలతో కలిసి సమస్యలను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్ ప్రశ్నించారు. ఈ కర్మాగారం వల్ల తెలంగాణ రైతులకేకాకుండా యావత్ దేశానికి విశేష ప్రయోజనం కలుగుతుందన్నారు.

ఎరువుల ఫ్యాక్టరీపై సిఎం కెసిఆర్ మరోసారి అసత్యాలు ప్రచారంచేస్తున్నారన్నారు. కెసిఆర్ ఎన్ని అబద్దాలు చెప్పినా విజ్ఞత గత తెలంగాణ ప్రజలు నమ్మబోరని అన్నారు. కెసిఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే ఈ ఫ్యాక్టరీ మూతపడిన విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు. ఫ్యాక్టరీని తెరిపిచేందుకు ఆయన కానీ, ఆయన మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వం కానీ ఏమి చేయలేదన్నారు. నరేంద్రమోడి చొరవ తీసుకుని రూ.6500 కోట్లతో ఈ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తున్నారన్నారు.

తెలంగాణాకు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని కెసిఆర్ అంటున్నారు. 2014లో తెలంగాణ ఏర్పడే సమయానికి, రాష్ట్రంలో జాతీయ రహదారుల నిడివి 2511 కిలోమీటర్లు ఇప్పుడు 4996 కిలోమీటర్లకు పెరిగిందన్నారు. 2014-2022 కాలంలో కొత్తగా 2485 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించారన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిడివిలో 99శాతం వృద్ధి నమోదైందన్నారు. ఇంకా హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్రిస్తూ అంబర్ పేట వద్ద రూ.186.71 కోట్లతో నాలుగు లైన్ల ఫ్లైఓవర్‌ను నిర్మిస్తుందన్నారు. ఉప్పల్ నుంచి నారాపల్లి వరకు రూ.628కోట్లతో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

రైల్వేల్లోనూ తెలంగాణాకు కేంద్రం కేటాయింపులు భారీగా పెరిగాయన్నారు. 2014-19లో ప్రతి సంవత్సరం సగటను రూ.1110 కోట్ల కేటాయింపులు జరిగేవి అన్నారు. రూ.4200కోట్లఓ కేంద్రం పలు అభివృద్ధి పనులు చేపట్టిన రాష్ట్రం తన వాటాగా ఇవ్వాల్సిన రూ.699కోట్లు చెల్లించడం లేదన్నారు. 2014-21 కాలంలో రాష్ట్రంలో 177 కిలోమీటర్ల పొడవు మేర రైల్వే లైన్లు నిర్మాణం అయ్యాయన్నారు. మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణలో రూ.31,281 కోట్ల విలువల గల పలు ప్రాజెక్టులను రైల్వే శాఖ చేపట్టిందన్నారు.

# రాజకీయ కోణంలోనే మోడీ రామగుండం పర్యటన

### సిఎం కెసిఆర్‌ను పద్ధతి ప్రకారం ఆహ్వానించలేదు
### జాతీయ రహదారులను ప్రధాని ప్రకటించాలి: వినోద్‌కుమార్


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 9:** ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గానీ,రాష్ట్ర ముఖ్యమంత్రికి గానీ ప్రధాని కార్యక్రమాలపై సంప్రదింపులు జరపాలన్న పిఎంఓ అనుసరించకపోవడం బాధాకరమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం మంత్రుల నివాసంలో ఎమ్మెల్యే



రసమయి బాలకిషన్, ఎమ్మెల్యేలు బండ ప్రకాశ్, రవీందర్‌రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్ పలువురు కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని పద్ధతి ప్రకారం ఆహ్వానించకపోవడం,కావాలని నిరోధించడం ప్రధానమంత్రి నరేంద్రమోడీ,కేంద్ర సంకుచిత మనస్తత్వానికి నిదర్శమని వినోద్‌కుమార్ తప్పుపట్టారు. కేవలం రాజకీయ కోణంలో ప్రధాని నరేంద్రమోడీ రామగుండం వస్తున్నారని వినోద్ ఆక్షేపించారు.

ప్రోటోకాల్ పాటించకపోవడం ప్రధానికి ఇది కొత్తకాదని, గతంలో కరోనా సందర్భంగా భారత్ బయోటెక్ పరిశ్రమలో వ్యాక్సిన్ ఉత్పత్తి పరిశీలనకు వచ్చిన సమయంలో కూడా సిఎం కెసిఆర్‌ను నిరోధించారని ఆయన గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ ప్రధాని మోడీ కార్యక్రమానికి హాజరు కావడం లేదని కొంత మంది పనికట్టుకుని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటా(ఈక్విటీ) ఉందని, ఈ ఎరువుల కర్మాగారానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, నీటి సరఫరా చేస్తోందని వినోద్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని తిరిగి తెరిపించేందుకు టిఆర్ఎస్ ఎంపీలు,తాను కలిసి పార్లమెంట్‌లో పోరాడామని ఆయన గుర్తు చేశారు. ఇది కొత్త కర్మాగారం కాదని,మూతపడ్డ కర్మాగారం తిరిగి ఏడాది క్రితం ఉత్పత్తి ప్రారంభం అయిందని తెలిపారు. కాగా, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జాతీయ రహదారులను రామగుండం పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

భద్రాచలం-సత్తుపల్లి రైల్వేలైన్‌ను ఈనెల 12న ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితం చేయనున్నారని, అయితే ఈ రైల్వే లైన్ కోసం మొత్తం రూ. 927.94 కోట్లు వ్యయం కాగా, తెలంగాణ ప్రభుత్వం సంస్థ అయిన సింగరేణి రూ.618.55 కోట్లు ఖర్చును భరించిందని ఆయన తెలిపారు. రామగుండం నుంచి మణుగూరు వయా భూపాలపల్లి మేడారం రైల్వేలైన్‌ను ప్రధాని ప్రకటించాలని డిమాండ్ చేశారు.



## ‘హిట్ 2’ నుంచి ఉరికే ఉరికే.. సాంగ్ ప్రోమో

టాలెంటెడ్ హీరో అడివి శేష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘హిట్ 2’.. ఈచిత్రంలో ఆయన కూల్ పోలీస్ ఆఫీసర్‌గా కన్పించబోతున్నారు. శైలేష్ కొలను ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన డైరెక్షన్‌లో ఇంతకు ముందు రూపొంది ఘన విజయాన్ని సాధించిన హిట్ ది ఫస్ట్ కేస్ చిత్రానికి ఇది ఫ్రాంచైజీగా రూపొందింది. అడివి శేష్ ఇందులో కె.డి అనే పాత్రలో కన్పిస్తుంటే ఆయనకు జోడీగా ఆర్య అనే పాత్రలో మీనాక్షి చౌదరి నటించింది. ఈసినిమా డిసెంబర్ 2న వరల్డ్‌వైడ్‌గా భారీ రేంజ్‌లో విడుదల అవుతుంది.. గతవారం విడుదలైన హిట్ 2 టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు ఉరికే ఉరికే.. అనే రొమాంటిక్ సాంగ్‌తో ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు. ఈ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. తొలిసారి మేకర్స్ ఉరికే ఉరికే .. వీడియో సాంగ్‌ను విడుదల చేస్తున్నారు.. అడివి శేష్ , మీనాక్షి చౌదరి మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. కచ్చితంగా ఫుల్ సాంగ్ ట్రీట్‌లా ఉండబోతోందని తెలుస్తోంది. బ్యూటిఫుల్ విజువల్స్, దానికి తగ్గట్టు మ్యూజిక్ ఎఫెక్ట్‌ను క్రియేట్ చేస్తున్నారు.. ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించిన ఈపాటకు కృష్ణకాంత్ సాహిత్యాన్ని అ ందించారు. ఇపుడు సిద్ శ్రీరామ్ శ్రావ్యమైన గొంతు వినటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నాచురల్‌స్టార్ నాని సమర్పణలో వాల్ పోస్టరన సినిమా బ్యానర్పఐ ప్రశాంతి త్రిపురనేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

## ఆది సాయికుమార్ ‘టాప్‌గేర్’

లవ్లీ హీరోగా ఆది సాయికుమార్ టాప్‌గేర్ అంటూ తన కెరీర్‌కు టాప్‌గేర్ వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆది సాయికుమారన ఇపుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు..డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈచిత్రం ఉండనుంది.. ఈచిత్రంతో ఆది సాయికుమార్‌మరోసారి తనసత్తా చాటనున్నారు. ఆదిత్యమూవీస్ , ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అన్ని హంగులతో ఈ టాప్‌గేర్ సినిమా



రాబోతోంది.. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి శశికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నివర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఓ డిఫరెంట్ పాయింట్‌ను టచ్ చేస్తూ రూపొందిస్తున్న ఈ సినిమాలో ఆది సాయికు మార్ టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుం డటం విశేషం.. ఆయన పోషించిన ఈ రోల్ సినిమాలో కీలకం కానుం దని మేకర్స్ తెలిపారు. ఇప్ప టికే విడుదలైన టైటిల్ లుక్, ఫస్ట్‌లుక్ , 3డి మోషన్ పోస్ట ర్, దీపావళి సందర్భంగా విడుదల చేసిన రొమాంటిక్ పోస్టర్‌కు విశేష స్పందన వచ్చిన సంగతి తెలిసిందే..ఆది సాయికుమార్‌కు జంటగా రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోం ది. ఈచిత్రం డిసెంబర్30న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తాజా అప్‌డేట్ ఇచ్చారు. షూ టింగ్ పూర్తయిందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ కూడ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మా తగా, గిరిధర్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

**వైవిధ్యమైన చిత్రాలతో హీరోగా తనకో ప్రత్యేకత సంతరించుకున్నారు హీరో ఉదయ్ శంకర్.. ఆయన నటించిన తాజా చిత్రం నచ్చిది గాళ్ ఫ్రెండూ... జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రాన్ని శ్రీరామ్ ఆర్ట్స్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. దర్శకుడు గురుపవన్ రూపొందిచారు. ఈసినిమా ఈనెల 11న విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో హీరో ఉదయ్ శంకర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## ప్రతిసీన్ సర్‌ప్రైజ్ చేసేలా ఉంటుంది:



దర్శకుడు గురుపవన్ నాకు మంచి మిత్రుడు. ఆయన రూపొందించి తొలిసినిమా ఇదే మా కథ చూసి ఫోన్‌చేశాను.. గురు సినిమాలో నువ్వు చెప్పాలనుకున్నది చూపిం చావు.. నువ్వు సినిమా ను తెరకెక్కించిన తీరు బాగుందన్నాను. థ్రిల్లర్‌తో సాగే ఒక మంచి లవ్‌స్టోరీ చేయాలనే ఆలోచన నాలో ఉండేది.. ఈ విషయాన్ని గురు పవన్‌కు చెబితే తనో కథ తయారు చేసుకున్నారు. నాలుగేళ్ల క్రితమే ఈ కథను నాకు చెప్పారు.. మేం సినిమా చేసే టైమ్‌కు అది మరింత మెరుగైన స్క్రిప్టుగా తయారుచేశారు. ఓటిటిలు వచ్చాక ఆడియెన్స్ అప్‌డేట్ అయ్యారు కదా.. వారికి కూడ నచ్చేలా తీర్చిదిద్దారాయన. సూర్యోదయం, సూర్యాస్తమయం మధ్య 12 గంటలోల జరిగే కథ ఇది. ఉదయం 5 గంటలకు మొదలై..సాయంత్రం 6 గంటలకు పూర్తవుతుంది.. దేశ భద్రతలకు సంబంధించిన ఒక సోషల్ ఇష్యూ కూడ ఇందులో చర్చించాం. విశాఖలో అవుట్‌డోర్‌లోనే 95శాతం షూటింగ్ చేశాం.. ఈచిత్రంలో రాజారాం అనే పాత్రలో నటించాను.. అతనో అమ్మాయిని ప్రేమి స్తాడు.. ఆమె వెంట పడతాడు.. వీళ్ల ప్రేమ కథ ఇలా సాగుతుంటే.. వాళ్లిద్దరికీ తెలియని ఓ ప్రమాదం వారిని వెంటాడుతుంది.. అది ప్రేక్షకులకు తెలుస్తుంది.. నాయిక పాత్రలో జెన్నిఫర్ఇమ్మాన్యుయేల్ చాలాబాగా నటించింది. ఈసినిమాలో ఇఫ్ ఐ డై అనే ఒక యాప్ గురించి చర్చించాం... యుద్ధ సమయంలో సైనికులు తాము చనిపోతున్న పరిస్థితు ల్లో దేశ భద్రతకు సంబంధించిన రహస్యాలను లేదా ముఖ్య విషయాలను ఉన్నతాధికారులకు, నాయకులకు పంపించేలా ఒక వాచ్ డిజైన్ చేశారు. ఆ వాచ్‌లో ఈ యాప్ ఉంటుంది.. ఇది నిజంగానే ప్రయోగదశలో ఉన్న యాప్.. మరో రెండు మూడేళ్లఓల ఇది అందుబాటులోకి రావచ్చు. ఈ యాప్ పేథ్యంగానే కథ సాగుతుంది.. ద్వితీయార్థంలో అనేక మలుపులు వస్తాయి. ప్రతిసీన్ మరో దానితో కనెక్ట్ అయి ఉం టుంది. ఒక్కటి చూడకున్నా.. ఇక్కడ ఏం జరిగింది అని అన్పిస్తుంది.. షేర్‌మార్కెట్ గురించిన పాత్రలు సన్నివేశాలుంటాయి..యాక్షన్, థ్రిల్లర్, హ్యూమర్ వంటి అంశాలను ఇష్టపడతాను.. రొమాంటిక్ సీన్స్ చేయటానికి ఇబ్బంది పడుతుంటా.. ఒక పూటలో జరిగే కథ కాబట్టి సినిమా మొత్తం ఒకటే కాస్ట్యూమ్స్ లో కన్పిస్తాను.. హీరోకి ఒకఫాంటసీ సాంగ్ ఉంటుంది.. దీన్ని గోవాలో చిత్రీకరించాం.. ఈ పాట ఎక్కడా అసభ్యత లేకుండా శృంగారభరితంగా ఉంటుంది. నటుడు మధునందన్ సోదరుడు మోహన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నా. సంక్రాంతికి ఆ చిత్రాన్ని ప్రారంభిస్తాం.. ఈసినిమా కూడ థ్రిల్లర్‌తో కూడిన ప్రేమ కథతో తెరకెక్కిస్తాం.

## సమంత చేయటంతో యాక్షన్ ఎలివేట్

**సమంత టైటిల్ పాత్రలో నటించిన చిత్రం ‘యశోద’.. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. ఈ శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతోంది.. ఈసందర్భంగా దర్శక ద్వయం హరి, హరీష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



**మీరు తమిళంలో ఓరు ఇరవు, అంబులి, జంబులింగం సినిమాలు తీశారు.. ఐడియాస్, మేకింగ్ పరంగా కొత్తగా ఉంటాయి. ఎక్స్‌పరిమెంట్స్ కూడ. స్కేల్ పరంగా చూస్తే యశోద పెద్ద సినిమా దీని గురించి?**

స్కిల్ పరంగా చూస్తే చాలా డిఫరెన్స్ ఉంది. ఛాలెంజ్ పరంగా అయితే సేమ్.. మా తొలి సినిమా ఒరు ఇరవు లో హీరో హీరోయిన్లు ఉండరు. చూసే ప్రేక్షకులే హీరో,. అది పాయింట్ ఆఫ్ మూవీ కావటంతో డిఫరెంట్ ఛాలెంజ్ ఫేస్ చేశాం.. హరీష్ ఫాదర్ ఆ సినిమాకు నిర్మాత. యశోద విషయానికొస్తే, భారీ స్కేల్ చేశాం. కంటెంట్ పరంగా ఛాలెంజెస్ ఈసినిమాకు ఉన్నాయి.. కథా పరంగా ఎపుడూ కొత్త పాయింట్ చెప్పాలనేది మా ఉద్దేశ్యం.. కంటెంట్ ఎలా చెబుతున్నామనేది ముఖ్యం. ఇటువంటి కథకు అంత బడ్జెట్ అవసరం కదా.. సమంత ఇతర తారాగణం, సాంకేతిక నిపుణులు వచ్చినపుడు ఆటోమేటిక్‌గా పెరుగుతుంది..

**ఈసినిమాను మూడు నాలుగు కోట్లతో తీయాలనుకుంటే. బడ్జెట్ పెంచానని నిర్మాత చెప్పారుకదా.. రిస్కఅన్పించలేదా?**

తక్కువ నిర్మాణ వ్యయంలో సినిమా తీసేలా ఒక వెర్షన్ రెడీ చేశాం.. మేం స్క్రిప్టు రాసేటపుడు సమంత గారిని దృష్టిలో పెట్టుకుని రాశాం.. ఆవిడతో చేస్తామో? లేదో? తెలియదు.. అందుకని, తక్కువ బడ్జెట్‌లో చేసేలా రాసుకున్నాం.. శివలెంక కృష్ణప్రసాద్‌గారికి చెప్పినపుడు భారీస్థాయిలో ఎందుకు చేయకూడదు? అని అడిగారు. కంటెంట్ బావుంది గ్లోబల్ రీచ్ ఉంటుంది.. ఐదు భాషల్లో పాన్‌ఇండియా సినిమాగా చేద్దాం..అన్నారు. స్టార్ కాస్ట్ ఉన్నపుడు అలా చేయటం సాధ్యంఅవుతుంది.. సమంత గారిని కలిసిన తర్వాత భారీ స్కిల్ చేయాలనుకున్నాం.. మేం ఇద్దరం కలిసి డిస్కస్ చేసుకుని కథ రాశం.. కంటెంట్ విషయానికొస్తే ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. పాన్ ఇండియా కాదు, పాన్ వరల్డ్‌లో ప్రేక్షకులకు కూడ కొత్తగా ఉంటుంది.. టెక్నికల్ పరంగా కమర్షియల్ సినిమాగా ఉంటుంది. వాస్తవ ఘటనల ఆధారంగా స్క్రిప్టు రాశారని సమంత చెప్పారు..

**ఇపుడు సరోగసీ పై ఎక్కువ చర్చ జరుగుతోంది.. స్క్రిప్టు రాసేటపుడు మీరేం ఆలోచించారు?**

సరోగసీ మెయిన్ స్టోరీ కాదు.. కథలో అదొక భాగమంతే.. అందుకే ఓపెన్‌గా చెప్పేశాం. సరోగసీ కంటే కథలో ఇంకా ఉంది.. వార్తల్లో చూసిన , చదివిన విషయాల ఆధారంగా స్క్రిప్టు రాశాం.. సినిమాచూసినపుడుక మీరు షాక్ అవుతారు.

**‘యశోద’ ఐడియా ఎవరిది?**

హరీష్ న్యూస్ చూసి దీనిపైమనం ఏమైనా చేద్దామా? అని అడిగారు మేం కలిసి స్క్రిప్టు డెవలప్ చేశాం.. కరోనా లాక్‌డౌన్‌లో చాలా టైమ్ లభించింది.. అపుడు ఇదంతా జరిగింది.

**ఇంటర్నేషనల్ సినిమా ఇన్స్పిరేషన్ ఏమైనా ఉందా?**

లేదు.. నో మూవీ రిఫరెన్స్. ఓన్లీ న్యూస్ రిఫరెన్స్..ప్రపంచంలో మన చుట్టూ ఏం జరుగుతుందో ఎవరికీ ఐడియా లేదు. కథను

**చెప్పటంలోమీకు ఛాలెంజింగ్ అన్పించిన విషయాలు ఏంటి?**

న్యూస్ చూసి స్క్రిప్టు డెవలప్ చేసిన తర్వాత సస్పెన్న ఎలిమెంట్స్ యాడ్ చేశాం.. ఆ తర్వాత స్క్రిప్టు మరింత ఇంట్రెస్టిగా మారింది.. నెక్ట్స్ ఏం జరుగుతుంది? అనే టెన్షన్ ప్రేక్షకుల్లో ఉంటుంది.

**తమిళంలో కాకుండా తెలుగులో ఎందుకు చేయాలనుకుంటున్నారు?**

తెలుగు చేయటానికి కారణం మా ఫ్రెండ్.. ఈ సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సెంథిల్‌గారు. ఫస్ట్‌వెర్షన్ రెడీచేస్తున్న సమయంలో ఆయన ప్రొడ్యూస్ చేయాలనుకున్నారు.. ఫస్ట్‌వెర్షన్ విన్నాక ఓపీనియన్ కోసం కృష్ణప్రసాద్‌గారికి ఫోనులో నేరేషన్ ఇచ్చారు. ఎస్పీబాలు గారి అంత్యక్రియలకు ఆయన చెన్నై వచ్చినపుడు మేం కలిశాం.. మా అందరికీ ఒకే అయితే ప్రొడ్యూస్ చేయాలనకుంటున్నట్టు తెలిపారు. ఈ కథ భారీస్థాయిలో తీసే బాగుంటుందని సెంథిళ్ ఒకే అన్నారు. ఆయన తన స్వార్థం చూసుకోకుండా కథ గురించి ఆలోచించారు. కృష్ణప్రసాద్‌గారు పాన్‌ఇండియా స్థాయిలో భారీగా తీద్దామని చెప్పటంతో అందకు తగ్గట్టు కథ రెడీ చేసి సమంతగారికి చెప్పాం.

**సమంతతో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది? సెట్స్‌లో ఆవిడ ఎలా ఉంటారు?**

ఎంత పెద్ద ఎమోషనల్ సీన్ అయినా సరే రెండు నిమిషాల సమయం అడుగుతారు. సెట్ అంతా సైలెన్స్ అయ్యాక ఈజీగా చేసేస్తారు.. గ్లిజరిన్ కూడ వాడరు. మేం ఏం కోరుకున్నామో.. అది ఈజీగా ఇచ్చేసేవారు. ప్రతి 20 నిమిషాలకు సినిమాలో ఒక మూవ్ ఉంటుంది.. సినిమా నెక్ట్స్‌లెవల్‌కు వెళుతుంది.. సర్‌ప్రైజ్‌లు షాకిస్తాయి.. మేం చేసిన సినిమాల్లో ఎమోషనల్ సీన్ ఇది.. మహిళలు మాతృత్వం గురించి చెప్పాం.. సినిమాలో డిఫరెంట్ షేడ్స్ ఉన్నాయి. ఆవిడ చాలా బాగా చేశారు.. మీకు ఒకేనా ?వన్‌మోర్ కావాలా? అని అడిగేవారు.

**సమంత హెల్త్ కండిషన్ వల్ల షూటింగ్ చేయటం ఇబ్బంది అయ్యిందా?**

పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరిగేటపుడు మాకు ఆ విషయం తెలిసింది. ఆవిడ వల్ల ఎపుడూ షూటింగ్ డిస్టర్బ్‌కాలేదు.. ఒక స్టంట్ సీన్ అద్భుతంగా చేశారు. ఆ రోజు సాయంత్రం ప్యాకప్ చెప్పేటపుడు ఆవిడకు జ్వరం ఉందని తెలిసింది.. ఆవిడకు వర్క్ అంటే అంత డెడికేషన్.. తన వల్ల ఎవరూ ఇబ్బంది పడకూడదని కోరుకుంటారు.. యానిక్ బెన్ రెండు, వెంకట్ మాస్టర్ మూడు స్టంట్ సీన్స్‌చేశారు..

**యాక్షన్ సీన్స్ ముందే రాసుకున్నారా? లేదంటే ఫ్యామిలీ మ్యాన్2 చూశాక రాశారా?**

మేం స్క్రిప్టు రాసినపుడు యాక్షన్ సీన్స్ ఉన్నాయి. సమంతగారు ఉండటంతో అవి ఎలివేట్ అయ్యాయి..

**సరోగసీ మీద చాలా సినిమాలు వచ్చాయి.. ఇందులో కొత్తదనం ఏంటి? మెడికల్ మాఫియా కూడ ఉంటుందా?**

మెడికల్ మాఫియా తరహా సినిమా అనుకోవచ్చు.. సరోగసీ మీద చాలా సినిమాలు వచ్చాయి.. ఇపుడు ఆ టాపిక్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. మాకు అది సర్‌ప్రైజింగ్‌గా ఉంది. లాక్‌డౌన్‌లో చాలా మంది పేద మహిళలు డబ్బుల కోసం తమ గర్భాన్నా సరోగసీకి ఇచ్చారు. ట్విన్స్ పుడితే వాళ్లకు ఎక్కువ డబ్బులు వస్తాయి.. దానికి కూడ వాళ్ల ఒకే అనేవారు.

**సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్ కోసం భారీ సెట్ వేశారని తెలిసింది. ఎందుకు?**

‘ఈవా’ అని సరోగసీ ఫెర్టిలిటీ సెంటర్‌కు పేరుపెట్టాం. ఆ పేరు ఎందకు పెట్టామో సినిమా చూస్తే అర్థమవుతుంది.. ఆ సెంటర్ గ్రాండ్‌గా ఉండాలని ఊహించుకున్నాం.. దానికోసం హైదరాబాద్ సిటీలో స్టార్ హోటల్స్ అన్నీ చూశాం.. మాకు షూటింగ్ చేయటానికి కొంచెం ఫ్రీడమ్‌కావాలి.. స్టార్ హోటల్స్ అంటే రిస్ట్రిక్షన్స్ ఉంటాయి. అపుడు నిర్మాతను అడిగితే సెట్ వేద్దామన్నారు. ఆర్ట్‌డైరెక్టర్ అశోక్‌గారితో జురాసిక్ పార్క్‌లా ఉండాలని చెప్పాం.. ఆయన అద్భుతమైన స్కెచ్ ఇచ్చారు. కృష్ణప్రసాద్‌గారు ఖర్చువిషయంలో రాజీ పడలేదు. పాన్‌ఇండియా కాబట్టి అన్ని రాష్ట్రాల ప్రజలు కనెక్ట్ అయ్యేలా ఉండాలనుకున్నాం.

**మెజారిటీ షూటింగ్ ఎక్కడ చేశారు?**

నానక్‌రామ్ గూడాలో సెట్స్‌వేశాం.. సినిమాలో మొత్తం 30,40 సెట్స్ ఉంటాయి.

**నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ గురించి?**


కథకు ఏం కావాలో అది ఇవ్వటమే కాదు. తెలుగు, తమిళం తెలిసినవాళ్లను ఎంపిక చేశారు. మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. మణిశర్మ , మార్తాండ్ కె.వెంకటేష్, సుకుమార్, ప్రతి ఒక్కరూ వంద, రెండొందల సినిమాలు చేశారు మణిశర్మగారు మాక ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు.క్రియేటివ్ డైరెక్టర్ హేమాంబర్‌శాస్త్రిగారు (బుల్లిగారు)మాకు ఎంతో సపోర్ట్ చేశారు.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

ఎమోషన్‌తో కూడి థ్రిల్లర్ యశోద.. అని చెప్పొచ్చు. సినిమా మొత్తం చూశాక మాకు అదే అన్పించింది. ఈ విషయంలో రాజమౌళిగారు మాకు ఇన్స్పిరేషన్.. ఆయన ప్రతిసన్నివేశంలో ఎమోషన్ ఉండాలని చెబుతారు.

**శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో మరో సినిమా చేస్తున్నారని విన్నాం...**

ఆయనతో సినిమా ఉంది.. మేం కొంచెం టైం అడిగాం.. స్టోరీ ఐడియాస్ ఉన్నాయి.




న్యూ ఫొటోలుక్
రీతూ వర్మ

## దిల్‌రాజు రిలీజ్ చేస్తున్న ‘మసూద’

విజయవంతమైన బ్లాక్‌బస్టర్ చిత్రాల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపొందిన మూడోన చిత్రం మసూద.. హారర్, డ్రామా ఎంటర్‌టైనర్గ్గఆ తెరకెక్కిన ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. రాహుల్ యాదవ్ నక్కా నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేస్తున్నారు. ఈ విషయం తెలిపేందుకు




బుధవారం హైదరా బాద్‌లో మీడియాతో మాట్లాడారు. నిర్మా త దిల్‌రాజు, చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడారు. దిల్‌రాజు మాట్లా డుతూ, రాహుల్ యాదవ్ ఇంతకు ముందు తీసిన రెండు సినిమాలకు నేను అభిమానిని అన్నారు. కొత్త నిర్మాత మల్లీరావా తో గౌతమ్‌న పరిచయం చేశాడని అన్నారు. తర్వాత ఏజంట్ సాయిశ్రీనివాస ఆత్రేయతో స్వరూప్‌ను దర్శకుడిగా, నవీన్ పోలిశెట్టిని హీరోగా పరిచయంచేశాడని అన్నారు. ఆ రెండు చిత్రాలకు నేను అభిమానిని అని అన్నారు. రాహుల్ అభి రుచిగల నిర్మాత అన్నారు. ఆయన నిర్మించి మసూద చిత్రాన్ని మా ఎస్‌విసి ద్వారా రిలీజ్ చేయబో తున్నామని అన్నారు. నవంబర్ 18న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో హీరో తిరువీర్, హీరోయిన్ కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, సంగీత దర్శకుడు ప్రశాంత్, సినిమాటోగ్రాఫర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్గెస్ట్ బయోపిక్ ఆఫ్ ఇండియా ‘విజయానంద్’



కృషి ఉంటే మనుషుల ఋషులవుతారు. మహా పురుషులవుతారు. అని చెప్పే ఇన్స్పిరేషన్ పర్సనాలిటీస్ చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో విజయ్ శంకేశ్వర్ ఒకరు. ఆయన జీవన ప్రయాణం సాధించిన విజయాలను గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే..సామాన్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించి ఓ పెద్ద లాజిస్టిక్ కంపెనీకి అధినేతగా ఎదిగి ఎందరికో ఆదర్శప్రా యుడిగా నిలిచారాయన. ఆయన జీవితాన్ని విజయానంద్.. అనే సినిమాగా రూపొందిస్తున్నారు ..ఇండియాలో వన్ ఆఫ్‌ది బిగ్గెస్ట్ బయోపిక్‌గా ప్రేక్షకులను సినిమా అలరించనుంది.. దేశంలో అతిపెద్ద లాజిస్టిక్ కంపెనీల్లో ఒకటైన వీఆర్‌ఎల్‌కు సంబంధించి వీఆర్‌ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఇప్పటికే లాజిస్టిక్ రంగంతోపాటు మీడియా సహా పలు రంగాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకుంది.. ఇపుడు విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్ బ్యానర్‌లో సినీరంగలోకి అడుగుపెడు తున్నారు.. ఈ బ్యానర్‌లో రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ విజయానంద్.. డిసెంబర్ 9న భారీస్థాయిలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతోంది.. ఆనంద్ శంకేశ్వర్ సమర్పణలో విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిషికా శర్మ దర్శకత్వంలో ఆనంద్ శంకేశ్వర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ శంకేశ్వర్ పాత్రలో నిహాల్ నటించారు.. అనంత్‌నాగ్, వినయ ప్రసాద్, వి.రవిచంద్రన్, ప్రకాష్ బెలవాడి, అనీష్ కురివిల్లా తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# మిమ్మల్ని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దుతా..

'మిమ్మల్ని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దుతా.. అందుకు ఫీజు అవసరం లేదు. మీరు మరో మహిళలని వ్యాపార వేత్తగా మార్చితే చాలు'.. అరె ఇదేదో చిరంజీవి సినిమా డైలాగ్‌లా ఉందే అనుకుంటు న్నారా? తృప్తి ఈ పద పద్ధతిలోనే 10 వేలమంది మహిళలతో నెట్‌వర్క్‌ని ఏర్పరిచి రికార్డు సృష్టించారు. మెంటారింగ్, పెట్టుబడులూ అందిస్తూ మహిళా వ్యాపారవేత్తలకు అండగా నిలుస్తున్నారు..

ఆ రోజు ప్రఖ్యాత శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. అంతటా సందడే. ఆ చిరు నవ్వులు, ఆత్మీయ పలకరింపులని

తీసుకెళ్లాలనుకున్నారు అదే కాలేజీలో సిఎ చదివి, ప్రైస్ వాటర్‌హౌస్ కూపర్స్‌లో ఉద్యోగం చేస్తున్న తృప్తి సింఘాల్ సోమాని. '100 ఉమెన్ ఫేసెస్ ఆఫ్ ఎస్సార్‌సిసి' అంటూ నెట్‌వర్క్‌ని ఏర్పరిచి స్నేహితురాళ్లని ఆహ్వానించారు. పట్టుమని 20 మంది కూడా చేరలేదు. 'ఆసియాలోనే పేరున్న కాలేజీలో చదువుకున్నా.. ఎందుకు చొరవ చూపడం లేదు? ఈ ప్రశ్న నన్ను వేధించింది. చాలా మందితో మాట్లాడాక విషయం అర్థమైంది. ఆడవాళ్ల సామర్థ్యంపై సహజంగానే చిన్ని చూపు. 'వీళ్లు సాధించగలరా?' అనే అపనమ్మకం పై అధికారుల్లో ఉంటుంది. దాంతో మనమూ 'అవును మన వల్ల కాదులేదు అని వెనకడుగు వేస్తాం. దీన్నే 'గోలెమ్ ఎఫెక్ట్' అంటారు. ఈ నైరాశ్యాన్ని తొలగించి స్త్రీలలో ఉత్సాహాన్ని తీసుకు రావాలనుకున్నా. '100 ఉమెన్ ఫేసెస్' పేరుతో కొత్త నెట్‌వర్క్‌కి శ్రీకారం చుట్టా' అనే తృప్తి పుట్టింది బరేలీలో. 'అక్కడ మా ఇల్లు పెద్ద సంస్థానంలా ఉండేది. ఆ ఇంట్లో ఒకచోటి నుంచి మరొక చోటికి సైకిల్ మీద రావొచ్చు. తర్వాత నా పరిస్థితి మారిపోయింది. గుడ్‌గావ్‌లోని అత్తయ్య ఇంటి నుంచి బస్సులు, రైళ్లు మారి ఢిల్లీ ఎస్సార్‌సిసి కాలేజీకి వచ్చేదాన్ని. ఈ ప్రయాణం లోకజ్ఞానాన్ని నేర్పింది. ఆడవాళ్ల ఇక్కట్లనూ తెలిపింది. తర్వాత ప్రైస్‌వాటర్ కూపర్స్‌లో చేరాను. అంతలో హఠాత్తుగా నాన్న చనిపోయారు. కుటుంబ వ్యాపారాన్ని నేనే చేపట్టాల్సి వచ్చింది. దేశంలోని ప్రముఖ సంస్థలకు సిఎ సేవలు అందిస్తుంటాం. ఇందులో 200 మంది ఉద్యోగులున్నారు. ఈ సంస్థ నిర్వహణలోనే ఎన్నో ఎత్తుపల్లాలని చూశా. ఆ అనుభవమే ఈ నెట్‌వర్క్‌కి ఉపయోగపడింది' అంటారు తృప్తి.

**ఆలోచనలు ఆచరణలోకి...** నెట్‌వర్క్ ఒక్కటే సరిపోదు. వాళ్ల మనసులో ఆలోచనలని ఓపిగ్గా వెలికి తీయాలి. వ్యాపారానికి ఏవి పనికొస్తాయో తెలుసుకోవాలి. నిపుణులతో మాట్లాడించాలి. సమాచారం తెలుసు కోవాలి. పెట్టుబడులు సంపాదించుకోవాలి. అదే కదా అసలైన ఇంధనం. ఇవన్నీ జరగాలంటే మెరికల్లాంటి మెంటార్లు కావాలి. ఇందుకోసమే 'ఉమెన్నోవేటర్' సంస్థను స్థాపించా. సాధారణ సంస్థగానే ప్రారంభమైనా.. మెల్లగా అంతర్జాతీయ స్థాయి ఇంక్యుబేటర్‌గా తీర్చిదిద్దా. ప్రస్తుతం ఇది 50 నగరాల్లో విస్తరించింది. 10 వేలమంది ఇందులో సభ్యులు. వీళ్లలో చాలామంది పెట్టుబడులూ అందుకున్నారు. గత ఏడాది 100 నిమిషాల్లో.. 100 మంది వ్యాపార ఆలోచనలు చెప్పి రికార్డుల్లోకి ఎక్కారు. ఇదంతా నా గొప్పతనం కాదు పరస్పర సహకారం వల్లేనే సాధ్యమైంది. నెట్‌వర్క్‌లోకి చేరడానికి ఫీజు అవసరలేదు. మీ మరో మహిళకి మెంటార్‌గా ఉండండి చాలు అన్నా. ఈ ఆలోచన బాగా పనిచేసింది. ఒకరికొకరు అందిపుచ్చుకున్నారు. నేనూ స్వయంగా కొంత మందికి ఫండింగ్ ఇచ్చాను' అనే తృప్తి మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ అంత్రప్రెన్యూర్‌షిప్ విభాగానికి చైర్‌పర్సన్‌గానూ వ్యవహరించారు. ❑

## చెలి చిట్కా

లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే



వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.

# పెరిగే పిల్లలకు ప్రొబయోటిక్స్..

**చిన్నారులకు అనారోగ్యాలు దరిచేరకుండా ఉండాలంటే ప్రొబయోటిక్స్ ఉన్న పదార్థాలను అందిస్తే మంచిదంటున్నారు ఆహార నిపుణులు. ఇవి పిల్లలకు నిండైన ఆరోగ్యాన్ని అందించడమే కాకుండా మెదడు అభివృద్ధిలోనూ తోడ్పడతాయని పలు అధ్యయనాలు కూడా తేల్చాయి.**



కడుపులో నొప్పి, అతిసారం సహా ఇన్ఫెక్షన్లు, అజీర్తి వంటి వాటికి ఉపశమనం కలిగించే ఔషధ గుణాలు ప్రొబయోటిక్స్‌లో పుష్కలం. ఇవి ఆహారాన్ని తేలికగా జీర్ణమయ్యేలా చేసి.. చెడు బ్యాక్టీరియాను నివారిస్తాయి. ఆహారం నుంచి విటమిన్లను శరీరానికి అందేలా చేస్తాయి. మెదడును ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేలా చేస్తాయి. అధిక బరువును దూరంగా ఉంచుతాయి. వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణాశయ పనితీరును మెరుగు పరుస్తుంటాయి. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. శ్వాస సమస్యలను రానీయవు.

**ఆహారంగా..** చిన్నారుల ఎదుగుదల్లో అత్యంత ముఖ్యపాత్ర వహించే ప్రొబయోటిక్స్‌ను రోజూ అందించాలి. అందుకు మజ్జిగ, పెరుగు వెన్న వంటివి ఆహారంలో ఉండాలి. బార్లీ, గోధుమ, ఓట్స్ వంటి ధాన్యాలు, ఆకుకూరలు, క్యాబేజీ, సోయా ఉత్పత్తులు అందిస్తే మంచిది.

కీర దోసను చక్రాల్లా కోసం ఉప్పు నీటిలో నాననిచ్చి పిల్లలతో తినిపిస్తే మంచిది. లాక్టిక్ యాసిడ్ ఉన్న ఈ నానిన కీరదోస ముక్కల నుంచి ప్రొబయోటిక్స్ అందుతాయి. మంచి నీటికి బదులుగా పల్చని మజ్జిగ తరచూ ఇవ్వొచ్చు. పులిసిన మజ్జిగ కలిపిన దోశలు చిన్నారులకు మంచిది. సోయాబీన్స్‌ను పులియబెట్టి తయారు చేసే టెంపెలో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. వీటి ద్వారా ప్రొబయోటిక్స్‌తోపాటు ఇనుము, జింక్ వంటివీ అందుతాయి. పులియబెట్టిన పదార్థాలను పిల్లలకు ఏదో ఒక రూపంలో రోజూ తినిపించాలి. ఆసక్తి చూఇపంచకపోతే, కప్పు పెరుగులో తాజా పండ్ల ముక్కలు, చెంచా తేనె కలిపి అందిస్తే మంచిది. ❑

# పప్పుల పొడి



**కావలసినవి ...** ఎండు మిర్చి-30. కొబ్బరి తురుము: 4, టీస్పూన్లు ఉప్పు : తగినంత, చింతపండు: టేబుల్‌స్పూను, సెనగపప్పు-2, టేబుల్‌స్పూన్లు, పెసరపప్పు, -2 టేబుల్‌స్పూన్లు, మినపప్పు:2 టేబుల్‌స్పూన్లు, పంచదార: టీస్పూను, నెయ్యి: 2 టీస్పూన్లు, కరివేపాకు : కొద్దిగా.

**తయారు చేసే విధానం...** బాణలిలో ఎండుమిర్చి, కొబ్బరి వేసి ఐదు నిమిషాలు వేయించిన పక్కన ఉంచాలి. తరువాత సెనగపప్పు, పెసర పప్పు, మినప్పప్పు వేసి వేయించి చల్లార నివ్వాలి. ఇప్పుడు ఇవన్నీ కలిపి మెత్తగా పొడి చేయాలి. బాణలిలో నెయ్యివేసి కాగాక కరివేపాకు వేసి వేయించి పొడిలో కలిపి నిల్వ చేయాలి. ❑





# చిన్నారులకు వెచ్చగా..

చలిగాలుల ప్రభావం చిన్నారులపై పడకుండా ఉండటానికి వచ్చేశాయి పాన్‌ఖో డిజైన్ దుస్తులు. ఆఫ్‌స్లీవ్స, ఫుల్‌స్లీవ్స్‌తో భుజాలచుట్టూ కప్పినట్లుగా ఉండి.. వెచ్చదనాన్ని అందిస్తాయి. ఊలు, కాటన్‌తో వర్ణభరితంగా రూపొందించిన ఈ మోడల్స్‌లో మీ బుజ్జాయిలు చలికాలాన్నీ.. వెచ్చగా గడిపేస్తారు.










# లక్ష్యం ఉంటే సరిపోదు..

అమ్మాయిలు ఉద్యోగంలో చేరినప్పుడు నిర్ణీత సమయంలో ఉన్నతస్థాయికి చేరకోవాలని అనుకుంటారు. ఏళ్లు గడుస్తున్నా.. ఫలితం శూన్యమే. లక్ష్యం ఉంటే సరిపోదంటున్నారు నిపుణులు. కృషి, దానికి సరైన మార్గం ఎంచుకుంటేనే గమ్యాన్ని చేరగలరని చెబుతున్నారు.

కలలు కని లక్ష్యాలను చేరుకునే వారు ప్రపంచంలో ఎనిమిది శాతం మాత్రమే అని ఓ అధ్యయనంలో తేలింది. ఆ 8 శాతంలో ఉండాలంటే కొత్త మార్గాన్ని అన్వేషించాలి. అది సరైనదై ఉండాలి. లేదంటే ఆ వైఫల్యం ఆత్మన్యూనతగా మారుతుంది. అలాకాక లక్ష్యాన్ని అందుకుంటే ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. దీన్ని పొందాలంటే ముందుగా ఆ లక్ష్యం ఎందుకంత ముఖ్యమో ఆలోచించాలి. దాంతో జీవితంలో మరెన్ని విజయాలు సాధించగలమో అవగాహన ఉండాలి. కుటుంబ, సామాజికపరంగా ఎటువంటి గుర్తింపు వస్తుంది దీనివల్ల ప్రయోజనాలు, మనోశక్తితో జీవితాన్ని కావలసినట్లు ఎలా తీర్చిదిద్దుకోవచ్చు అనేవీ తెలుసుకోవాలి. ఇవన్నీ పట్టుదలను పెంచి ముందడుగు వేసేలా చేస్తాయి.



**ప్రాముఖ్యత..** జీవిత లక్ష్యానికి ఎక్కువగా ప్రాముఖ్యత, ప్రాధాన్యత నివ్వాలి. రోజూ దానికి దగ్గరగా జరుగుతున్నామా లేదా గుర్తించాలి. సమయం వృథా కాకుండా, వినియోగించుకొనేలా నిబద్ధతగా ప్రణాళిక వేయాలి. లేదంటే గడిచిన క్షణం తిరిగి రాదు. దాని వల్ల బాధపడి ప్రయోజనం ఉండదు. అవసరమైతే మార్గాన్ని మార్చి కృషి చేస్తే దక్కే చిన్న ఫలితం కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మరొక అడుగు వేయడానికి ప్రోత్సాహంగా మారుతుంది. కొత్త మార్గాలు కూడా తెలుస్తాయి. లక్ష్యసాధనలో అడ్డంకులు వస్తేనే దాని విలువ మరింత పెరుగుతుంది. కష్టాలెందురయ్యాయని అక్కడితో వదిలేయకుండా ప్రయత్నం చేస్తూనే ఉండాలి. ఇందు కోసం మనలోని శక్తిని మనమే గుర్తించి వినియోగించుకోగలిగితే చాలు. ఎటువంటి లక్ష్యమైనా సాధించొచ్చు. ❑

# ఇద్దరికీ చికిత్స తప్పనిసరి


## వ్యథ

**ప్రశ్న:** మాకు ఇద్దరు ఆడపిల్లలు. ఇద్దరూ ఇప్పుడు తమ భర్తలను వదిలేసి పుట్టింటికి చేరారు. పెద్దమ్మాయి పదేళ్ళపాటు కాపురం చేసి భర్త శాడిజాన్ని భరించలేక మా ఇంటికి వచ్చింది. చిన్నమ్మాయి పెళ్లయిన మూడు నెలలకే అతన్ని భర్తగా స్వీకరించలేనంటూ వచ్చేసింది. తాను చిన్నప్పుడే ఒక సినిమా హీరోకు మనసు ఇచ్చేశానని అంటున్నది. అతని ఫొటో పర్సులో పెట్టుకుని ఆరాధిస్తున్నది. ఇద్దరి పరిస్థితులు పరిశీలించి తగిన పరిష్కారమార్గాలు చూపండి. పెద్దమ్మాయి వయస్సు 32 యేళ్ళు. డిగ్రీ చదివింది. మాకు తెలిసిన కుటుంబానికి చెందిన అబ్బాయికి ఇచ్చి పెళ్లి చేశాము. అతను కూడా డిగ్రీ వరకు చదివి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. కొంత పలుకుబడి, పరిచయాలు ఉన్నాయి. అయితే అతనికి తాగుడు అలవాటు కూడా ఉంది. ఎక్కడెక్కడో తిరిగి అర్థరాత్రి ఇంటికి వస్తుంటాడు. వచ్చేటప్పుడు బాగా తాగిపడుతూ, లేస్తూ తూలుతూ వస్తాడు. రాగానే భార్యను బూతులు తిట్టడం, కొట్టడం చేస్తుంటాడు. పెళ్ళయిన వారానికే అతని వికృతరూపం అర్థమయ్యింది. అయినా కట్టుకున్నాక తప్పదు కదా అంటూ సర్దుకుని కాపురం చేసింది. ఏడాది తిరక్కుండానే ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పుడు అతను భార్యతోపాటు ఆడబిడ్డను వేధిస్తున్నాడు. తాగి వచ్చి బిడ్డ మీద ఉమ్మడం, కొట్టి హింసించడం చేస్తున్నాడు. అతని వేధింపులు తట్టుకోలేక మా అమ్మాయి పోలీసులను ఆశ్రయించింది. అయితే పోలీసులు కూడా మా అమ్మాయికే కౌన్సెలింగ్ చేసి సర్దుకోమని సలహా ఇచ్చి పంపారు. దీంతో అతను మరింత రెచ్చిపోయి, మా అమ్మాయి ప్రవర్తన మంచిది కాదని, విడాకులు మంజూరు చేయాలంటూ కోర్టులో కేసువేశారు. మా అమ్మాయిని బలవంతంగా ఇంటినుంచి గెంటవేశారు. ఇక రెండవ అమ్మాయికి 28 ఏళ్ళు, బి.టెక్ చదివింది. ఆమెకు చిన్నప్పటినుంచి కోర్కెలు, ఆశలు, ఆకాంక్షలు ఎక్కువ. కొంత తెల్లగా, అందంగానే ఉంటుంది. దీంతో ఎప్పటికైనా తాను పెద్ద సినిమా హీరోయిన్ అవుతానని అంటుండేది. అయితే ఊహలన్నీ నిజాలు కావని తెలుసుకుని పెళ్ళికి సమ్మతించింది. అబ్బాయి సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. పెళ్ళ యిన వారం తరువాత శోభనానికి ముహూర్తం పెట్టాము. అయితే తొలిరాత్రి ఆమె భర్తకు ఏ మాత్రం సహకరించలేదు. తాను చిన్నప్పుడే ఆ హీరోకు మనసు ఇచ్చేశానని, మరొకరిని భర్తగా స్వీకరించ లేనని తేల్చి చెప్పింది. పెద్దవారు బలవంతం చేయడం వల్ల పెళ్లికి అంగీకరిం చాను తప్ప కాపురం చేయ లేనని మొండికేసింది. ఏదో చిన్నతనం ఆనుకుని మూడునెలలు అబ్బాయి సహించాడు. ఇక బలవంతం చేయక తప్పదని భావించి అమ్మాయికి దగ్గర కావాలని చూశాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అమ్మాయి అలిగి పుట్టింటికి చేరింది. విషయం తెలిసి మేము ఎంత బ్రతిమాలినా వినడం లేదు. పెళ్లయిన ఇద్దరు అమ్మాయిలు పుట్టింటి లోనే ఉండటం చూసి నలుగురు నాలుగు మాటలు అంటున్నారు. దీంతో అవమానంతో తల ఎత్తుకోలేకపోతున్నాం. ఈ దశలో మాకు తగిన పరిష్కారం చెప్పండి. - ప్రభావతి, విజయనగరం

**జవాబు:** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. మీ పెద్ద అల్లునికి, చిన్నకూతురికి చికిత్స తప్పదు. వీరిద్దకి మంచి మాటలు హితోపదేశాలు తలకెక్కవు. సహజంగా ఇలాంటి వారికి సైకోథెరపీ చేస్తే సరిపోతుంది. అంటే వివేకం కల్పించి, ఆలోచనలో మార్పు తీసుకరావడం అయితే ఒక మోస్తరు సమస్య ఉన్నా వారికి సైకోథెరపి, కౌన్సెలింగ్ లాంటి ప్రక్రియలు సరిపోతాయి. తీవ్ర స్థాయిలో ఉన్నవారికి కౌన్సెలింగ్‌తో పాటు చికిత్స కూడ చేయించడం తప్పనిసరి. మీ పెద్ద అల్లుడు వ్యసనానికి బానిస అయ్యాడన్న విషయం మీకు కూడ తెలుసు. అయితే కొందరు తాగిన తరువాత శాడిస్టు, సైకోలాగా ప్రవర్తిస్తుంటారు. శృతిమించి మితి మీరి ప్రవర్తిస్తుంటారు. ఇలాంటి వారికి మంచి మాటలు తలకెక్కవు. వీరికి డి-అడిక్షన్ కేంద్రంలో సరైన చికిత్స ఇవ్వవలసి ఉంటుంది. అక్కడ సైకియాట్రిస్టు పర్యవేక్షణలో చికిత్స అందిస్తారు. అలాగే కౌన్సెలింగ్ కూడా చేస్తారు. అయితే మీ అల్లున్ని డి-అడిక్షన్ కేంద్రంలో చేర్పించడం కొంత కష్టంతో కూడుకున్న పనే. దాని కోసం మీరు అతని తల్లితండ్రుల మద్ధతు కూడకట్టండి. అందరూ కలిసి అతన్ని ఒప్పించి చికిత్స చేయించండి. ఇక అతను కోర్టులో ఓ కేసుపెట్టినంత మాత్రాన విడాకులు అంత సులభంగా ఇవ్వరు. అయితే ఇది కోర్టులో తేల్చుకోవాల్సిన సమస్య కాదని గుర్తించండి. మానసిక రుగ్మతలు వ్యసనాలకు చికిత్స తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని గమనించండి. ఎలాగైనా చికిత్స చేయిచడానికి ప్రయత్నించండి. ఇక మీ చిన్నమ్మాయి భ్రమపడుతున్నదని భావించక తప్పదు. సాధారణంగా అందరూ ఎవో ఆశలు ఆకాంక్షలు కలిగి ఉంటారు. అవి అసాధ్యమని తెలిసినప్పుడు సర్దుకుని ప్రత్యామ్నాయం వెదుకుంటారు. కొందరు మాత్రం భ్రమలు, భ్రాంతుల నుంచి బయటపడతారు. ఇలాంటి స్థితిని లేదా లక్షణాలను మానసిక రుగ్మతగా గుర్తించాలి. మీ అమ్మాయి కోరుకునే హీరోకు ఇప్పటికే భార్యా పిల్లలు ఉంటారు. అతని వయస్సు కూడా దాదాపు మీ అమ్మాయికంటే రెట్టింపు ఉంటుంది. కాబట్టి అతన్ని పెళ్ళాడటం అన్నది అసాధ్యమని చిన్న బిడ్డను అడిగినా చెపుతారు. అలాంటిది మీ అమ్మాయికి స్ఫురించడం లేదంటే రుగ్మతగానే గుర్తించాలి. కాబట్టి ఆమెకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించండి. అలాగే 'కౌన్సెలింగ్ చేయించడం మంచిదని భావించాలి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



## ఆధ్యాత్మికం

# నీ బట్టే, ఏదైనా..



**సాయిబాబా** అనేక గాథలు తెలిపాడు. ఆ గాథలలో మానవ ప్రవర్తన ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఫిబ్రవరి 14న ఒక ప్రయాణికుడు అడవిలో ప్రయాణిస్తూ ఒక పులిని చూచి ధైర్యాన్ని కోల్పోయి, ఒక గుహలో దాక్కొన్నాడు. తాను (సాయిబాబా) అదే మార్గంలో పోవటం తటస్థించింది. ఆయన ఆ ప్రయాణికునిలో ధైర్యాన్ని నింపి, అతడిని బయటకు తెచ్చి 'దాన్ని నీవు బాధిస్తే తప్ప, ఆ పులి నిన్నేమీ చేయదు' అని చెప్పాడు. ఇక్కడ మానవుని ప్రవర్తనను గూర్చి తెలిపారు. క్రూరమైన జంతువులు కనబడగానే పారిపోవటం, అల్ప జీవులు తారసపడగానే ఇష్టం వచ్చినట్లు చేయటం సామాన్యులు చేసే పని. మానవుడు తనకంటే బలహీనమైన జంతువులు కనబడగానే జులుం చేస్తాడు.



కళ్యాణ్‌లో శ్రీ మాణిక్య ప్రభువు ఉండేరోజులు అవి. ఒక అల్లరి పిల్లవాడు చూలుతో ఉన్న గేదె నడుముపై కూర్చొని స్వారీ చేయసాగాడు. మాణిక్య ప్రభువు అనేకసార్లు ఆ పిల్లవాడిని మందలించారు. అతడు లక్ష్యపెట్టలేదు. ఒకనాడు ఆ పిల్లవాడు యధాప్రకారం గేదెపై చేతులు వేశాడు. అంతే ! చేతులు గేదెకు అతుక్కుపోయాయి. గేదె భయపడి పరుగు తీసింది. పిల్లవాడిని లాక్కుపోతోంది. పిల్లవాడు భయపడి చచ్చిపోతున్నాని కేకలు పెట్టసాగాడు. మాణిక్య ప్రభువు అతడి దగ్గరకు వెళ్లి, గేదెను క్షమాపణ వేడుకోమని చెప్పారు. ఒక పిల్లవాడు అలా చేయగానే చేతులు విడివడ్డాయి. ఒకసారి వివేకానందుడు కాశీలో సంచరిస్తున్నాడు. సంకట్ మోచన్ ప్రాంతంలో ఒక కోతుల దండు తనపైకి రావటానికి చేస్తున్న ప్రయత్నాన్ని గమనించాడు. చూడటానికే భయంకరంగా ఉన్నాయి ఆ కోతులు. పరుగెత్త సాగాడు. అవి కూడా అంతకంటే వేగంగా పరుగెత్త నారంభించాయి. ఎవరో 'భయపడవద్దు, ఎదిరించు' అన్నారు. అది వినిన వెంటనే వివేకానందుడు ధైర్యం తెచ్చుకుని కోపంగా వెనుకకు చూచాడు అంతే కోతులు భయపడి పారిపోయాయి. అది జంతువు గాని, సమస్యగాని భయపడి పారిపోకూడదు. ప్రశాంతంగా ఉండి తగు చర్య తీసుకోవాలి. ఒకసారి బాలాజీ పాటిల్ నేవాస్కర్ పశువుల కొట్టంలోకి పాము వస్తే భయపడకుండా ప్రశాంత చిత్తంతో ఆ పాముకు పాలు కూడా ఇచ్చాడు. అల్ప జీవులను చెదరగొట్టవద్దు, క్రూర జీవులను చూసి భయపడవద్దు. మనసులో భయాన్ని తొలగించు. ఇది సాయి తెల్పిన మాట.

- యం.పి.సాయినాథ్




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.